
# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 2 సంచిక - 8 కృష్ణా/విజయవాడ ఆగష్టు - 2020 పేజీలు -52 రూ.15.00




## జాతిని ముక్కలు చేయడం గాదు!
## ముప్పేటలా ఏకం చేసేదే విద్య!



## యుటియఫ్ - ఎస్టిఎఫ్ఐ
## ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



యుటియఫ్ నిర్వహించిన సర్వే రిపోర్టు
విద్యాశాఖ మంత్రికి అందిస్తున్న రాష్ట్ర నాయకత్వం



రాష్ట్ర కార్యాలయంలో సర్వే రిపోర్టు విడుదల



అమలాపురంలో సర్వే రిపోర్టును విడుదల చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు



జూనియర్ కళాశాలల ఏర్పాటుపై విద్యాశాఖమంత్రికి ప్రాతినిధ్యం

మోడల్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యాలు



శ్రీకాకుళం



కర్నూలు


# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

చదవండి! చదివించండి!

## చందా దారులుగా

చేరండి! చేర్పించండి!!

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ.150/- |
| 5 సంవత్సరాల చందా | రూ. 650/- |
| 10 సంవత్సరాల చందా | రూ.1250/- |

**ప్రకటనల రేట్లు**

| | |
|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ.30,000/- |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ.20,000/- |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ.10,000/- |
| లోపలి ఆప్షనల్ (బ్లాక్ & వైట్) | రూ.11,000/- |

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**పాక్కిరెడ్డి బాబురెడ్డి**
**షేక్ సాబ్జీ**
**సిహెచ్.శ్రీహరి**
**పి.రమణారెడ్డి**


### ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| నూతన విద్యా విధానం-2020 | - 5 |
| యుటియఫ్ విజయ ప్రస్థానం | - 7 |
| తెలుగు భాషాధినేత | - 9 |
| ఎస్‌టిఎఫ్‌ఐ 2 దశాబ్దాల ప్రస్థానం | - 11 |
| భారత దేశం స్వతంత్ర దేశమా! | - 13 |
| ఏది బడి? ఏవరు గురువు? | - 15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| పాఠశాల సర్వే రిపోర్టు | - 21 |
| **ఉద్యమ వార్తలు** | |
| సదస్సులు - సమావేశాలు | - 29 |
| సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి..... | - 31 |
| నిరసనలు - ధర్నాలు | - 33 |
| జిల్లాల వారి పాఠశాలల సర్వే.... | - 35 |
| వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 38 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 41 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జాతీయ విద్యా విధానం

జాతీయ విద్యా విధానం-2020ని కేంద్రమంత్రి మండలి ఆమోదించింది. కస్తూరిరంగన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ అందించిన రిపోర్టును ముసాయిదా రూపంలో కేంద్ర ప్రభుత్వం గతంలో సూచనలు, సలహాలు కోరింది. కాని కేంద్రమంత్రి మండలి ఆమోదించిన తరువాత చూస్తే ఆ సూచనలను పెద్దగా పరిగణలోకి తీసుకున్నట్లు అనిపించడం లేదు.

రాజ్యాంగ మౌలిక స్వభావమైన లౌకిక తత్వం, సామ్యవాదం అనే పదాలు ఎక్కువగా ఈ విద్యావిధానంలో కనిపించవు. గతంలో అన్ని విద్యా విధానాలలోను ఆ పదాలు కన్పిస్తాయి. విద్య యొక్క లక్ష్యమే దెబ్బతినే ప్రమాదం కన్పిస్తోంది. మరొక ముఖ్యమైన మార్పు గతంలోవున్న మానవ వనరుల అభివృద్ధిశాఖను విద్యాశాఖగా మార్పు చేశారు. విశాల ఆలోచనతో ఏర్పాటు చేసిన మానవ వనరుల శాఖను సాధారణ పాఠశాల విద్యాశాఖగా మార్చడం పాలకుల వైఖరికి నిదర్శనం.

విద్యారంగం బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకొని ప్రైవేట్ పెత్తనం పెరగడానికి దోహదపడే విధంగా వుంది. ఫీజుల మీద ప్రభుత్వానికి నియంత్రణ ఉండరాదని, ప్రైవేట్ విద్యారంగాన్ని ప్రోత్సహించాలనే నిర్ణయాలు విద్యారంగం బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకొనే ఆలోచనే కనపడుతోంది. మత భావజాలాన్ని విద్యారంగంమీద రుద్దటానికే ధార్మిక సంస్థలు పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలనడంలో భావనగా కనపడుతోంది.

విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమానమైన బాధ్యత, అధికారాలు ఉంటాయి. కాని ఒకే పరీక్షల పేరుతో విద్యను 'కేంద్రీ'కరణ చేయాలనే ఆలోచన స్పష్టంగా కనపడుతోంది. గత కొంతకాలంగా ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తూ వస్తున్న ప్రయత్నాలు ఈ విధానంతో మరొకసారి ఫెడరల్ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని చేస్తున్నట్లు అర్థమవుతోంది. రాష్ట్రాలు ఆయా స్థానిక పరిస్థితుల బట్టి నిర్ణయించాల్సిన ఉపాధ్యాయ విద్య, పరీక్షలు, సిలబస్ తదితర అంశాలను కేంద్రీకృతం చేయడమంటే ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీయడమే అవుతుంది.

ఉపాధ్యాయులకు సంబంధించి ప్రతిభ ఆధారంగా ఇంక్రిమెంట్లు, పదోన్నతులు అంటే సీనియార్టీని పట్టించుకోకపోవడమే కాకుండా, ప్రతిభకు కొలమానాలాంటే, అది పాఠశాల పరిస్థితులూ, విద్యార్థుల స్థాయి ఆ పాఠశాల చుట్టూ ఉన్న సామాజిక పరిస్థితులు అవి చూపే ప్రభావలను ఆలోచించినట్లుగా లేదు.

ఇక ముఖ్యమైన నిధుల ఏర్పాటు విషయంలో మాత్రం దాటవేత వైఖరే కనపడుతోంది. సూక్తులు వల్లె వేయటం మినహా ఆచరణాత్మక విధానం, సోపానాలు కనపడటం లేదు.

ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే బోధన (అది సూచన మాత్రమే అయినా) వంటి కొన్ని సానుకూల అంశాలు కనిపిస్తున్నా రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగానే జాతీయ విద్యావిధానం ఉందనేది స్పష్టం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**




## అమెరికాలో 1,50,000 దాటిన కోవిడ్ మరణాలు

అమెరికాలో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. దేశంలో కరోనా మరణాలు జూలై 31 నాటికి 1,50,000 దాటాయి. ఇతర దేశంలోని మరణాలు కంటే ఇవి ఎక్కువ మాత్రమే కాదు, ప్రపంచ మరణాల్లో నాలుగువంతు కంటే ఎక్కువ. మే 27నాటికే అమెరికాలో కరోనా మరణాల సంఖ్య లక్షకు చేరింది. న్యూయార్క్‌లో అత్యధికంగా 32 వేల మంది మృతి చెందారు. అధికారులు ముందుగా వేసిన అంచనా ప్రకారం జులై నాటికి 81 వేల మంది కరోనాతో మృతి చెందుతారని భావించారు. అయితే వాస్తవంలో అంతకు రెట్టింపు మంది మరణించడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. కరోనా ఉధృతికి ట్రంప్ ప్రభుత్వ విధానాలే కారణంగా భావిస్తు న్నారు. మాస్క్ ధరించడం తప్పనిసరి చేయను అని ట్రంప్ ప్రకటిం చిన సంగతి తెలిసిందే. కరోనా మరణాల్లో మాస్కులు ధరించక పోవడం, భౌతిక దూరం పాటించకపోవడంతో సంభవించిన మరణాలు ఎక్కువగా ఉన్నాయని ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఈవాల్యులేషన్ (ఐహెచ్ఎంఈ) తెలిపింది. నవంబర్ 1 నాటికి అమెరికాలో కరోనా మరణాల సంఖ్య 2,24,000కు చేరుతుందని ఈ సంస్థ అంచనా వేసింది.

## అవినీతి కేసులో మలేసియా మాజీ ప్రధానికి 12ఏళ్ళ జైలు

అవినీతి కేసులో దోషిగా తేలిన మలేసియా మాజీ ప్రధాని నజీబ్ రజాక్‌కు ఆదేశ హైకోర్టు 12 ఏళ్ల జైల్ల శిక్ష విధించింది. 2018లో జరిగిన 1ఎండిబి ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ కుంభకోణం ద్వారా అనేక వందల కోట్ల డాలర్లను నజీబ్ కొల్లగొట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలతోనే ప్రధానంగా 2018 ఎన్నికల్లో నజీబ్ పార్టీ ఓటమి చవిచూసింది. తనపై వచ్చిన ఏడు ఆరోపణల్లోనూ నజీబ్ దోషిగా తేలినట్లు జడ్జీ మహమ్మద్ నజ్లాన్ ఘజలి తన తీర్పులో తెలిపారు.

## వచ్చే ఏడాది వరకు వర్క్ ఫ్రమ్ హోమ్

కరోనా మహమ్మారి విజృంభిస్తుండటంతో.. తమ ఉద్యోగులకు వచ్చే ఏడాది జులై వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని కల్పించనున్నట్లు గూగుల్ తెలిపింది. తమ ఉద్యోగులకు 2021,జూన్ 30 వరకు వర్క్‌ఫ్రమ్ హోమ్ సదుపాయన్ని పొడిగిస్తున్నట్లు గూగుల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చీఫ్ సుందర్ పిచాయ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు జనవరితో వర్క్‌ఫ్రమ్ హోమ్ కాలపరిమితి ముగియనున్న సంగతి తెలిసిందే. కరోనా మహమ్మారి కేసులు పెరుగుతునప్ప నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ సంస్థ తెలిపింది.

## 85,700 కోట్ల డాలర్ల కరోనా ప్యాకేజీకి ఈయు ఆమోదం

సుదీర్ఘ చర్చల అనంతరం 85,700 కోట్ల డాలర్ల కరోనా ఉద్దీ పన ప్యాకేజీకి యూరోపియన్ యూనియన్(ఈయు) ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. ప్యాకేజీ పరిణామం, దాని వినియోగ నియంత్రణకు సంబంధించిన విషయాలపై యూరోపియన్ దేశాధి నేతల మధ్య ఉన్న విభజనకు తాజా ఆమోదం ముగింపు పలికింది. 2021-27 ఈయు బడ్జెట్‌లో భాగంగా చైర్మన్ చార్లెస్ మైఖెల్ ప్రతిపాదించిన ఈ ప్యాకేజీ ఒప్పందంపై 27 దేశాలకు చెందిన నేతలు సంతకాలు చేశారు.


ఎస్.పి.మనోహర్ కుమార్
ప్రధానకార్యదర్శి,కృష్ణా జిల్లా

## విద్య కేంద్రీకరణ, కాషాయీకరణ, వ్యాపారీకరణతో ప్రమాదం

రాజ్యాంగం ప్రకారం విద్య ఉమ్మడి జాబితాలోని అంశమని, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అభ్యంతరాలు, వ్యతిరేకతను పట్టించు కోకుండా, ఏకపక్షంగా నూతన విద్యావిధానాన్ని రుద్దడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే, నూతన విద్యా విధానం స్వరూప స్వభావాలను బట్టి దీనిపై పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా గతంలో ఈ మేరకు హామీ కూడా ఇచ్చింది. నిబంధనల ప్రకారం ఈ ముసాయిదాను పార్లమెంటు ముందుంచాలి. నిర్దిష్ట కాలావధిలో పార్లమెంట్ సభ్యులు సవరణలను, అభిప్రాయా లను వెల్లడించేందుకు అవకాశమివ్వాలి. నూతన విద్యా విధానం ముసాయిదాను ప్రజల ముందుంచి, దీంతో సంబంధమున్న వారందరి నుంచి ముఖ్యంగా విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సలహాలను, అభిప్రాయాలను కోరారు. వీరే కాక అనేక మంది మేధావులు కూడా తమ అభిప్రాయాలను పంపారు. అయితే వీటిలో ఏ ఒక్కదానిని పరిగణనలోకి తీసుకోలేదు. నూతన విద్యా విధానాన్ని అమలులోకి తేవడానికి ముందు దీనిపై సమగ్ర చర్చకు వీలుగా పార్లమెంటు ముందుంచాలి మేధావి వర్గం విద్యారంగ శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

## 'ఐరాస బృందం'లో భారత పర్యావరణవేత్త

భారత్‌కు చెందిన మహిళా యువ పర్యావరణవేత్త అర్చన సొరెంగ్ ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ సలహా మండలికి ఎంపికయ్యారు. రోజు రోజుకూ దారుణంగా మారుతున్న పర్యావరణ పరిస్థితిని మెరుగు పరిచేందుకు అవసరమైన సలహాలను వీరు యూఎన్ చీఫ్‌కు అందిస్తారు. ఈ మండలికి ప్రపంచవ్యాప్తంగా ఏడుగురు (18, 28ఏళ్ల వారు) ఎంపిక కాగా భారత్ నుంచి అర్చన సొరెంగ్(24) అందులో ఒకరు కావడం విశేషం. పర్యావరణాన్ని సమతులంగా ఉంచేందుకు ఆదివాసులు ఉపయో గిస్తున్న పద్ధతులను, వారి సంప్రదాయ నైపుణ్యాన్ని పరిరక్షించేందుకు అర్చన పరిశోధనలు సాగిస్తున్నారని ఐక్యరాజ్య సమితి తెలిపింది.

## భారత్: 16 లక్షలు దాటిన కరోనా కేసులు

భారత్‌లో కరోనా వైరస్ శరవేగంగా వ్యాపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆశ్చర్యపరిచే రీతిలో పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. దేశంలో కరోనా బారిన పడిన వారి సంఖ్య 16 లక్షలు దాటింది. జూలై 31 నాటికి కరోనా బారిన పడిన వారి సంఖ్య 16,38,871గా ఉంది.మొత్తం 35,747 మంది కరోనాతో పోరాడి ప్రాణాలు విడిచారు.



# నూతన విద్యా విధానం - 2020

## ఈ మాటల చాటున ఏ మాయలు దాగెనో?!

ఒకవైపు కరోనా కమ్ముకోస్తోంది. ఆరున్నరేళ్ళుగా నానుతున్న నూతన విద్యా విధానం ఆమోదానికి మరో ఆరు నెలలు ఆగితే మునిగిపోయ్యేదేమీ లేదు. పార్లమెంట్ జరిగే అవకాశంలేని కాలంలో కేంద్ర క్యాబినెట్ 2020 జులై 29న దీన్ని ఆమోదించింది. ప్రభుత్వం ఇంతకంటే మంచి ముహూర్తం దొరకదనుకొన్నట్టుంది.

నూతన విద్యా విధానాన్ని నాలుగు భాగాలుగా చూడొచ్చు. ఒకటి అది నిర్దేశించుకొన్న లక్ష్యాలు. రెండు దానికోసం అది తీసుకురావల్సిన మార్పులు. మూడు నెలకొల్పదల్చు కొన్న వ్యవస్థలు. నాలుగు వీటన్నిటిని నిర్ణయించే రాజకీయ దృక్పథం.



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

కేంద్రీకరణ, కార్పొరేటీకరణలకు తోడుగా హైందవీకరణను జోడించడం దీని సారమని మళ్ళీ చెప్పనక్కరలేదు. ఎలాగనైనా వ్యాఖ్యానించగల ద్వంద్వాలతో ఓ భగవద్గీతలా కన్పించే ఈ నివేదికలో ఎంత దాచుకోవాలనుకొన్నా దాగని త్రిరత్నాలీవి!

గొప్పసూక్తులు, మంచి పదజాలం. అక్కడక్కడా కాదనలేని సత్యాలు, కోటలు దాటే లక్ష్యాలు పత్రం పొడవునా ఎవ్వరినైనా బోల్తాకొట్టిస్తాయి. ఆ మాత్రం మెళకువా, లౌక్యం లేకుండా ఇలాంటి కథనాలు పుట్టవు. కానీ ఓపిగ్గా పొట్టవిప్పి చూస్తే మేడి పండు అందం బయట పడుతుంది. మిగతా విషయాల్ని పక్కనబెట్టి ఇది వల్లించిన లక్ష్యాలలో కనీస చిత్తశుద్ధి ఏమైనా వుందా అనేంతవరకు ప్రస్తుతం మనం పరిమితమవుదాం.

### అందరికీ విద్య :

బడి బయటి పిల్లలందర్నీ బడిలో చేర్చడం, కొనసాగించడం మొదటి లక్ష్యం. జాతీయోద్యమం నుంచి మనం దీన్ని గురించి మాట్లాడుతూనే వున్నాం. గడువులు పెడుతూనే వున్నాం. నిష్టురసత్యమేమిటి అంటే రెండు కోట్లమంది బడిఈడు పిల్లలు బడి బయటే వున్నారు. ఈ విధాన పత్రం దీన్ని వినయంగా, ఏసిగ్గూ లేకుండా ఒప్పుకొంది. షరామామూలుగా మరో 10 ఏళ్ళలో 2030కి సాధించాలని చెప్పుకొచ్చింది. “జన్మత:, ఇతరత్రా కారణాలవల్ల పిల్లలెవ్వరూ వెనకబడరాదు” ఎంతమంచి వాక్యం!

కానీ ప్రపంచంలో ఎక్కడా లేనట్టు ఇండియాలో పిల్లలు బడిబయటే వుండిపోడానికి కారణమేమిటో, మన వైఫల్యాలు ఎందువల్లనో కొంచమైనా నిజాయితీతో కూడిన విశ్లేషణ చేసుకొని దీనికి తగ్గ ప్రణాళికను ప్రకటించి వుండాలి. లక్ష్య నిర్దేశం వరకే దీని పరిధి, ఆచరణ ప్రభుత్వాలది అనుకొనడానికి వీల్లేదు. ఎందుకంటే కొన్ని మార్గదర్శకాల్ని ఈ పత్రం ప్రకటించింది. ఇందులో ప్రధానమైంది ప్రత్యామ్నాయ నూతన కల్పనలు, నైపుణ్యంగల సామాజిక కార్యకర్తలు. గత 1986-92 విద్యా విధానం తర్వాత అనియత విద్య, శిక్షా కర్మి, ఎడ్యుకేషన్ గ్యారెంటీ ప్రోగ్రాంలాంటివి స్వచ్ఛంద సంస్థలు ప్రారంభించాయి. సముద్రానికి ఏతం ఎత్తాయి. కొంచెం అంతో ఇంతో నడుస్తున్నవి ప్రభుత్వాలు మారగానే మూతబడ్డాయి. ఎక్కడి గొంగళి అక్కడే వుండి పోయింది. దీనికి భిన్నంగా ప్రస్తుత విధానం చెప్పింది ఏమీలేదు? ఇది ప్రధానంగా ఆర్థిక సమస్యతో ముడిపడింది. సామాజిక సాంస్కృతిక సమస్యలూ దీనికి తోడవుతున్నాయి. అలాంటప్పుడు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి, నైనాసిక కేంద్రాల్లాంటి వ్యవస్థల్ని ఏర్పాటు చేసి, తగిన టీచర్లని నియమించి సామాజిక శక్తుల్ని సమీకరించి ప్రణాళికా బద్ధంగా, ప్రాంతాలవారీ వ్యూహంతో కృషి చేస్తే తప్ప ఫలితం వుండదు. నిధులు, రాజకీయ సంకల్పం అసలు పరిష్కారాలు. వాస్తవానికి ఈ కాలంలో ఇదేమీ అసాధ్యం కూడా కాదు. గొప్ప అనుభవాలు కూడా మనముందున్నాయి. వీటన్నిటిని వదిలేసి మాటలు చెప్పి సరిపెడితే ఏమవుతుంది. మళ్ళీ 10 యేళ్ళకు కూడా సమస్య ఇలానే వుంటుంది. కాకుంటే పిల్లల సంఖ్య కోటిన్నరకు తగ్గొచ్చు అంతే. ఈ మాత్రం ప్రభుత్వానికి తెలియదంటారా?

**శిశు విద్య :**

ఆర్భాటంగా ప్రకటించిందీ, అందరూ చేతులెత్తి ఆహ్వానిస్తున్నదీ శిశు విద్య సంగతి. ఒకటవ తరగతికి ముందు మూడేళ్ళపాటు పునాదిగా, సన్నద్ధతగా ఇది సాగాలని, దీనికోసం పాఠ్య ప్రణాళికను కేంద్రమే రూపొందిస్తుందని ఈ పత్రం పేర్కొంది. విద్యాశాఖ, శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ, గిరిజన శాఖలు సమన్వయంతో దీన్ని ప్రారంభించాలని ఇది చెబుతోంది. ప్రస్తుతం పోషణ, రక్షణ వికాసంలకే పరిమితమైన అంగన్వాడీ సేవలు స్పష్టమైన పాఠ్యప్రణాళికతో కూడిన విద్యకు కూడా విస్తరించాలన్నది దీని లక్ష్యం. అంగన్వాడీ కేంద్రాల్లో, ప్లే స్కూళ్ళలో ఇది సాగాలని కూడా ఈ విధానం చెప్పు కొచ్చింది. శిశు విద్య ఏ శాఖ బాధ్యత? పాఠ్య ప్రణాళిక, శిక్షణ, లక్ష్యాల్ని నిర్వచించడం, మూల్యాంకనం చెయ్యడం విద్యాశాఖ పరిధిలోకి వస్తాయి. నిర్వహించడం మాత్రం అంగన్వాడీలు చేస్తాయా? దీనికోసం ప్రత్యేక ఉపాధ్యాయులుంటారా? అంగన్వాడీలే దీన్ని చేస్తారా? దీన్ని స్పష్టంగా చెప్పకుండా దాటెయ్యడం దీని గొప్పదనం!

ఈ వయస్సు పిల్లల్ని మన కార్పొరేట్ నర్సరీల్లోలాగా రాచిరంపాన బెట్టి, పరీక్షలు పెట్టి, మూగ మొద్దుల్లా మారుస్తారని పిల్లల ప్రేమికుల భయం. దీనికి భిన్నంగా శిశు విద్య వుండాలి. అసలు దీన్ని విద్య అనడమా 'వికాసం' అనడమా అనేదీ చర్చించాల్సిన విషయం. ఏమైనా ప్రత్యేకంగా శిక్షణ పొందిన టీచర్లు, శిశు విద్యా కేంద్రాలు ఒక వ్యవస్థ రూపంలో వున్నప్పుడే దీనికి న్యాయం జరుగుతుంది. ఇవి విద్యాశాఖ పరిధిలో లేకపోవడమే మంచిది. ఇంత బాధ్యతా, వ్యయమూ తలకెత్తుకోడానికి ఈ పత్రం సిద్ధపడలేదు.

**భాషా విధానం :**

తెలుగునాట మాధ్యమం చర్చ జోరుగా జరుగుతున్న కాలంలో నూతన విద్యా విధానం 5వ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలనీ, వీలుంటే 8వ తరగతి, ఆపైన కూడా సాగాలనీ ప్రకటించింది. రాష్ట్రంలోని రెండు శిబిరాలు దీనికి ఎవరి భాష్యం వారు చెబుతున్నారు. మాతృభాషలో విద్య అనేది ప్రపంచమంతా అంగీకరించిన శాస్త్రీయ విధానం. దీన్ని తోసిపుచ్చిన విధాన పత్రాలేవీ ఇప్పటికి మన దేశంలో రాలేదు. మరికొంచం గట్టిగా దీన్ని వక్కాణించడం ఆహ్వానించ దగిందే. అయితే దీన్నెలా అమలు చేస్తారు? తప్పనిసరిగానా? వెంటనేనా? ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు రెండింటిలోనా? రాష్ట్రాలు దీనికంగీకరిస్తాయా? మన కార్పొరేట్ సంస్థలూ, ఉన్నత మధ్య తరగతి వర్గాలూ ఒప్పుకొంటాయా? అసలిది మన దేశంలో అమలు చెయ్యడం సాధ్యమేనా? ఈ ప్రశ్నలకు జవాబులు దొరకవు. ఒక విధానంగా రాజకీయ అజండాగా మాతృభాషలోనే అన్ని సంస్థల్లో ప్రాథమిక దశ వరకైనా విద్య నేర్పగల్గితే అంతకంటే గొప్ప విషయం ఏమీ వుండదు. కామన్ స్కూల్ గతి తప్పినట్లే మాధ్యమమూ మన దేశంలో ఎప్పుడో గతి తప్పింది. అందువల్లనే wherever అని ఇది సరిపెట్టింది. కేంద్రీయ విద్యాలయాల్లో దీన్ని అమలు చేస్తారా అంటే అది సాధ్యం కాదని విద్యాశాఖామంత్రి రమేష్ పోఖ్రియాల్ ప్రకటించారు. ఇది రాష్ట్రాల అభీష్టానికి లోబడి వుంటుందని మన మంత్రిగారు సెలవిచ్చారు. ఈ గందరగోళమంతా "The beauty of its flexibility" అని కేంద్రమే చెబుతోంది. అంతా కలిపిచూస్తే అర్థమయ్యేదేమిటి? మన భాషా మాధ్యమ గొంగళి ఉన్న చోటే పదిలంగా వుండిపోతుందని!

అలాగే భాషా నైపుణ్యం, భాషాభిమానం అనేవి విద్యలో కీలకమైనవని ఈ విధానం గట్టిగా చెప్పుకొచ్చింది. ఇంతవరకు గొప్ప విషయమే. 'PISA' లాంటి ప్రామాణిక అధ్యయనాలు కూడా భాషా సామర్థ్యాలకు పెద్దపీట వేస్తాయి. అధ్యయనం, విశ్లేషించడం, విమర్శించడం, చర్చించడం అనేవి అన్ని సబ్జెక్టులకూ వర్తిస్తాయి. దీనికి భాషా నైపుణ్యం వుండి తీరాలి. దురదృష్టవశాత్తు మన చదువుల్లో భాషలు సాహిత్యాలకు పరిమితమవుతున్నాయి. దీన్నీవిధానం సరిగానే అంచనా వేసింది. అయితే అక్కడితో ఆగకుండా ఎన్ని భాషలు నేర్చుకోడానికైనా మానవ మస్తిష్కం సమర్థవంతమనీ, బహు భాషా పరిచయం గొప్ప విలువ అనీ కవిత్వం ఒలకపోయటం అర్థం లేని విషయం. అవసరంకోసమే ఎవరైనా భాషలు నేర్చుకొంటారు. పరిసర భాషను మాత్రమే సహజంగా మనం నేర్చుకోగలం. మిగిలినవి శ్రమించి నేర్చుకోవల్సిందే. ప్రాచీనభాషల్నీ విదేశీ భాషల్నీ కూడా అందుబాటులో వుంచుతారట, (ఒక్క మాండరిన్ తప్ప!) ఇందులో ఏ ఒక్కటీ అమలయ్యేదిగాదు. కారణం వీటి అవసరం లేదు గాబట్టి. ఇక సంస్కృతాన్ని పాఠశాల విద్యలోనే చేర్చడంలో అర్థం ఏముంటుంది? వ్యవహారంలోనే లేని, ఆధునిక విజ్ఞాన శాస్త్రాలూ, సాహిత్యమూ లేని సంస్కృతం ఒక ఔత్సాహిక అధ్యయనానికి పనికిరావచ్చు. పరిశోధకులకు ఉపయోగపడవచ్చు. అందరిమీదా, అందునా పసిపిల్లల మీద దీన్ని రుద్దడం అర్థంలేని చర్య అనుకోలేం. ఇక్కడే కేంద్ర ప్రభుత్వ "హృదయం" దాగివుంది! భాషా విధానాన్ని గురించి చెబుతూ "ఏక్‌భారత్, శ్రేష్టభారత్" గురించి పాఠశాల విద్యార్థులు వినోదాత్మక చర్చలు జరపాలనడంలో కూడా ఈ హృదయం మనకావిష్కృతమవుతుంది.

ఇంగ్లీషును వెనక్కి నెట్టడం బిజెపి అజెండా అని కొందరంటారు. ఇంగ్లీషు ఆధునిక ప్రజాస్వామిక లౌకిక విలువలకు, నెహ్రూ వారసత్వానికి ప్రతినిధి కాబట్టి దాని స్థానే హిందీని ప్రతిష్టించితే తప్ప తమ "జాతీయవాద" అజెండాను ముందుకు తీసుకొని పోలేమని, ఇజ్రాయిల్, జర్మనీలు భాషా విషయంలో కూడా దానికి ఆదర్శాలని వీరు వ్యాఖ్యానిస్తారు. అయితే ఇజ్రాయిల్ హిబ్రూనిలాగా, జర్మన్లు జర్మనీ భాషలాగా మనం హిందీని ప్రపంచభాషల సరసన కూర్చో బెట్టగలమా? అంత సాహసం, చిత్తశుద్ధీ, శ్రమ బిజెపికైనా సాధ్యమా అన్పిస్తుంది. ఎందుకంటే బిజెపి జాతీయవాదంలో కార్పొరేట్లకున్న స్థానం అంత శక్తివంతమైంది.

'త్రిభాషా సూత్రం వుంటుంది' అంటూనే 'ఎవరిమీదా ఏ భాషనూ రుద్దం' ఇలాంటి వాక్యాలు గొప్ప శ్లేషాత్మక వాక్యాలు! త్రిభాషా సూత్రం ఉత్తరాది రాష్ట్రాలు తప్పనిసరిగా మూడవ భాషగా దక్షిణాది భాషలను నేర్చుకోవాలంటుంది. ఒక్క రాష్ట్రమైనా దీన్ని అమలు చేసిందా? కనీసం కేంద్రీయ విద్యాలయాలైనా దీనికి పూను కొన్నాయా? ఏమీ లేదు.

**(తరువాయి 20వ పేజీలో)**



# UTF విజయ ప్రస్థానం

ఉపాధ్యాయ ఉద్యమంలో సరమశీల పోరాట సంస్థగా ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పొందిన యుటియఫ్ ఈ 46 యేళ్ళలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి అసాధారణ విజయాలు సాధించింది.

ఉపాధ్యాయుల సంక్షేమానికి మాత్రమేగాక సామాజిక దృక్పథంతో జాతి మొత్తం సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పని చేయాలనే లక్ష్యంతో అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ కర్తవ్యాలుగా, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా యుటియఫ్ పనిచేస్తోంది.

యుటియఫ్ లక్ష్యాలు, తొలితరం నాయకుల త్యాగాలు, పోరాటాలు, మహాసభలు, నిర్మాణ పద్ధతులు యువ కార్యకర్తల్ని, ఉపాధ్యాయులను ఆకర్షించాయి. చెన్నుపాటి ఆశయాలతో, అమరజీవులు అప్పారి, దాచూరి, మైనేనిల స్ఫూర్తితో వేలాదిమంది కార్యకర్తలు తయారైనారు. రాష్ట్ర విభజన తర్వాత లక్షా నాలుగువేలపైగా సభ్యత్వంతో అన్ని జిల్లాల్లో విస్తరించి ఉపాధ్యాయ ఉద్యమంలో అగ్రగామిగా వుంది.



పి.బాబురెడ్డి
రాష్ట్రప్రధానకార్యదర్శి
యుటియఫ్

స్వతంత్ర కార్యాచరణతోపాటు, ఐక్యఉద్యమాల్లో జెఏసి, ఫ్యాప్టో ప్రధాన బాధ్యతల్లో వుంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోంది.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 1974 ఆగష్టు 10న సమైక్య శంఖారావంతో ఆవిర్భవించింది. 1975లోనే తెలంగాణకు విస్తరించి 1977లో రెండవ మహాసభ ఖమ్మంలో నిర్వహించే నాటికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, అన్ని జిల్లాల్లో అన్ని యాజమాన్యాలకు, అన్ని కేడర్లకు ప్రాతినిధ్యం వహించే సంఘంగా విస్తరించింది.

ఆనాడు కొన్ని సంఘాలు అత్యవసర పరిస్థితికి, 20 పాయింట్లకు స్వాగతం పలుకగా యుటియఫ్ ఏటికి ఎదురీది పెంచిన పని గంటలు, బడి దినాలకు, నేటివిటి ఉత్తర్వులు, నిర్బంధ రిటైర్మెంట్‌లకు వ్యతిరేకంగా పోరాడి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల హృదయాల్లో శాశ్వత స్థానం పొందింది. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పక్షాన పోరాడి ఏ విధమైన అగ్రిమెంట్లు లేకుండా డైరెక్టు పేమెంట్ విధానం సాధించుకున్నాం.

1982లో ఒక్క రోజు సమ్మెతో చారిత్రాత్మకమైన రీగ్రూపింగ్ స్కేల్సు సాధించడంలో కీలకపాత్ర పోషించాము. రీగ్రూపింగ్ వేతనాలపై ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్సు సాధించడంతో వేతనాల్లో పెరుగుదల గణనీయంగా ఉంది.

1993లో మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలకు బడ్జెట్ కంట్రోలు తొలగించుకోవడం ముఖ్యమైన పరిణామం. ఆ తర్వాత 010 సాధనలో జరిగిన పోరాటాల్లో యుటియఫ్ పాత్ర ప్రధానమైనది. మున్సిపల్ టీచర్ల సర్వీస్ రూల్స్ సాధించుకున్నాం.

1997లో నెల్లూరుతో పాటు మరికొన్ని జిల్లాల్లో అవినీతి, అక్రమ బదిలీలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు అనంతరం కౌన్సిలింగ్ జిఓ రావడానికి కారణమైంది.

ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్, ఫిజిక్స్, ప్రధానోపాధ్యా యుల పోస్టులతో పాటు అప్‌గ్రేడేషన్ ద్వారా వేలాది సబ్జెక్ట్ టీచర్ల పోస్టుల సాధన వేలాదిమందికి ప్రమోషన్లు రావడంతోపాటు ఉన్నత పాఠశాలల వ్యవస్థ బలోపేతానికి తోడ్పడ్డాయి.

1998 సం॥లో గిరిజన పాఠశాలలను సొసైటీలకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కునేలా చేశాం. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు 2011లో ప్రత్యేకంగా సర్వీస్‌రూల్స్ సాధించు కున్నాం.

స్పెషల్ టీచర్లను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ట్రైనింగ్ లేనివారికి ట్రైనింగ్ ఇచ్చేలా, రెగ్యులర్ ఖాళీలు లేని పండిత, పిఇటిలతో సహా అందరు రెగ్యులర్ అయ్యేవరకు పోరాడాం.

అప్రెంటీస్ టీచర్ల వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటాలు చేపట్టాం. 2008లో జరిగిన 13 రోజుల సమ్మె ఏలాంటి ఫలితాలు లేకుండా విరమించినా ఆ తర్వాత యుటియఫ్ చేసిన పోరాటాల ఫలితంగా అప్రెంటీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించుకున్నాం. అనంతరం 2012 డిఎస్‌సి నాటికి అప్రెంటీస్ విధానం రద్దు చేసేవరకు ఉద్యమించాము. సంస్కరణల్లో భాగంగా వచ్చిన ఈ అప్రెంటీస్ విధానం రద్దు అయినది.

కాని ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యా వాలంటీర్లు, కాంట్రాక్ట్ టీచర్లు, గెస్టు ఫ్యాకల్టీ లాంటి వివిధ పేర్లతో నియామకాలు చేపట్టడాన్ని వ్యతిరేకించాం.

2002 డిఎస్‌సి ద్వారా 2003 సంవత్సరంలో నియమించిన 10వేలమంది స్పెషల్ విద్యా వాలంటీర్స్‌కి ట్రైనింగ్ ఇచ్చి వారందరిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమించేవరకు ఉద్యమించాం. వారికి పాత పెన్షన్ పథకం సాధించాము.

ఎయిడెడ్ సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసినప్పటికి ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయి. ఎయిడెడ్ టీచర్లకు ఇహెచ్‌ఎస్ పథకం ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని అమలు చేయాలి. ఎయిడెడ్



పాఠశాలల నిర్వహణలో సమస్యలు పరిష్కరించాలి. లేదా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి.

**సిపిఎస్ ఉద్యమం :**

2004 తర్వాత దేశవ్యాప్తంగా తెచ్చిన సిపిఎస్ పథకం రద్దు చేయాలని అనేక ఉద్యమాలు, సమ్మెలు చేశాము. యుటియఫ్ స్వతంత్రంగాను ఐక్య ఉద్యమాల ద్వారాను చరిత్రాత్మకమైన పాదయాత్ర, జాతాలు, మాస్ క్యాజువల్ సెలవులు, చలో అసెంబ్లీ కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలిచింది. అన్ని రాజకీయ పార్టీలు ఎజండాలోకి సిపిఎస్ రద్దు అంశాన్ని తెచ్చాం. కానీ సంస్కరణల అమలుకు తలొగ్గిన పాలకవర్గాలు మొండి వైఖరితో వ్యవహరి స్తున్నాయి. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ యిచ్చిన ముఖ్యమంత్రి కమిటీలతో కాలయాపన చేస్తున్నారు. సిపిఎస్ రద్దు చేసేవరకు పోరాటాలు కొనసాగించవలసి వుంది.

**అఖిలభారత ఉద్యమం :**

2000 సం॥ నాటికి రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ ఉద్యమాన్ని అఖిలభారత స్థాయికి తీసుకెళ్ళడంలో యుటియఫ్ కీలక పాత్ర వహించింది. అమరజీవి దాచూరి రామిరెడ్డి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా 15 రాష్ట్రాల ఉపాధ్యాయ ఉద్యమాన్ని ఐక్యం చేస్తూ 2000 ఆగష్టు 12వ తేదీన స్కూల్ టీచర్స్ ఫేడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ)గా ఆవిర్భావంలో యుటియఫ్ ప్రధాన భూమిక పోషించింది.

**ఎమ్మెల్సీ ఎన్నికలు :**

సంఘం ఏర్పడిన రెండేళ్లలోనే 1976లో యుటియఫ్ పక్షాన తూర్పు రాయలసీమ నియోజకవర్గం శ్రీ ఎం.మాధవ రావుగారిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకున్నాం.

1982 రాష్ట్ర అధ్యక్షులుగా దాచూరి రామిరెడ్డి, తూర్పు రాయలసీమ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేసి గెలిచారు. 2007లో తిరిగి శాసన మండలి పునరుద్ధరించిన తర్వాత ఇప్పటి వరకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలల్లో యుటియఫ్ బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలను 12మందిని గెలిపించుకున్నాం. ఇప్పటికీ మండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల ప్రతినిధులుగా 5మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉన్నారు.

**సామాజిక బాధ్యతగా :**

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టాం. విభజన తర్వాత విద్యావికాస వేదిక ద్వారా కొన్ని ప్రయత్నాలు చేశాం. గత ప్రభుత్వం తెచ్చిన క్లస్టర్ స్కూల్స్, సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్ వెనక్కి నెట్టగలిగాము.

కరోనా విపత్తు నేపథ్యంలో కేంద్రం హఠాత్తుగా ప్రకటించిన లాక్‌డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన పేదలకు, వలస కూలీలకు సుమారు 3 కోట్లు విలువగల నిత్యావసర వస్తువులు, శానిటైజర్స్, మాస్కులు, గ్లౌసులు సుమారు 1 లక్ష కుటుంబాలకు అందించి పేదలకు అండగా నిలబడ్డాం. 10వేలమందిపైగా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. 30వేలమంది ఉపా ధ్యాయులు సహకారం అందించారు.

కోవిడ్ ప్రభావంతో పాఠశాలలు నెలలు తరబడి మూతపడి విద్యార్థుల భవిష్యత్ ఏమిటని చర్చ జరుగుతున్న నేపథ్యంలో 26869 గ్రామాల్లో, పట్టణాల్లో, 7065మంది ఉపాధ్యాయులు, 44644మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ మార్గాలు అందించ గలిగాం.

సంఘం ఏర్పడిన 1974 నాటికి ఇప్పటికి పరిస్థితులు, పాలక వర్గాల వైఖరి పూర్తిగా మారిపోయింది.

ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల, నయా ఉదా రవాద విధానాల వల్ల విద్యారంగంలో పెనుమార్పులు వచ్చాయి. పోరాడి సాధించుకున్న సౌకర్యాలు రద్దుచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రభుత్వ విద్యావ్యవస్థను బలహీనపరిచే నిర్ణయాల వల్ల కార్పొరేట్ విద్యా వ్యవస్థ బలపడి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి ఎదిగింది. విద్యకు కేటాయించే బడ్జెట్ తగ్గుతూ వస్తోంది. ప్రభుత్వ విద్యారంగంలో పాక్షికంగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే నియామకాలు చేపట్టారు.

పోరాడి సాధించుకున్న పెన్షన్ విధానం రద్దుచేసి కాంట్రి బ్యూటరీ పెన్షన్ పథకం తెచ్చారు.

విద్యను సరుకుగామార్చి విదేశీ పెట్టుబడులకు తెరలేపారు.

కరోనా ప్రళయంతో కోట్లమంది ఉపాధి కోల్పోయి నిరు ద్యోగులుగా మారారు. కానీ మన దేశంలో అంబానీ సంపద మాత్రం 5.61 లక్షల కోట్లు పెరిగింది !

సంఘాలతో చర్చించే ప్రజాస్వామిక పద్ధతులకు మంగళం పాడుతున్నారు. ప్రజాస్వామిక హక్కులపై దాడులు పెరిగాయి. కార్మిక చట్టాలు మార్చేశారు. ఎల్ఐసి, బ్యాంకులు, ఎయిరిండియా, బొగ్గుగనులు, రైల్వేలు ప్రైవేటీకరించారు. రక్షణరంగం, అంతరిక్ష రంగంలో కూడా ప్రైవేట్ సంస్థలను భాగస్వామ్యం చేశారు.

నూతన విద్యా విధానం -2020తో విద్యారంగంలో కేంద్రీకరణ, విదేశీ సంస్థలకు అవకాశం, విలువల పేరుతో కాషాయీకరణకు పూనుకుంటున్నారు.

కరోనా నేపథ్యంలో విద్యారంగంలో వచ్చిన పరిణామాలకు ఆన్‌లైన్ విద్యే ప్రత్యామ్నాయం అంటూ నిర్ణయాలు చేస్తున్నారు. సిలబస్ తగ్గింపు పేరుతో సిబిఎస్ఇ పాఠాల్లో డెమొక్రటిక్ రైట్స్, ఇండియా ఫూడ్ సెక్యూర్టీ, ఫెడరలిజం, సెక్యులరిజం వంటి అధ్యాయాలు తొలగించారు. విద్యార్థులకు రాజకీయ, సామాజిక అవగాహన కలిగించే పాఠ్యాంశాలు తొలగించడంలో పాలక వర్గాల ధోరణి బహిర్గతం అవుతోంది.

ప్రస్తుత పరిస్థితులకు తగిన విధంగా మన ఉద్యమాన్ని నిర్మించుకోవాలి.

సమాజ శ్రేయస్సుతోనే ఉపాధ్యాయుల శ్రేయస్సు ముడిపడి ఉందనే విషయాన్ని మరిచిపోరాదు. సమాజంలో ఏర్పడుతున్న అసమానతలకు కారణాలు ఉపా ధ్యాయులు అధ్యయనం చేయాలి.

సంస్కరణల వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాలను ఎదిరించాలి. వాటివల్ల ఏర్పడుతున్న తీవ్ర అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలి. పోరాడి సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలి.

అప్పుడే మనం కోల్పోయిన సౌకర్యాలు తిరిగి సాధించు కోగలం. అసమానతలు లేని విద్యావ్యవస్థను సాధించుకోగలం. ఆవైపు ఉపా ధ్యాయులను చైతన్యపరచడమే యుటియఫ్ లక్ష్యంగా పని చేయాలి.



ఆగష్టు 29 తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా...

# తెలుగు భాషాధినేత



కొత్త శివ
పెద్దాపురం, తూర్పుగోదావరి

**"మాతృభాషకన్న మాతృదేశముకన్న మధురమైనదేది మానవులకు స్వర్గమైన నేమి సౌఖ్యమ్ములొసగూర్చు తల్లిభాషకన్న! తల్లికన్న!"**
**అంటూ మాతృభాషా మాధుర్యాన్ని, మాతృదేశపు గొప్పతనాన్ని గూర్చి కవులు ఎంత గొప్పగా వర్ణించారు. మనం మన మనసులోని భావాన్ని స్పష్టంగా, వివరంగా, అందంగా, ఇతరులకు తెలియజెయ్యా లంటే అది మాతృభాషలోనే చెయ్యగలం. మరో ఇతర భాషలో వ్యక్తం చేయాలంటే అది పూర్తిగా సాధ్యంకాదు. అందుకే తల్లీ, తల్లి భాషా రెండూ ఎంతో గొప్పవంటారు.**

యూనెస్కో ప్రపంచ భాషలన్నిటి మీద పరిశోధనలు చేయించింది. కొన్ని ప్రమాదకరమైన వాస్తవాలను వెల్లడించింది. కనీసం 30% మంది తమ మాతృభాషలో విద్యనభ్యసించకపోతే ఆ భాష క్రమేపి మృతభాషగా మారుతుంది. ప్రపంచంలోని 6వేల భాషల్లోని 3వేల భాషలు మాతృభాషలుగా మారాయి. భవిష్యత్తులో మరిన్ని భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉంది. అందులో తెలుగు కూడా ఒకటి. మన పొరుగు దేశాలైన చైనా, బంగ్లాదేశ్‌లు మాతృభాషా పరిరక్షణలో ఎంతో ముందున్నాయి.

భాషాభిమానంలోనే దేశాభిమానం కలిసి ఉంటుంది. ఇంగ్లీషు కావాలంటే ఎక్కడైనా నేర్చుకోవచ్చు. కానీ సంస్కృతి సాంప్రదాయా లను మాత్రం ఓనమాలతో నేర్పాలి. అసలు పసి వయసులో మాతృ భాషలో విద్యాబోధన వలన పిల్లలపై ఒత్తిడి ఉండదు. పిల్లలకు తెలుగుతీపి రుచి చూపించాలి. "పద్యాలు, కీర్తనలు శ్రీశ్రీ, జాషువా, తిలక్ వంటి రచనల్లో విశాల దృక్పధాన్ని పిల్లలకు పరిచయం" చేయాలి. తెలియని విషయాల్ని అన్నింటినీ తెలిసిన భాష ద్వారా నేర్చుకోవడం సులభసాధ్యం. తన చుట్టు ఉన్న సమాజం నుండి కుటుంబం నుండి పొందిన అనుభవాలు జ్ఞానం బాల్యం కుర్రవాడికి ఉంటుంది. పూర్వపు అనుభవంతో పరిజ్ఞానం పెంచుకుంటాడు.

మాతృభాష తల్లిపాల వంటిది. పరాయిభాష పోతపాలవంటిది. తల్లిపాలతో పెరిగిన బిడ్డ బాగా ఆరోగ్యంగా ఉంటాడని వైద్యశాస్త్రం చెబుతోంది. అదే విధంగా మాతృభాషలో విద్యాబోధన జరిగి మాతృ భాష మీద పట్టు సంపాదించిన పిల్లలు ఆ తరువాత ఏ భాషనైనా, ఏ పాఠ్యాంశాన్నైనా సులువుగా నేర్చుకోగలరని విద్యావేత్తలు ఘోషి స్తున్నారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ శిశు విద్య నుండి 5వ తరగతి వరకు విద్యాబోధన విధిగా మాతృభాషా మాధ్యమంలోనే జరగాలి. లేకపోతే తెలుగు అక్షరాలు నేర్వకుండానే రాష్ట్రంలో ఉన్నత పాఠశాల విద్యను, కళాశాల విద్యను కూడా పూర్తిచేసే అవకాశం, దౌర్భాగ్యం దాపురిస్తున్నాయి.

ప్రస్తుతం పట్టణాల్లో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలే అధికంగా వుంటున్నాయి. కేవలం ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే తెలుగు మాధ్యమంలో బోధిస్తున్నాయి. అయితే 2006లో ప్రభుత్వ పాఠశాలల్లో కూడ ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెడుతూ జిఓ 76ని విడుదల చేశారు. అంతటితో ఆగకుండా 2014లో జి.ఓ.53 ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోను తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా ఎత్తివేయటానికి ప్రయత్నించారు. ఉద్యమాల వత్తిడి వల్ల ఆ ప్రయత్నం తాత్కాలికంగా ఆగింది.

కాని ఆ తరువాత జిఓ 14 ద్వారా (పురపాలక మరియు పట్టణా భివృద్ధిశాఖ విడుదల చేసింది) మున్సిపల్ పాఠశాలల్లో మొత్తం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలలో మాతృభాషా మాధ్య మాన్ని పూర్తిగా ఎత్తివేసి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టి ప్రయత్నం చేశారు. యుటియఫ్ చేసిన పోరాటాల ఫలితంగా అమలును వాయిదా వేశారు. అసలు ప్రభుత్వాలు ఇటువంటి ఆలోచనలు సమూ లంగా విరమించుకోవాలి.

ఎక్కువమంది తల్లిదండ్రులు తెలుగు మాధ్యమాన్ని కోరుకునేటట్లు ఉత్తేజపరచాలంటే అది ఒక ఉద్యమంలా సాగాలి. ఈ ఉద్యమం ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తెలుగు మాధ్యమంలోనే బోధన జరగాలనే డిమాండ్ పెరగాలి. అటువంటి విస్తృత ఉద్యమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మేధావులు సిద్ధం కావాలి.

మనం తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగష్టు 29న జరుపుకుంటాం. అంతేకాకుండా గిడుగు రామ్మూర్తి పంతులు గారి పుట్టినరోజు దీన్నే వ్యవహారిక భాషా దినోత్సవం అని కూడా అంటారు. మనం తెలుగు భాషా దినోత్సవాన్ని ఈ రోజే ఎందుకు జరుపుకుంటున్నాం? అది తెలుసుకోవాలంటే వందల సంవత్సరాలు వెనక్కి వెళ్ళాల్సిందే. ఏటికి వాలుగా ఈదేవారు ఎక్కడైనా ఉంటారు కానీ ఏటికి ఎదురీదేవారు మాత్రం ఎక్కడో ఉంటారు. గిడుగు పిడుగు ఉధృతంగా కట్టలు తెంచుకొని ప్రవహించే ఆనాటి గ్రాంథిక భాషా ప్రవాహానికి ఎదురీదిన గజ ఈతగాడు. వ్యవహారిక వాదానికి మూల పురుషుడు.

గిడుగు పూర్వీకుల నివాస స్థలం తూర్పుగోదావరి జిల్లా అమలా పురం తాలూకా ఇందుపల్లి. ఐతే తండ్రి ఉద్యోగం రీత్యా పర్వతాల పేటలో ఉన్నప్పుడు 1863 ఆగష్టు 29న గిడుగు జన్మించారు. గురజాడ అప్పారావు ఆదిభట్ల నారాయణ దాసు వీరికి సహపాఠులు పర్లాకిమిడి కళాశాలలో చరిత్రాధ్యాపకులుగా పనిచేశారు. పర్లాకిమిడి దగ్గరలో కొండలలో నివసించే సవరుల భాష, వారి ఆచార

వ్యవహారాలు వింతగా తోచి ఆయన్ను ఆకర్షించాయి. సవర భాషకు లిఖిత సాహిత్యం లేదు కేవలం జన వ్యవహారంలో మాత్రమే ఉంది. గిడుగు పర్లాకిమిడి దగ్గరలో నివసిస్తున్న సవరభాషా ప్రజలతో మమేకమై, వారితో ఆత్మీయంగా మెలగుతూ ఆ పద ప్రయోగాలను నుడికారాలను సంస్కృతిని ఆకళింపు చేసుకొని నిఘంటువులు రాశారు.

ఒకవైపు వీరేశలింగం పంతులుగారు సంఘ సంస్కరణకు నడుం బిగిస్తున్న రోజులవి సరిగ్గా అప్పుడే గిడుగువారు భాషా సంస్కరణకు ఉద్యమించారు. ఇద్దరూ ఆనాటి సనాతన సంప్రదాయవాదుల నుండి ఎన్నో ఒడిదుడుకుల్ని, అవాంతరాల్ని ఎదుర్కొన్నారు. అయినా పట్టుదలే ఆయుధంగా తామేంచెయ్యాలో అది చేసి చూపించారు. ఆ సమయంలో "ఆంధ్ర పండిత బిషక్కుల భేషజం" అనే గ్రంధాన్ని రాసి గ్రాంధిక వాసుల గుండెల్లో రైళ్ల పరిగెత్తించారు. గిడుగు వారు వ్యవహారికవాదే కాని నన్నయ్య, తిక్కన్న, శ్రీనాధాది మహాకవుల భాషకు ఆయన ఎంతమాత్రం వ్యతిరేకి కాదు. అందుకే ఆయన "వ్యవహారిక భాష నాకు తల్లివలె ప్రేమపాత్రము" – "ప్రాచీనాంధ్ర భాష మూలపుటమ్మవలె నాకు పూజ్యురాలు" అని స్పష్టంగా చెప్పారు.

గిడుగువారు 1907లో వ్యవహారిక భాషోద్యమంలోకి అడుగు పెట్టారు. 1911లో ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసాక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నో గ్రంథాల్ని పరిశీలించారు. 1912లో ఉద్యమం ఊపిరిపోసింది. మొట్టమొదటిగా అప్పటి ప్రభుత్వం స్కూల్ ఫైనల్ పరీక్షలలో విద్యార్థులు అనువాద పరీక్షను గ్రాంధికంలో గాని, వ్యవహారికంలో గాని రాయవచ్చు అన్న సడలింపు జరిగింది. అయితే ఇది సహించని జయంతి రామయ్య, వేదం వెంకట రామ శాస్త్రి వంటి గ్రాంధిక భాషా వాదులంతా దీన్ని నిరసిస్తూ తెలుగుదేశమంతట సభలూ, సమావేశాలూ, హర్తాళ్లూ నిర్వహించారు. 1915లో రాజమహేంద్రవరంలో గిడుగు ఏర్పాటుచేసిన సభలో గ్రాంధికవాదులు రాళ్ళురువ్వి కిరాయి రౌడీల్లా ప్రవర్తించారు. ఆ రోజుల్లో గిడుగు "తెలుగు, సాహితి" అనే పత్రికల్ని వ్యవహారిక భాషోద్యమానికి ఆయుధాలుగా ఉపయోగించుకున్నారు.

రాజమహేంద్రవరంలో ఆయన వాదాన్ని వ్యతిరేకించి ఎవరైతే అల్లరిపాలు చేయాలని చూశారో అదే చోట ఆయన 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆ కవి పండితుల సమక్షంలోనే ఎంతో వైభవంగా గిడుగు వారికి సన్మానం జరిగింది. ఆ తరువాత సాహిత్య పత్రికలు కూడా గిడుగు వాదాన్ని బలపరచి స్వాగతించాయి. 1913లో రావు సాహెబ్ బిరుదే కాకుండా గిడుగు వారిని ఎన్నో పురస్కారాలు వరించాయి. జీవితకాలం వ్యవహారిక భాషోద్యమానికి, సవరుల అభ్యున్నతికి కృషి చేసిన ఆ మహనీయుడు తన 77వ యేట అనగా 1940 జనవరి 22న మద్రాసులో పెద్దకుమారుడు గిడుగు సీతాపతి ఇంట అస్తమించారు.


గిడుగు రామ్మూర్తి పంతులుగారి జ్ఞాపకం చిహ్నంగా ఆయన పుట్టినరోజైన ఆగష్టు 29ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం ఎంతో ముదావహం. గిడుగు భాషా సేవని – తెలుగు భాష, తెలుగుజాతి ఎప్పటికీ మరచిపోలేవు. మరచిపోకూడదు కూడ...! ☯



**ప్రజా నాయకుడు సున్నం రాజయ్య మృతి**

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే. ప్రజల మనిషి నిజాయితీ నిరాడంబరతకు ప్రతిరూపం సున్నం రాజయ్య. 2020 ఆగష్టు 3వ తేదీ అర్ధరాత్రి మృతి చెందారు. రాజయ్య తూర్పుగోదావరి జిల్లా వి.ఆర్.పురం మండలం, సున్నం వారి గూడెంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.

మూడుసార్లు సిపిఎం పార్టీ పక్షాన శాసన సభ్యునిగా గెలుపొందారు. ప్రజా ఉద్యమాలలో ముఖ్యంగా గిరిజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారు. తను నమ్మిన సిద్ధాంతంకోసం పేద ప్రజల పక్షాన నిరంతరం పనిచేసిన వ్యక్తి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం తెలియజేసింది.



**ప్రజా కళాకారుడు వంగపండు మృతి**

ప్రజా కళాకారుడు వంగపండు ప్రసాదరావు 2020 ఆగష్టు 4వ తేదీన మరణించారు. ఎన్నో అభ్యుదయ, జానపద గేయాలను రచించి ప్రజలను చైతన్యవంతం చేశారు. ఆయన విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం పెదబొండ పల్లిలో జన్మించారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం తెలియజేసింది.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**




1997 మార్చి 15,16 తేదీలలో మద్రాసులో 8 రాష్ట్రాల నుండి 9 ఉపాధ్యాయ సంఘాలతో జాతీయస్థాయి కన్వెన్షన్ జరిగింది. సమావేశంలో జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యలపై జరిగే ఉద్యమాలను ఆ రాష్ట్రాలలో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. కన్వెన్షన్‌లో జాతీయ స్థాయిలో కో-ఆర్డినేషన్ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి అజిత్ బాగ్ (పశ్చిమ బెంగాల్) చైర్మన్‌గాను, కె.బాలకృష్ణ నంబియార్ (తమిళనాడు) కన్వీనర్‌గాను, దాచూరి రామిరెడ్డి (ఆంధ్రప్రదేశ్), సుఖ్‌దేవ్ సింగ్ బార్గీ (పంజాబ్)లు సహాయ కన్వీనర్లుగా ఎన్నుకోబడినారు. దీనికి కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూలు టీచర్స్ ఆర్గనైజేషన్ (సిసిఎస్‌టిఓ)గా నామకరణం చేశారు.

సిసిఎస్‌టిఓ ఆధ్వర్యంలో 11 డిమాండ్ల సాధనకోసం 11.07. 1997న దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే నిర్వహించారు. 18.08. 1998, 11.05.2000లలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలకు మద్దతు ప్రకటించారు. 1999లో కన్వీనర్ బాలకృష్ణ నంబియార్ ఉద్యోగ విరమణ చేయడంతో ది.11.11.1999న దాచూరి రామిరెడ్డి (ఆంధ్రప్రదేశ్) కన్వీనర్‌గా ఎన్నికైనారు. కొత్తగా 4 రాష్ట్రాల నుండి 4 ఉపాధ్యాయ సంఘాలు చేరడంతో కో-ఆర్డినేషన్ కమిటీ స్థాయిదాటి జాతీయ స్థాయిలో రెగ్యులర్ ఫెడరేషన్ స్థాపించాలని నిర్ణయం జరిగింది.



షేక్ సాబ్జీ
ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు

పశ్చిమబెంగాల్ రాజధాని కోలకత్తాలో అఖిలభారత ఉపా ధ్యాయ సంఘాల రెండో కన్వెన్షన్ 2000 ఆగస్టు 11,12 తేదీలలో 15 రాష్ట్రాల నుండి 20 ఉపాధ్యాయ సంఘాలతో ఆయా రాష్ట్రాల నుండి 500మంది ప్రతినిధులు, 10మంది పరిశీలకులతో జరిగింది. ఆగష్టు 12వ తేదీన స్కూలు టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావాన్ని ప్రకటించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అజిత్‌బాగ్ (పశ్చిమ బెంగాల్), ప్రధానకార్యదర్శిగా దాచూరి రామిరెడ్డి (ఆంధ్రప్రదేశ్), కోశాధికారిగా రషీద్ కానిబేరి (కేరళ) వివిధ రాష్ట్రాల నుండి ఉపాధ్యక్షులుగా 6గురు, కార్యదర్శులుగా 6గురు, 25మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. కె.జోజయ్య (ఆంధ్రప్రదేశ్) ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. నాగటి నారాయణ, సుభాష్ చంద్రబోస్, యం.సంయుక్త కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావం తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, విద్యారంగంలో ప్రవేశ పెడు తున్న మతతత్వ ధోరణులపైన, విద్యారంగం ప్రైవేటీకరణ, వ్యాపారీకరణల ధోరణులపైన, ఉపాధ్యాయుల, ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతీసే విధానాలపైన జాతీయ స్థాయిలో పలు పోరాటాలు నిర్వహించింది. గుజరాత్ భూకంప బాధితులను ఆదుకోవడానికి లక్షలాది రూపాయలు సేకరించి సహాయ కార్యక్రమాలు చేపట్టింది.

ద్వితీయ మహాసభలు 2003 ఫిబ్రవరి 6,7 తేదీలలో కేరళ రాష్ట్రంలోని పాల్ఘాట్‌లో 650మంది ప్రతినిధులతో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ నుండి దాచూరి రామిరెడ్డి చైర్మన్‌గా ఎన్నికైనారు.

3వ జాతీయ మహాసభలు 2005 డిసెంబర్ 17,18 తేదీలలో యుటియఫ్ ఆతిథ్యంతో హైదరాబాద్‌లో జరిగాయి. అధ్యక్షులుగా కార్తీక్ మండల్ (పశ్చిమబెంగాల్), ప్రధానకార్యదర్శిగా కె.రాజేంద్రన్ (తమిళనాడు) ఎన్నికైనారు. ఆంధ్రప్రదేశ్ నుండి కోశాధికారిగా సిహెచ్.సుభాష్ చంద్రబోస్, కార్యదర్శిగా ఎం.సంయుక్త, కార్యవర్గ సభ్యులుగా ఎన్.రమణయ్యశాస్త్రి ఎన్నికైనారు.

4వ జాతీయ మహాసభలు 2009 ఫిబ్రవరి 15,16,17 తేదీలలో రాజస్థాన్‌లోని గంగానగర్‌లో జరిగాయి. 5వ జాతీయ మహాసభలు 2012 మే 17,18,19 తేదీలలో తమిళనాడులో కన్యాకుమారిలో జరిగాయి. అభిజిత్ ముఖర్జీ (పశ్చిమబెంగాల్) చైర్మన్ గాను, కె.రాజేంద్రన్ (తమిళనాడు) ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనారు. 6వ మహాసభలు హర్యానాలోని హిస్సార్‌లో 2015 ఫిబ్రవరిలో జరిగాయి. అభిజిత్ ముఖర్జీ (పశ్చిమబెంగాల్) చైర్మన్‌గా, సి.ఎన్.భారతి (హర్యానా) ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఉపాధ్యక్షుడిగా ఐ.వెంకటేశ్వర రావు ఎన్నికైనారు.

7వ జాతీయ మహాసభలు ఒరిస్సా రాష్ట్రంలోని పూరిలో మే 17,18,19 తేదీలలో జరిగాయి. 22 రాష్ట్రాల నుండి 29 ఉపా ధ్యాయ సంఘాల నుండి 700మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి షేక్ సాబ్జీ ఉపాధ్యక్షులుగా, పి.బాబురెడ్డి, ఎన్.అరుణకుమారి కార్యదర్శులుగా ఎన్నికైనారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అభిజిత్ ముఖర్జీ, సి.ఎన్.భారతి తిరిగి ఎన్నికైనారు.



ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావం నుండి జాతీయ స్థాయిలో జరిగిన అన్ని సార్వత్రిక సమ్మెలలోను పాల్గొంది. 2004 జనవరిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా 2004 ఫిబ్రవరి 24వ తేదీన జరిగిన సమ్మెలో పాల్గొంది. ఎన్‌పిఎస్ (సిపిఎస్) రద్దు చేయాలని కోరుతూ విద్యారంగ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా 2004 నవంబర్‌లో పార్లమెంట్ ఎదుట జంతర్‌మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించింది.




పిఎఫ్‌ఆర్‌డిఏ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యారంగంలో కేంద్రం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని వివిధ డిమాండ్లతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రపతికి సమర్పించింది.



డిమాండ్ల సాధన కోసం 2010 నవంబర్ 29వ తేదీన పార్లమెంట్ ఎదుట వేలాదిమందితో జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించింది. నూతన పెన్షన్ పథకం రద్దు చేయాలని, విద్యారంగంలో అనుసరిస్తున్న మతతత్వ విధానాలు, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ విధానాలు విడనాడాలని 2016 నవంబర్ 16వ తేదీన 20వేల మంది ఉపాధ్యాయులతో జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ నుండి 2500మంది పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో అధ్యాపక, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల ఐక్యవేదికలతో కలసి ఉమ్మడిగా నిర్వహించిన అనేక ఉద్యమాలలో భాగస్వామిగా వ్యవహరించి ఉద్యమాలను జయప్రదం చేయడంలో కీలక భూమిక పోషిస్తున్నది.

### ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యాలయం



2011 సెప్టెంబర్ 28వ తేదీన ఢిల్లీలోని షాదీపూర్ మెట్రో స్టేషన్ సమీపంలోని రంజిత్ నగర్‌లో అపార్ట్‌మెంట్ లోని రెండవ ఫ్లోర్‌లో కొనుగోలు చేసిన పోర్షన్ నందు జాతీయ కార్యాలయం ప్రారంభించ బడింది. కార్యాలయం వేదికగా జాతీయ స్థాయిలో కార్యకలాపాలు సమన్వయం చేయటం జరుగుతుంది.

### ఎస్‌టిఎఫ్‌ఐ మహిళా విభాగం
### ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటిఎఫ్ కార్యక్రమాలు

ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భవించిన తరువాత మొదటి మహిళా టీచర్ల జాతీయ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో యుటియఫ్ ఆతిథ్యంతో 2008 ఆగష్టు 24,25 తేదీలలో జరిగాయి. 5వేల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరిగాయి. 15 రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. 18మందితో కమిటీ ఏర్పడింది. మిత్రాభట్టాచార్య కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైనారు. రెండవ జాతీయ సమ్మేళనం 2012 డిసెంబర్ 29,30 తేదీలలో బెంగుళూరులో జరిగాయి. నూతన కమిటీలో ఏపియుటియఫ్ నుండి యం. సంయుక్త జాతీయ కన్వీనర్‌గా ఎన్నికైనారు. కె.విజయగౌరి, సిహెచ్. దుర్గాభవాని సభ్యులుగా ఉన్నారు. 3వ జాతీయ సమ్మేళనం 2015 నవంబర్ 22,23 తేదీలలో హైదరాబాద్‌లో జరిగాయి. యం.సంయుక్త (తెలంగాణ) చైర్మన్‌గాను, పి.డి.శ్రీదేవి కన్వీనర్‌గా, జాయింట్ కన్వీనర్‌గా కె.విజయగౌరి (ఆంధ్రప్రదేశ్) ఎన్నికైనారు. 4వ జాతీయ సమ్మేళనం 2018 సెప్టెంబర్ 8,9 తేదీలలో తమిళనాడులోని కన్యాకుమారిలో జరిగాయి. కన్వీనర్‌గా యం.సంయుక్త (తెలంగాణ), కో-కన్వీనర్ ఎన్.అరుణకుమారి, సభ్యులుగా కె.విజయగౌరి, బి.శ్రీదేవి ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైనారు.



2019 మే 28వ తేదీన విజయవాడలో యుటియఫ్ ఆతిథ్యంతో జాతీయ కార్యవర్గం జరిగింది. మహిళా కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యలపై లక్షలాది సంతాకాలతో రాష్ట్రపతికి మెమోరాండం ఇవ్వడం, బాలికలకు ఉచిత నాప్‌కిన్స్ పంపిణీ, బాలిక విద్య గురించి, చైల్డ్ కేర్ లీవ్ సాధన, కె.జి.బి.వి. ఉపాధ్యాయినీల సమస్యలు తదితర అంశాలపై సదస్సులు, పోరాటాల కార్యక్రమా లు నిర్వహించారు.

జాతీయ స్థాయిలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక, ఉపాధ్యాయ వ్యతిరేక ధోరణులను ఎండగడుతూ పోరాటాలను నడపడంలోనూ, విద్యారంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ మతతత్వ ధోరణులను చొప్పించాలనే పాలకుల యత్నాలను తిప్పికొట్టే విధంగా సదస్సులు, సమావేశాలు, పోరాటాలు నిర్వహించడంలోను ఎస్‌టిఎఫ్‌ఐ కీలక భూమిక పోషిస్తుంది. ఇకముందు కూడా తన కర్తవ్యాన్ని కొనసాగిస్తుంది.

# భారతదేశం స్వతంత్ర దేశమా!



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

ఆగస్టు 15 నాటికి 74 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు భారతదేశంలో జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రశ్నఅవసరమా అనిపించవచ్చు. నిజమే విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్" భారతదేశం కులం,మతం మూఢనమ్మకాల సుడిగుండంలో గిరగిరా తిరుగుతూ ఉంటే దేశభవిష్యత్తు ఉజ్వలంగా ఎలా ఉంటుంది" అని అంటారు. 74 సంవత్సరాల స్వతంత్ర భారతంలో స్వేచ్ఛగా మాట్లాడడానికి లేదు, ప్రశ్నించడానికి లేదు, భావాలు వ్యక్తీకరించడా నికి లేదు, అసలు తినడానికి తిండి లేదు, పని చేస్తామన్నా కల్పించే దిక్కులేదు. ఉద్యోగ భద్రత, నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం అనేది ఎండమావిగా మారింది. కొన్ని వేల కిలోమీటర్లు ఆధునిక భారతదేశంలో కాళ్ళకు చెప్పులు కూడా లేకుండానడుస్తున్న కోట్ల మందిని ఆదుకునే దిక్కే లేదు. ఎవరి పాపం వారిదే అన్నట్టున్నది. వ్యవసాయ ప్రధాన దేశం గిట్టుబాటు కాక లక్షల మంది బలవన్మరణం. మతోన్మాదుల, కులవున్మాదుల దాడులలో వేలల్లో అమాయకపు ప్రజలు చనిపోవడం. ఈ మధ్యమూక దాడి పేరుతో మనుషుల్ని చంపేయడం, ఇంకా చదువురాని వారు బడి ముఖం చూడనివారు 26 శాతం మంది ప్రజలు ఉన్నారు. మరో ప్రక్క బ్యాంకులో లోను తీసుకుని తిరిగి కట్టని వారు దర్జాగా తిరుగుతున్నారు. కోటీశ్వరులు సంఖ్య పెరిగి పోయింది. అన్నీ ఉన్నాయి అని చెబుతున్న వారు టెక్నాలజీ మీద 0.2 శాతం కూడా బడ్జెట్లో నిధులు కేటాయించడం లేదు. ఫ్రాన్స్‌లో యుద్ధ విమానాల కొనుగోలు చేయడమే గొప్పగా చిత్రీకరిస్తున్నారు. విదేశీ యూనివర్సిటీ లు, విదేశీనిధులుభారతదేశానికి రావటమే మహద్భాగ్యంగా గొప్పలు చెప్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారు. కాదన్న కార్మికుల్ని అండగా ఉన్న కార్మిక చట్టాలను రాత్రికి రాత్రి రద్దు చేస్తున్నారు. పరాయి పాలన బ్రిటీష్ వాడిని వెళ్లగొట్టడానికి ఎందుకు పోరాటం చేశాం. మరి ఇప్పుడు ఎందుకు విదేశాలను, విదేశీ నిధులు ఎర్ర తివాచీ వేసి ఎందుకు పిలుస్తున్నాం. స్వాతంత్రం ఫలాలు ఎవరికి చెందాలి. ఎవరికి చెందుతున్నాయి? 73 సంవత్సరాల భారతదేశం ముఖచిత్రాన్ని రేఖా మాత్రంగా పరిశీలిద్దాం.

### స్వాతంత్రాన్ని ఎందుకు కోరాము

వ్యాపారం కోసం భారతదేశానికి వచ్చిన ఈస్టిండియా కంపెనీ ఈ దేశ పాలకుల మధ్య తగువులు పెట్టి, యుద్ధంలో వారిని ఓడించి భారతదేశాన్ని హస్తగతం చేసుకుని, ఇక్కడ ప్రజల యొక్క ఆర్థిక మూలాలు, సహజ వనరులను దోపిడీ చేయడమే కాకుండా, పన్నుల పేరుతో చిత్రహింసలకు గురి చేశారు.అదేమని అడిగిన వారిని, ప్రశ్నించిన వారిని జైల్లో పెట్టడం. ఎదురుతిరిగితే కాల్చి చంపడం. ప్రజల యొక్క మాన ప్రాణాలను పశువుల కన్నా హీనంగా చూడటం. కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి విభజించి పరిపాలన చేయడం చేశారు. అత్యంత దారుణమైన కరువులు వచ్చి లక్షలాది మంది ప్రజలు చనిపోయినా, ప్రజల మీద పన్నుల వేసి మరింత దారుణంగా దోచు కున్నారు. విద్య నేర్పుతున్నామనే పేరుతో బ్రిటిష్ సంప్రదాయాలను, బ్రిటిష్ ఆలోచనలను, వాళ్ళ వస్తువుల మీద మోజుపెరిగేటట్లు చేశారు. దుర్మార్గమైన చట్టాలు చేసి ప్రజలకు కనీస ప్రాథమిక హక్కులు లేకుండా చేశారు. దేశ సంపద మొత్తాన్ని కొల్లగొట్టారు. 1700 సంవత్సరంలో ప్రపంచంలో 22.6 శాతంగా ఉన్న భారత దేశ సంపద, 1952 వచ్చేనాటికి 3.8 శాతానికి పడిపోయింది. అంటే బ్రిటిష్ వాడు ఎంత ఆర్థిక దోపిడీ చేశాడు అర్థమవుతుంది. జలియన్ వాలాబాగ్ దురంతం, అధిక పన్నులు, అంటు వ్యాధులు, స్త్రీల పై దౌర్జన్యం, ప్రాథమిక హక్కులు లేకుండా హరించడం లాంటి వాటికి వ్యతిరేకంగా ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం పేరుతో, క్విట్ ఇండియా పేరుతో, సహాయ నిరాకరణ పేరుతో, విదేశీ వస్తువుల బహిష్కరణ పేరుతో పెద్ద ఎత్తున ప్రజలు పోరాటం లోకి వచ్చారు. బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి పంపే దానికోసం యావత్ భారత ప్రజానీకం స్వాతంత్రోద్యమంలో ఏకతాటి మీద నిలిచింది.

### సంపద కేంద్రీకరణ

1947 ఆగస్టు 15న స్వాతంత్రం, 1950 జనవరి 26 రాజ్యాంగం అమలు, బ్యాంకుల జాతీయకరణ, పరిశ్రమలన్నీ ప్రభుత్వరంగంలో స్థాపన, విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండే దానికి ప్రాధాన్యత, పేద ప్రజానీకానికి బ్యాంకుల ద్వారా సబ్సిడీలు, వ్యవసాయం చేసే రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు, ప్రజలందరికీ సమాన అవకాశాల కోసం ప్రాముఖ్యత ఇస్తున్నట్లు కనిపించింది. ఆనాడు టాటా బిర్లా లాంటి వారు చిన్నచిన్న పెట్టుబడిదారులుగా ఉండి ప్రభుత్వ సహకారం తీసుకుంటూ ప్రభుత్వానికి సహకరిస్తూ కొంత సేవా దృక్పథంతో నడుపుతున్నట్లుగా ఉండేది. అందరికీ సమాన అవకాశాలు ఇస్తామని ఉత్పత్తి ద్వారావచ్చిన సంపద అందరికీ సమానంగా పంపిణీ చేస్తామని, ప్రజాస్వామ్యం సోషలిజం లౌకిక విధానం భారతదేశ లక్ష్యాలుగా ఉంటాయని పాలకులు ప్రకటించారు. గడిచిన 74 సంవత్సరాల కాలంలో ఈ ప్రకటన ఆచరణలో భిన్నంగా ఉండి పోయింది. 1977లో అంబానీ ఆస్తి 36 కోట్లు. ఇప్పుడు అంబానీ సోదరులఆస్తి 11 లక్షల కోట్లు. ప్రపంచ ధనవంతుల జాబితా లో ప్రథమ స్థానానికి పోటీ పడుతున్నారు. వీరే కాదు మన భారతదేశంలో ఉన్న కార్పొరేట్ దిగ్గజాలు 15

కిపైగా ఈ పోటీలో ఉన్నారు. 1% వద్ద 58% సంపద పోగుపడింది. వీరి సగటు ఆదాయం 124.6% పెరిగింది. ఇదే సందర్భంలో 2015 సామాజిక సర్వే ప్రకారం 75% గ్రామీణ కుటుంబాల నెలసరి ఆదాయం 5 వేలు కన్నా తక్కువ అంటే రోజుకు 33 రూపాయలు. ప్రభుత్య విధానాలవల్ల ఉద్యోగం కోల్పోయి, పెరిగిన ధరలు వల్ల,పేదలు దుర్భలమైన జీవితాలను అనుభవిస్తు న్నారు. వారినివాస ప్రాంతంలో పనులు లేక వలసలు వెళుతున్న కార్మికులు( 20కోట్ల మంది) పెరుగుతున్నారు. మరొక ప్రక్క పేదలకిచ్చే సబ్సిడీరద్దు చేశారు. విద్యుత్ ధరలు పెంచారు. డీజిల్ పెట్రోల్ ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా రోజు వారి పెరుగుతున్నాయి. వలస కార్మికుల గురించి పట్టించుకునేవారే లేరు నిరుద్యోగం పెరుగుతుంది పేదలు రోజువారీ అవసరాలు తీర్చుకోలేని ఇబ్బంది పరిస్థితుల్లో ఉన్నారు. ఒక వైపు ఆర్థిక సంక్షోభంతో ఉద్యోగాలు కోల్పోతున్నారు. మరొకవైపు కార్పొరేట్‌లకు రైటు ఇస్తున్నారు. బ్యాంకు బకాయిల రద్దు చేస్తున్నారు ఉచిత విద్యుత్ ఉచితంగా భూమి ఇస్తున్నారు. 1947లోటాటా బిర్లా కార్పొరేట్లు. ఇప్పుడు అంబానీ, ఆదాని, లక్ష్మీ మిట్టల్, ఉదయ్ కోటక్,దిలీప్ సంఘ్వి లాంటి... 25 మందికి పైగా కార్పొరేట్ దిగ్గజాలు భారతదేశంలో ఉన్నారు. బ్రిటిష్ నుండి పొందిన స్వాతంత్రం ఎవరికి చెందింది. ఎవరు అనుభవిస్తున్నారు. పరిపాలిస్తున్న వారు ఎవరి పక్షాన ఉన్నారు. ఈ గణాంకాలను బట్టి అర్థమవుతుంది. “సంపదఅందరికీ సమాన పంపిణీ” అనే రాజ్యాంగ సూత్రాన్ని అమలు చేయకపోతే పోరాటం ద్వారా సాధించుకున్న స్వాతంత్రానికి ఏం అర్థం ఉంటుంది.?

### అవినీతి వ్యవస్థా గతం

1985లో బోఫోర్స్ కుంభకోణం 50 కోట్లు. దేశం మొత్తం అట్టుడికి పోయింది. ప్రభుత్వం మారిపోయింది. 2012లో 1,75,000 స్పెక్ట్రమ్ కుంభకోణం. గనులకుంభకోణం,భూముల కుంభకోణం, ఇసుక కుంభకోణం, యుద్ధవిమానాలకొనుగోలు కుంభకోణం, మందుల కుంభకోణం ఇలాంటివి కొన్ని వందల కుంభకోణాలు భారతదేశంలో వెలుగుచూశాయి. కేసులుపెట్టి శిక్ష పడ్డ సంఘటనలు చాలా తక్కువ. 6 ముఖ్యమంత్రులు పదుల సంఖ్యలో కేంద్ర రాష్ట్ర మంత్రులు, వందల సంఖ్యలో ఉన్నత అధికారులు ఈ అవినీతి వల్ల తమ పదవులను కోల్పోయారు. అంటే అవినీతి భారతదేశం లో ఎంత వ్యవస్థీకృతమైనదో అర్థమవుతుంది. పోటీ ప్రపంచాన్ని సృష్టించి, తనకంటే నేను ఏదో ఒక రకంగా అగ్రభాగంలో ఉండాలనే ఆలోచనతో అవినీతిని చేస్తూ, అవినీతిని ప్రోత్సహిస్తూ, గొప్ప చలామణీ అవుతున్న వారు వున్నారు. నిజాయితీగా పనిచేయడం, విలువల గురించి మాట్లాడటం, చేతగాని వారి పని. పిచ్చి వాళ్ళు చెప్పే సోది లాగా మారిపోయింది. అవినీతి లేని పారదర్శక పాలన స్వతంత్ర భారత లక్షణం అని చెప్పిన పాలకులు, దానికి భిన్నంగా పరిపాలించడం స్వతంత్రానికి అర్థాన్ని మార్చి అవినీతి మన జీవన విధానంలో భాగంగా చూడాలనే విధానాలను అమలు చేస్తున్నారు. కేంద్ర మీడియా స్టడీ ప్రకారం 1998లో ఎన్నికల ఖర్చు 9 వేల కోట్లు. 2019లో ఎన్నికల ఖర్చు 55 వేల కోట్లు. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎందుకు ఇంత ఖర్చు. అధికారిక లెక్కల ప్రకారమే ఈ గణాంకాలు. అనధికారిక లెక్కల ప్రకారం మరి ఎన్ని వేల కోట్లు ఉంటాయో చెప్పలేం. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల కోసం ఇంత ఖర్చు ఎందుకు? ఎన్నికలకు ముందు వందల కోట్లు ఖర్చు పెట్టి గెలవడం, తర్వాత దాన్ని రాబట్టడం కోసం అవినీతి చేయడం ఇది సర్వసాధారణంలే, అని ప్రజలు ఆమోదించినట్లు వారి మైండ్ ని మార్చడం, దానికోసం మీడియాని కొనుగోలు చేయటం, పెయిడ్ న్యూస్‌ని రాయించడం, ఒక పార్టీ లో గెలిచిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను అస్థిర పరచడం ఇలాంటివి సర్వ సాధారణం అయిపోయాయి. మరి ఇంతగా అవినీతి వ్యవస్థీకృతమైన తర్వాత స్వాతంత్రం ఫలాలు ప్రజలందరికీ అందుబాటులోకి వస్తాయా.

### అన్ని రంగాలు అస్తవ్యస్తం

వ్యవసాయ రంగం భారత దేశ ప్రధాన రంగం దాని రెక్కల విరిసి, పూర్తిగా కార్పొరేట్ వ్యవసాయం పేరుతో ఎగుమతి ఆధారిత ఉత్పత్తులు తయారుచేసే రంగంగా మార్చివేస్తున్నారు. దేశీయ కనీస అవసరాలు కూడా విదేశాల మీద ఆధారపడి చేయడం ప్రస్థుతం జరుగుతోంది. వ్యవసాయంలో వచ్చిన నష్టం వల్ల సుమారు 5 లక్షలు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఖ్య ప్రతి సంవత్సరం పెరగటం వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభాన్ని తెలియజేస్తుంది. దీనికి విరుగుడుగా ప్రభుత్వమే మార్కెట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిట్టుబాటు ధరకల్పించి ఆదుకోవాల్సినది ప్రభుత్వం. కానీ దీనికి భిన్నంగా వ్యవసాయ రంగంలో ఆర్డినెన్సు తెచ్చి వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేసే విధానాన్ని అమలు చేస్తున్నారు.

భారతదేశ బ్యాంకుల్ని జాతీయకరణం చేసి ప్రజలకు అందుబాటులోకి గతంలో తెస్తే, ఇప్పుడు బ్యాంకుల సంఖ్యను కుదించి ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కి స్వదేశీ, విదేశీ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించి బ్యాంకులను కార్పొరేట్ వారికి అనుకూలంగా మార్చేస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారమే 2015 మార్చి నాటికి 40 వేల 798 కోట్లు,109 మంది, మార్చి 2016 లో 69 వేల 976 కోట్లు 199 మంది, మార్చి 20 17 నాటికి ఒక లక్షా 27 వేల 797 కోట్లు 343 మంది, మార్చి 2018 నాటికి 2,17, 121 కోట్లు 525 మంది బ్యాంకులో లోను తీసుకుని ఎగ్గొట్టిన బడా వ్యాపారులు. రైల్వేలను ప్రైవేటీకరించడం చేస్తున్నారు. BSNL, ONGC, నవ రత్నాలు లాంటి సంస్థ లను అమ్మకానికి పెట్టారు. రాజ్యాంగబద్ధ సంస్థలైన ప్రణాళిక సంఘాన్ని, UGC లాంటి వాటిని.... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంస్థలు అస్తవ్యస్తంగా మారిపోయాయి .ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రంగాలు కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ప్రజాస్వామ్యంకి తీవ్ర నష్టం.



# ఏది బడి? ఎవరు గురువు?

బడి పునాదులు కదులుతున్నాయి. చదువు అర్ధం మారి పోతున్నది. గురువు అదృశ్యవాణిగా మారిపోతున్నాడు. ఈ సందర్భంలో బడిని గురించి, ఉపాధ్యాయుడి గురించి, చదువు గురించి మనం కొన్ని విషయాలు తెలుసుకోవాలి.

ఏది బడి? ఏది చదువు? ఎవరు గురువు? ఈ మూడు విషయాల గురించి ఇప్పటికే మనకు కొన్ని అభిప్రాయాలు ఏర్పడి ఉంటాయి. లేదా కొంత జ్ఞానం మన బుర్రల్లో చేరి ఉంటుంది. మన దృష్టిలో బడి అంటే కొన్ని గదులు, గదుల్లో బ్లాక్ బోర్డులు, కొంతమంది టీచర్లు, పిల్లలు. ఉపాధ్యాయులంటే జీతం తీసుకొని సమయానికి బడికివచ్చి, పాఠాలు చెప్పేవారు. చదువంటే ఏముంది. క్లాసుకు తగిన పాఠ్యపుస్తకాలు వుంటాయి. పాఠ్యాపుస్తకాల్లో ఉన్న విషయమే చదువు. వాటిని నేర్చుకోవడమే చదువుకోవడం - ఇంతేనా? ఈ జ్ఞానం, ఈ అభిప్రాయాలు సరైనవేనా? సరైన అభిప్రాయాలు అయితే ఇల్లు బడిగాను. ఉపాధ్యాయుడు అదృశ్యవాణిగాను (ఇంటర్నెట్) చదువు సమాచారంగాను మారిపోవడం గూడా సరిగ్గానే జరిగినట్లు భావించాలి.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ఉపాధ్యాయులమైన మనం వీటి గురించి కొంత లోతైన ఆలోచనలు చేయాలి. వీటిమూలాలేమిటో, వీటి ద్వారా ఏ ప్రయోజనాలు ఆశించామో తెలుసుకోవాలి. ఎందుకు తెలుసుకోవాలంటే ఈ కరోనా సంక్షోభం ప్రత్యక్షంగా బడిపైనా, ఉపాధ్యాయులపైనా, చదువులపైనా పడ్డది. మారిన పరిస్థితులను చూసి కంగారు పడిపోతున్నాం. గందరగోళంలో పడిపోయాం.

ఒక్కసారిగా బడి, ఉపాధ్యాయుల స్థానాల్లో చలనం జరిగింది. చదువు అదే అయినప్పటికీ గురుశిష్యుల మధ్య ప్రత్యక్ష సంబంధం తెగిపోయింది. బోధనా పద్ధతి మారింది. భవిష్యత్తులో చదివే చదువుల్లో కూడా మార్పురావచ్చు. అందుకని ఈ మూడు విషయాల గురించి లోతుగా తెలుసుకొందాం.

బడి అంటే ఏమిటి? 'బడి' అనే మాట అచ్చ తెలుగుపదం. "దిట్టము" అని దీనికి అర్ధం. దిట్టం అంటే గట్టితనం. వీడు చదువుల్లో దిట్టరా అంటాం. వీడు దిట్టంగా ఉన్నాడు అంటాం. ఈ ఇల్లు దిట్టంగా కట్టారు అంటాం. సందర్భాన్నిబట్టి అర్ధం మారుతూ ఉంటుంది. నిపుణత, శక్తి, బలం, స్థిరం, ధైర్యం అనే అర్ధాలు ఉన్నాయి. బడి విద్యార్థులను, శక్తివంతులాగా, ధైర్య వంతులుగా నేర్పరులుగా దిట్టలుగా చేయాలి. ఇప్పుడున్న బడి ఇలా చేస్తున్నదా? చేయడం లేదు ఎందుకని? ఇప్పుడున్నది బడికాదు. పాఠశాల, స్కూలు.

'పాఠశాల" సంస్కృత పదం. పాఠాలు బోధించే చోటు! పాఠాలు బోధించండి అని చెప్పేది ఎవరు? చెప్పాల్సిన పాఠాలు నిర్ణయించేది ఎవరు? రాజ్యమే ఈ పనిచేస్తుంది. అంటే ప్రభుత్వం, పాలకులు. వారు నిర్ణయించే పాఠాలు ఎలా వుంటాయి? పాలకుల్ని ప్రశ్నించకుండా రాజ్యాన్ని ప్రభుత్వాన్ని ధిక్కరించకుండా అణకువగా వినయ విధేయత కల్గిన పౌరులుగా తయారుచేసేటట్లు ఉండాలి. 'స్కూలు' అనే ఇంగ్లీషు పదంలో ఉండే భావం కూడా ఇదే.

గతంలో సంస్కృతం, ప్రస్తుతం ఇంగ్లీషు రెండు కూడా రాజ భాషలు. అధికారం చెలాయించిన, చెలాయిస్తున్న భాషలు. ఇప్పుడు సంస్కృతం స్థానంలోకి ఇంగ్లీషు వచ్చింది. గతంలో సంస్కృతం అధిపత్యం చెలాయించినప్పటికీ స్థానిక భాషల మనుగడకు ప్రమాదం జరగలేదు. పై పెచ్చు సుసంపన్నం అయ్యాయి - కాని ఇంగ్లీషు స్థానిక భాషలను కబళిస్తూ ఉంది.

ఇంగ్లీషు వందల సంవత్సరాలుగా ప్రజలపైన పెత్తనం చేస్తూ ఉంది. గతంలో బ్రిటీషు వారు. ఇప్పుడు ఇంగ్లీషు వచ్చిన అధికారులు ప్రజలపై పెత్తనం చేస్తున్నారు. ప్రజల భాషలో పాలన ప్రజల భాషలో (మాతృభాషలో) చదువు ప్రజాస్వామ్యానికి మూల స్థంబం. పరభాషలో పాలన ఉన్నంతవరకు ప్రజలు బానిసత్వంలో పరాయి పాలనలో ఉన్నట్లే.

ఒకప్పుడు బడి ప్రజలకోసం - ఇప్పటి బడి ప్రభుత్వం కోసం. బడి కంపెనీలు ఉత్పత్తి చేసే వస్తువులు కొనే వినియోగదారులను, పరిశ్రమలలో పనిచేయడానికి అవసరమైన పనివాళ్లను తయారు చేసే ఫ్యాక్టరీగాను మారింది.

పాఠాల పేరుతో ఉపాధ్యాయులం మనకు తెలియకుండానే అబద్ధాలు చెబుతున్నాం. లేదా అర్ధసత్యాలు చెబుతున్నాము. రక్షణ కోసం పోలీసులున్నారనీ, న్యాయం కోసం కోర్టులున్నాయని పాఠం చెబుతాం. కోర్టులకు పోవాలంటే డబ్బులుండాలని, పేదలు

కోర్టులకు పోలేరని చెప్పం. పోలీసు స్టేషన్‌కుపోవాలంటే పలుకుబడి ఉండాలని చెప్పం. పిల్లలు ప్రశ్నించరు.

కోర్టుల్లో డబ్బులు పెట్టి న్యాయం కొనుక్కోవడం ఏమిటి? డబ్బులు లేని పేదలు ఏమి చేయాలి? అని పిల్లలు ప్రశ్నించాలి. పోలీసులను చూసినా, పోలీసు స్టేషన్‌కు వెళ్లినా ధైర్యం రావాలి గదా! భయపడతాం ఎందుకని పిల్లలు ప్రశ్నించాలి. కాని పిల్లలు ప్రశ్నించరు. ప్రశ్నిస్తే మనం ఆ పిల్లలకు అదన ప్రసంగులు అని పేరు పెడతాం. భయపెడతాం.

ఇప్పుడు పిల్లలు ప్రశ్నించకుండానే ఆన్‌లైన్ పాఠాలు, ఆన్‌లైన్ స్కూళ్లు వచ్చేస్తున్నాయి. పాలకులకు ఇంతకంటే ఏమి కావాలి. ఇంటి దగ్గర చదువుకొనే వారికి స్కాలర్‌షిప్పు ఇస్తామని పిల్లల్ని తల్లిదండ్రులను ప్రోత్సహించవచ్చు. ఎక్కువమంది ఉపాధ్యాయుల అవసరం లేకుండానే పని జరిగిపోతున్నప్పుడు ఉపాధ్యాయుల నియామకాలు ఆగిపోతాయి. తక్కువ జీతాలిచ్చి ఎక్కువ పనిచేసే ఆన్‌లైన్ నిపుణులు నియమించుకోవచ్చు.

ఒక సంవత్సరం ఆన్‌లైన్ చదువులు కొనసాగితే చాలా మార్పులు రావచ్చు. ఆ తర్వాత బడులు తెరిచినా ఇంటి దగ్గరనుండే చదువుకోవడానికి చాలామంది ఇష్టపడవచ్చు. ఎందుకంటే ఇప్పుడున్న బడి ఆనంద భరితంగానూ ఉత్సాహంగానూ లేదు. పిల్లలకు బడి ఒక అవసరం మాత్రమే. ఆ అవసరం వేరే మార్గంలో తీరుతున్నప్పుడు బడి ఎందుకనే ప్రశ్న ఉదయస్తుంది.


ఇప్పటి బడిలో ఆటస్థలం లేదు. ఉన్నా ఆడించరు. గ్రంథాలయం లేదు. ఉన్నా పుస్తకాలు చదవనీయరు. బడిలో పచ్చగా నాలుగు చెట్లు ఉండవు. మరుగుదొడ్లు ఉండవు. ఉన్నా వాటి నిర్వహణ కంపుకొడుతూ ఉంటుంది. ప్రయోగశాల ఉండదు. విజ్ఞాన యాత్రలు, విహార యాత్రలు ఉండవు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవు. కనీసం డ్రాయింగ్ క్రాఫ్ట్ వంటివి కూడా ఉండవు.

బోధనలో చర్చలుండవు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం వుండదు. పిల్లల మధ్య ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండవు. బడి నిర్వహణలో తల్లిదండ్రుల పాత్ర వుండదు.

బండెడు పుస్తకాల మోత, హోమ్ వర్కులు బట్టీ పట్టడాలు, పరీక్షలు, మార్కులు, ర్యాంకులు, తిట్లు, శాపనార్థాలు - అవమానాలు, భయాలు బడికి పోకపోతే ఈ బాధలన్నీ తప్పిపోతాయి. ముఖ్యంగా ఉదయం తయారై సమయానికి బడికి చేరడానికి పడే కష్టాలు ఉండవు.

బడి ఇలా మారడానికీ, పిల్లల ఇక్కట్లకు ఉపాధ్యాయులు కారణం కాకపోవచ్చు. ప్రభుత్వమే ఈ వ్యవస్థ ఇలా కావడానికి కారణం కావచ్చు. ఇది మొత్తం వ్యవస్థ లోపంగావచ్చు. కాని మనం ప్రేక్షకులంగా మారిపోయాం గదా! ఇంగ్లీషు మీడియం ప్రైవేటు స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లు వస్తూ ఉంటే, ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తూ ఉంటే చూస్తూనే ఉన్నాంగదా!

ఏ వ్యవస్థ అయినా అది చేయాల్సిన పని చేయకపోతే దానికి ప్రత్యామ్నాయాలను ప్రజలు సృష్టించుకొంటారు. ప్రజల డిమాండ్‌ను బట్టి ప్రభుత్వమే ఆ పని చేస్తుంది. ఈ సందర్భంలో ప్రముఖ విద్యావేత్త, పిల్లల కోసం తన జీవితాన్ని అర్పించిన గిజూ బాయిగారు చెప్పిన మాటలు ఒక్కసారి గుర్తు చేసుకొందాం.



"ఉపాధ్యాయులంతా ఒక వర్గంగా సమీకృతంకావాలి. సమాజాన్ని సుసంపన్నంచేసే విద్య బాలలందరికీ అందించాలి. ఉపాధ్యాయులంతా సామాజిక బానిసత్వంనుండి (కుల మతాలు తేడాలు, మూఢ నమ్మకాలు) రాజకీయ బానిసత్వం నుండి విముక్తులై ఇతరులను కూడా (ప్రజలను) విముక్తులను చేయాలి.

అధ్యయనం, అధ్యాపనం ఉపాధ్యాయుల ఊపిరిగా ఉండాలి. చెట్టకిందనైనా బోధించవచ్చు గాని బానిసత్వాన్ని అంగీకరించ కూడదు.

ఉపాధ్యాయుడు, విద్యాలయం ఎల్లప్పుడు స్వతంత్రంగా ఉండాలి. సమాజానికీ ప్రభుత్వానికీ వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉంటే అందుకు సిద్ధపడాలి"

గిజూబాయి గారి మాటలు మనసులో పెట్టుకొందాం. ☯

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు



పి.బాబురెడ్డి
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

**విద్యా సంవత్సరం ప్రారంభంపై చర్చించాలి**

యుటియఫ్ నిర్వహించిన సర్వే పరిశీలించి రాబోవు విద్యా సంవత్సరం పై విద్యావేత్తలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చించి విద్యారంగ అభివృద్ధికి తగుచర్యలు తీసు కోవాలని విద్యాశాఖమంత్రికి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి, కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**అన్ని మేనేజమెంట్లలో జూనియర్ కాలేజీలు ప్రారంభించాలి**

అన్ని యాజమాన్యాలలో, ప్రతి మండలంలో 500 రోల్ దాటిన పాఠశాలల్లో, ఐటిడిఏ ప్రాంతాలలో 300రోల్ దాటిన పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ ప్రారంభించాలని విద్యాశాఖ మంత్రికి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి, పాఠశాల కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**కరోనా వైద్యాన్ని ఇహెచ్ఎస్ పథకంలో చేర్చాలి**

కరోనా వైద్యాన్ని ఇహెచ్ఎస్ పథకంలో చేర్చాలని ఉపముఖ్య మంత్రికి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఇఓకి ప్రాతినిధ్యం చేయడమైనది.

**సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి**

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయుల సిఫార్స్ బదిలీలు రద్దు చేయాలని పాఠశాల విద్యా కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**కరస్పాండెంట్ షిప్‌ను రద్దు చేయాలి**

విద్యాశాఖ ఎంక్వైరీలకు సహకరించకుండా, విద్యాశాఖ ఉత్తర్వులను ధిక్కరించి ఉపాధ్యాయినికి అన్యాయం చేసిన పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరం నందలి వివేకానంద ఎయిడెడ్ హిందూ ఎలిమెంటరీ పాఠశాల కరస్పాండెంట్ యొక్క కరస్పాండెంట్ షిప్ రద్దు చేయాలని కోరుతూ పాఠశాల విద్య, రీజినల్ జాయింట్ డైరెక్టర్, కాకినాడ వారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

**జిఓ 3ను పునరుద్ధరించాలి**

గిరిజన ప్రాంత ఉద్యోగాలకు సంబంధించిన జిఓ 3ను పునరుద్ధరణకై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రివ్యూ పిటీషన్ వేయాలని యుటియఫ్ రాష్ట్ర సంఘం పక్షాన ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణికి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**జిఓ 342ను అమలు చేయాలి**

1977 నుండి ఎస్‌టి, ఎస్‌సి ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రమోషన్ పోస్టుకు తగిన అర్హతలు పొందేందుకు డెప్యుటేషన్ సౌకర్యం వుంది. ఆ సౌకర్యాన్ని రద్దుచేస్తూ విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వుల వల్ల మొదటి తరానికి చెందిన ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారు.

కావున జిఓ342లోని ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణికి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పి.విశ్వరూప్, పాఠశాల విద్య, ఆర్థికశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

**నెగిటివ్ మార్కులు తొలగించాలి**

డిపార్ట్‌మెంట్ పరీక్షలలో నెగిటివ్ మార్కులు తొలగించాలని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

**పోస్టుల కేటాయింపులు**

రేషనలైజేషన్ సందర్భంగా పాఠశాలల బలోపేతానికి పోస్టుల కేటాయింపుపై పాఠశాల విద్య కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**బదిలీలకు ప్రతిపాదనలు**

గత మూడేళ్లుగా ఉపాధ్యాయులకు బదిలీలు లేనందున ఈ సంవత్సరం సెన్సెస్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడినందున పాఠశాలలు ప్రారంభించేలోగా సెలవుల్లోనే ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు జరపాలని అందుకు సంబంధించిన షెడ్యూలు విడుదల చేయాలని పాఠశాల విద్య కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఇ-ఎస్ఆర్ నమోదుకు సమయం పెంచాలి**

కరోనా విజృంభిస్తున్న నేటి పరిస్థితుల దృష్ట్యా ఉపాధ్యాయులకు ఇ-ఎస్ఆర్ నమోదు గడువు డిసెంబర్ వరకు పెంచాలని, ఇ-ఎస్ఆర్ అప్‌డేషన్ బాధ్యత డిడిఓలకు ఇవ్వాలని, సర్వర్ జిల్లాల వారీగా విభజించాలని, ఎస్ఆర్ అప్‌డేట్ కెపాసిటి 5 జిబికి పెంచాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, సిఎఫ్ఎంఎస్ ముఖ్యకార్య నిర్వహణాధికారికి రాష్ట్ర సంఘం పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఉపాధ్యాయ బదిలీల కటాఫ్ డేట్ జులై 31గా తీసుకోవాలి**

ఆగష్టులో బదిలీలు జరుగుతున్న నేపథ్యంలో బదిలీలకు కటాఫ్ డేట్‌గా 31.07.2020గా తీసుకోవాలని, ఆ తేదీ నాటికి రిటైరైన ఖాళీలు బదిలీలలో చూపించాలని విద్యాశాఖమంత్రికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి, పాఠశాల విద్య కమీషనర్‌కు రాష్ట్ర సంఘం పక్షాన ప్రాతినిధ్యం చేయడమైనది.

**మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూలు ప్రకటించాలి**

మున్సిపల్ శాఖలో ఉపాధ్యాయుల సిఫార్సు బదిలీలు నిలుపుదల చేసి, బదిలీల షెడ్యూలు ప్రకటించాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ◆

**విద్యారంగం**

సమాజ మార్పుకి, సమాజ పురోగమనానికి, సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వానికి కీలక భూమిక పోషించేది విద్య. భారతదేశంలో అందరికీ విద్య నేర్పడంలో అసమానత కొనసాగుతూనే ఉంది. ఈ విద్యారంగంలోఅసమానతలు సమాజంలో అన్ని రంగాలలో అసమానతలకు దారి తీస్తున్నాయి . 1951లో అక్షరాస్యత 18.3 శాతం. 2011 అక్షరాస్యత 74.04%. ఇంకా 25 శాతం మంది ప్రజలకు విద్య లేదు. స్త్రీల అక్షరాస్యత 65 శాతం మాత్రమే. అక్షరాస్యత 69%, STల అక్షరాస్యత 58.95 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో 5 నుంచి 15 సంవత్సరాల వయసు కలిగిన 60% మంది, 11-24 సంవత్సరాల వయసు కలిగిన వారు 39% బడి మధ్యలో మానివేస్తున్నారు. 2020 NEPలో రెండు కోట్ల మంది బాల బాలికలు బడి బైట ఉన్నారనిచెప్పింది. స్వతంత్ర భారతదేశంలో 1948లో రాధాకృష్ణ కమిషన్, 1956లో మొదలియార్ కమిషన్, 1966లో కొఠారి కమిషన్, 1986లో నూతన విద్యా విధానం, రామ్మూర్తి కమిషన్ ఇలాంటి రకరకాల కమిషన్లు వచ్చినా 1966లో వచ్చిన కొఠారి కమిషన్ భారత దేశంలో అందరికీ విద్య అందించాలి అంటే కామన్ స్కూల్ సిస్టంఉండాలి అని చెప్పినది. ఇంతవరకు దీనినిఅమలు చేయకపోగా ప్రస్తుత విద్యావిధానంలో కూడా ఆ ప్రస్తావన లేకపోవడం, విద్యా వ్యాపారాన్ని పెంచడానికి ప్రయత్నం చేయటం, భారతీయ విద్యలోకి విదేశీయులను ఆహ్వానించడం స్వతంత్ర భారతదేశం చేయాల్సిన పని కాదుఅనిపిస్తుంది. విద్యను వ్యాపారం చేసిన తర్వాత సామాజికంగా, ఆర్థికంగా అందరికీ విద్యసమానంగా అందాలి అనే నినాదం నినాదం గానే మిగిలి పోతుంది. రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా విద్యను రూపకల్పన చేసుకోవాల్సిన వెసులుబాటు లేకుండా, కేంద్రీకృత వ్యవస్థలను ప్రతిపాదించడం ఏ విధమైన ప్రజాస్వామ్యం. ఉపాధ్యాయు ల నియామకం, బదిలీలు, ప్రమోషన్లు పెర్ఫార్మన్స్ ఆధారంగా పెట్టటం భవిష్యత్ విద్యారంగానికి ఏ మాత్రం ఉపయోగపడుతుంది. ఇప్పటికే భారతదేశంలో విద్య ఖరీదు గామారిపోయింది. ఆరో తరగతి తర్వాత వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టడం ద్వారా డబ్బు లేని వారికి ఒకచదువు, డబ్బు ఉన్న వారికి మరో చదువు కల్పించడం అంటే, సామాజిక అంతరాలు తగ్గించడానికి ఉపయోగపడాల్సిన విద్య సామాజిక అంతరాలు పెంచడం భవిష్యత్ భారతం...ఎలా ఉండ బోతుంది? బ్రిటిష్ వారి కాలంలో మెకాలే విద్యా విధానం రూపంలో "రంగులో భారతీయులు ఆలోచనలలో బ్రిటిష్ వారిగా "ఉండాలని కోరుకుంది. ప్రస్తుత భారత దేశ విద్యా విధానంలో కూడా విదేశస్తులను పొగిడే, ఆధునికత లేని గతంలో జరిగిన భూత కల్పనలే సైన్సు అని నమ్మేవారిని తయారు చేస్తుందేమోనని భయం ఉంది. విద్యా అసమానతను తగ్గించాలి లక్ష్యంతో విధానం ఉంటేనే ప్రజా స్వామ్యానికి అర్థం ఉంటుంది.

**అరాచక పద్ధతులు**

భారతదేశంలో మతకల్లోలాలు వల్ల 25, 667 మంది, కులం వల్ల 1219మంది చనిపోయినట్లు అధికారిక లెక్కలు . దేశ విభజన, పంజాబ్ స్వర్ణ దేవాలయం,మూక దాడులు, మాంసాన్ని కోసారని,అమ్మారని చంపివేయ పడ్డవారు అదనం. ఇప్పటికీ అంటరానితనం కొనసాగుతుంది ఎస్సీ ,ఎస్ టి మైనార్టీ ,మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు, అవమానాలు జరుగుతూనే ఉన్నాయి . అంటరానితనం పాటించడం నేరం అని చట్టం చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదు. మూఢనమ్మకాలతో బాణామతి, చేతబడి చేశారని చంపివేయబడ్డ వారు, లెక్కలోకి రాని వారు ఎంతోమంది శాస్త్రీయ దృక్పధాన్ని పెంచడం ,శాస్త్రీయ సమాజాన్ని స్థాపించడం లక్ష్యం అని రాజ్యాంగంలో వ్రాసుకున్నాము. కానీ శాస్త్రీయ పరిశోధనకు జిడిపిలో 2%నిధులు కేటాయించాలి . కానీ వాస్తవానికి 0. 2 %కూడా కేటాయించడం లేదు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలందరికీ వినియోగంలోకి తెచ్చే ఇస్రో లాంటి సంస్థల్ని ప్రైవేటు వారికి అప్పగించ బోతున్నారు . ప్రశ్నించారని, మూఢనమ్మకాలను నిషేధించాలని కోరారని, వాస్తవ చరిత్ర రాశారని కల్బుర్గి ,డబోల్కర్, గోవిందపన్సార్ ఇలాంటివారిని చంపేశారు . రాజ్య వ్యవహారాలలో మత జోక్యం ఉండ కూడదని రాజ్యాంగం చెబుతుంది. కానీ దీనిని పాలకులే అతిక్రమిస్తే మనం ఎవరికి చెప్పుకోవాలి . ఎలా శాస్త్రీయ సమాజాన్ని స్థాపించడం.

**ఇలా చేస్తే ....**

దేశంలో ఉన్న యువశక్తిని శాస్త్రీయ పరిశోధన వైపు ప్రోత్సహిస్తే, నూతన వ్యవసాయ పద్ధతులు ద్వారా మన దేశ అవసరాలను తీర్చగలిగే ఉత్పత్తులు తయారు చేసేలా వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తే ,ప్రభుత్వ రంగంలోనేపరిశ్రమలు స్థాపిస్తే, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ఇస్తే, ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తే స్వాతంత్రానికి అర్థం ఉంటుంది . మన దేశవనరులు గాలి ,నీరు ,భూమి ,పరిశ్రమలు ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రజలందరికీ చెందే విధంగా ఉంటే, భారత రాజ్యాంగ లక్షణాలు ప్రజాస్వామ్యం, లౌకిక విధానం ,సోషలిజం సాధించడం , భారత స్వాతంత్ర్యాన్ని మరింత పరిపుష్టం చేసుకోవడం అసాధ్యం కాదు కదా...

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : చైల్డ్‌కేర్ లీవు 6 స్పెల్‌కి తగ్గకుండా వాడుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నట్లు సోషల్ మీడియాలో వస్తున్నది. వాస్తవమా?

**– జి.సోమన్న, శ్రీకాకుళం**

**జవాబు : వాస్తవం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు జిఓ నం.132 ఆర్థిక తేదీ.06.07.2016 ప్రకారం 3 స్పెల్‌కి తగ్గకుండా మాత్రమే వాడుకోవాలి. 6 స్పెల్ తగ్గకుండా వాడుకోవాలనే ఉత్తర్వులు ఏవీ లేవు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి తిరిగి విధులలోకి తీసుకున్నారు. అతని సస్పెన్షన్ కాలానికి అర్హతగల సెలవు మంజూరు చేశారు. అంటే ఏ సెలవు చేయ వలసి వుంటుంది.?

**– కె.రాజు, సిహెచ్ పురం**

**జవాబు : అర్హతగల సెలవు అంటే అర్ధజీతపు సెలవు లేదా సంపాదిత సెలవు లేదా జీత నష్టపు సెలవు మంజూరు చేయవలసి వుంటుంది.**

**ప్రశ్న** : మున్సిపల్ ఉపాధ్యాయులకు పాస్‌పోర్టు కొరకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఎవరు ఇస్తారు.?

**– బి.రాజేంద్రప్రసాద్, రాజమండ్రి**

**జవాబు : మున్సిపల్ డిపార్ట్‌మెంట్ మెమో నం.2159/డి1/2015, తేదీ.28.03.2016 ప్రకారం మున్సిపల్ టీచర్లకు పాస్‌పోర్టు కొరకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం మున్సిపల్ కమీషనర్లకు దఖలు చేయబడింది.**

**ప్రశ్న** : సస్పెన్షన్ కాలమునకు మంజూరు చేయబడిన ఇఓఎల్ కాలాన్ని ఇంక్రిమెంట్లకు పరిగణిస్తారని అంటున్నారు. వాస్తవమేనా?

**– జి.వి.ఎల్.మూర్తి, కాకినాడ**

**జవాబు : ఆర్థికశాఖ ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.307; తేది. 03.12.2012 ప్రకారం అన్ని సెలవులు పోగా మిగిలిన కాలానికి మంజూరు చేయబడిన ఇఓఎల్ కాలాన్ని నోషనల్‌గా ఇంక్రిమెంట్లు మంజూరుకు, పెన్షన్‌కు లెక్కిస్తారు.**

**ప్రశ్న** : ప్రకాశం జిల్లాలో పెన్షన్ తీసుకుంటున్న ఒక పెన్షనర్ తూర్పుగోదావరి జిల్లాకు పెన్షన్ మార్చుకోవాలని అనుకుంటున్నారు. తిరిగి ఏజి కార్యాలయానికి ప్రపోజల్ పంపుకోవాలా?

**– మహబూబ్ జిలాని, ఒంగోలు**

**జవాబు : అవసరం లేదు. పెన్షన్ పొందుతున్న బ్యాంకు నుండి నోడ్యూస్ సర్టిఫికెట్ తీసుకొని, పెన్షన్ పొందుతున్న సబ్ ట్రెజరీ ద్వారా జిల్లా ట్రెజరీకి పిపిఓ జతపరుస్తు దరఖాస్తు చేసుకుంటే, ప్రకాశం జిల్లా డిటిఓ పెన్షన్‌ను తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేస్తారు.**

**ప్రశ్న** : నాకు ఇంటర్ మీడియేట్‌లో రెండవ భాషగా సంస్కృతం ఉంది. డిగ్రీలో రెండవ భాషగా తెలుగు చదివాను. నేను డిపార్ట్‌మెంట్ పరీక్షలలో తెలుగు లాంగ్వేజ్ టెస్ట్ వ్రాయాలా?

**– బి.శ్రీవాణి, నెల్లూరు**

**జవాబు : అవసరం లేదు. సర్వీస్‌రూల్స్ ఉత్తర్వులలో ఈ విధంగా ఉంది గమనించండి.**

Where a test is prescribed of a language of higher standard a person shall be exempted from passing the test if he/she has passed the language as a sujbect in intermedicate examination or its equivalent or higher degree.

**ప్రశ్న** : నాకు ఏపిజిఎల్ఐకి సంబంధించి 4 బాండ్లు ఉన్నవి. 3 బాండ్లలలో మెచ్యూరిటీ తేదీ అయిపోయింది. ఒక బాండ్‌కు ఇంకా సమయం వుంది. అన్ని బాండ్లు ఒకేసారి పంపుకోవాలా? మినహాయింపు ఏ విధంగా చేయాలి.

**– ఎస్.కేశవరావు, చిత్తూరు**

**జవాబు : అన్ని బాండ్లు ఒకేసారి పంపవలసిన అవసరం లేదు. మెచ్యూరిటీ తేదీ అయిన 3 బాండ్లు ప్రస్తుతం పంపు కోవచ్చు. 4వ బాండు ఆ బాండ్ మెచ్యూరిటీ అయిన తర్వాత పంపుకోవచ్చు. జీతములో కూడా 4వ బాండుకు సంబంధించిన ప్రీమియం మినహాయింపు చేస్తే సరిపోతుంది.**

## సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"**కు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**తరగతుల విభజన :** **(6వ పేజీ తరువాయి)**

నూతన విద్యా విధానం మూడేళ్ళ శిశు విద్యతో 1,2 తరగతుల్ని కలిపి 5 యేళ్ళు ఒక యూనిట్‌గా, 3,4,5 తరగతులు; 6,7,8 తరగతులు; 9-12 తరగతులు ఒక్కో యూనిట్‌గా వర్గీకరించింది. దీనివల్ల పెద్దగా వచ్చే మార్పు ఏమీ వుండదు. అలాగే శిశు విద్య మన ప్రాథమిక పాఠశాలల్లో వుండదు. 1-5 తరగతులు ప్రాథమిక పాఠశాలల్లో వుంటాయి. ఇక 6,7,8 తరగతుల్ని మనం ప్రాథమి కోన్నత విద్యగా పరిగణిస్తూనే వున్నాం. 9-12 తరగతుల్ని ఒక యూనిట్‌గా లెక్కించినా ఈ నాలుగు తరగతుల్లో 10వరకు ఒకటి, 11,12 తరగతులు ఒకటి అన్న విభజన వుండనే వుంటుంది. 9-12 తరగతుల పాఠశాలలుగా అన్నీ మారి తీరాలన్న నిబంధనేమీ లేదు. అన్ని ఉన్నత పాఠశాలల్లో 11,12 తరగతులేమీ వుండవు. ఈ స్పష్టత మనకుండాలి. దేశమంతా 11,12 తరగతులు హైయర్ సెకండరీ పేర ఉన్నత పాఠశాలల్లో వున్నాయి. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు మాత్రమే గాదు మన మోడల్ హైస్కూళ్ళు, కస్తూర్బా విద్యాలయాలు కూడా ఇదే పద్ధతిని పాటిస్తున్నాయి. మన రాష్ట్రమే దీనికి మినహాయింపు. జూనియర్ కళాశాలల వ్యవస్థ కనుమరుగవుతుందా అనేదే ప్రశ్న. అలా జరిగితే ఆకాశమేమీ బద్ధలుగాదు. ఇప్పుడున్న జూనియర్ లెక్చరర్లకు ఇదే స్థాయిని, ప్రమోషన్ అవకాశాల్ని కల్పించి, తదుపరి రిక్రూట్‌మెంట్లు నిలిపేసి హైస్కూళ్ళలోకి 11,12 తరగతులుగా ఇంటర్మీడియేట్‌ను తీసుకొని రావచ్చు. రావాలికూడా. కార్పొరేట్లు దీనికి అడ్డుపడకుండా వుంటాయా అనేదే ప్రశ్న.

కానీ ఈ విధానంలోని అసలు విషయం ఒక రకంగా 8వ తరగతిని టెర్మినల్ కోర్సుగా మార్చడం, 9వ తరగతి నుంచి ఐచ్ఛికాంశాల్ని ప్రవేశపెట్టడం, వృత్తి విద్యల్ని తప్పనిసరి చెయ్యడం. ఇక 8,9 తరగతుల మధ్య స్పష్టమైన విభజన వుంటుంది. బహుశా టీచర్ల అర్హతల్లో, క్యాడర్‌ల్లో కూడా మార్పు అవసరమవుతుంది. ఎనిమిదవ తరగతి వరకు సాధారణ విద్య అనే నిర్వచనం వల్ల కనీసం 10వ తరగతి వరకు ఒక కనీస ప్రమాణం అన్న ప్రస్తుత నిర్వచనం మారిపోతుంది. పేద పిల్లలు ఇక్కడితో ముగించేయవచ్చు. ఇది పెద్ద నష్టదాయకం. అయితే ఈ విధాన పత్రం 18 యేళ్ళదాకా విద్యను తప్పనిసరి అంటుంది. దీని కోసం విద్యాహక్కు చట్టాన్ని సవరిస్తారేమో చూడాలి. తొమ్మిదవ తరగతి నుంచే ఐచ్ఛికాంశాల ఎంపిక, వృత్తి విద్యను తప్పనిసరి చెయ్యడం పేద విద్యార్థులకు కష్టాల్ని తెస్తాయి. కార్పొరేట్లు 9,10 తరగతుల్ని కూడా తమ కౌగిట్లోకి ఇముడ్చుకోవచ్చు. ఉన్నత పాఠశాలల్ని చాలా పెద్ద ఎత్తున ఆధునీకరిస్తే తప్ప ఈ మాటలన్నీ డొల్లగానే వుంటాయి. దీనికి కావలసింది పెద్దఎత్తున వనరులు, రాజకీయ సంకల్పం. కేంద్రీయ, నవోదయ విద్యాలయాల స్థాయిలో మన ఉన్నత పాఠశాలలుండాలని ఈ విధాన పత్రంలో మాట వరుసకైనా చెప్పకపోవడం గమనార్హం.

**(మిగిలినది వచ్చే సంచికలో)**

## బదిలీలపై యుటియఫ్ ప్రతిపాదనలు

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి క్రింది ప్రతిపాదనలను యుటియఫ్ పక్షాన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడమైనది.

1. 2020 జులై 31 కటాఫ్ డేట్‌గా పరిగణించాలి.
   – జులై 31వ తేదీకి రిటైర్‌మెంట్ ఖాళీ పోస్టులు కూడా భర్తీ చేయాలి.
2. రకరకాల కేటగిరీ పాయింట్స్‌వల్ల సీనియర్ టీచర్స్ నష్ట పోతున్నారు. కావున సర్వీసు సీనియార్టీ పాయింట్లు సంవత్సరమునకు 1 పాయింట్ వంతున కేటాయించి సీనియార్టీకి న్యాయం చేయాలి.
3. అంతర్ జిల్లా బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.
   – చాలాకాలంగా ఇతర జిల్లాల్లో ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులకు, స్వంత ప్రాంతాలకు దూరంగా ఉన్న వారు బదిలీలకోసం ఎదురు చూస్తున్నారు.
   గతంలో స్పౌజ్, మ్యూచువల్స్ ఉన్నవారికి మాత్రమే అవకాశం ఇచ్చారు. ఇతరులు చాలామంది వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు దూరంగా ఉన్నారు. వారిలో వికలాంగులైన ఉపాధ్యాయులు కూడ ఉన్నారు. వారి స్వంత జిల్లాకు బదిలీకి అవకాశం లేదు. ప్రస్తుతం అన్ని జిల్లాల్లో ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. కావున వారందరికి అవకాశం ఇవ్వాలి.
4. పిహెచ్‌సి ఉపాధ్యాయులకు గతంలో 70% పరిగణలోకి తీసుకున్నారు. గత బదిలీలలో 40% కూడా అనుమతించారు. అధిక శాతం అంగవైకల్యం కల్గిన వారికి న్యాయం జరిగేలా పాయింట్లు కేటాయించాలి.
5. గత విద్యా సంవత్సరంలో ప్రమోషన్ పొందిన వారి పోస్టులను ఖాళీలుగా చూపించాలి.
6. ప్రభుత్వ జిల్లా పరిషత్ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సొంత యాజమాన్యంలోకి (Mother Department) వెళ్లేందుకు బదిలీల్లో అవకాశం ఇవ్వాలి.
7. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో ఉన్నందున వారికి మ్యానవల్ కౌన్సిలింగ్ జరిపేందుకు అవకాశం ఇవ్వాలి. లేని పక్షంలో ఎంసెట్ కౌన్సిలింగ్ పద్ధతిలో జిల్లాల్లో వివిధ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి.

## చందాదారులకు గమనిక

కరోనా విపత్తు కారణంగా 2020 ఏప్రిల్-మే నెలల ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రచురించలేకపోయినందున ప్రస్తుత చందా దారులకు చందా ముగింపు గడువు రెండు నెలల పాటు పొడిగిస్తున్నామని తెలియజేయుచున్నాము.

– సంపాదక వర్గం

కోవిడ్-19 విపత్తు నేపథ్యంలో...

# పాఠశాల సర్వే రిపోర్టు

8-15 జులై 2020

కోవిడ్ 19 విపత్తు వల్ల విద్యారంగం రూపురేఖలు మారి పోతున్నాయి. దేశంలో కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో విద్యా సంవత్సరం ఎలా ఉండాలి అనే చర్చ అంతటా నడుస్తోంది. ఇప్పటికే ఇటలీ, దక్షిణ కొరియాలు ఆన్‌లైన్ క్లాసుల బోధనతో, వియత్నాంలో రెండు రోజులకొకసారి తరగతుల నిర్వహణ, హాంకాంగ్ ఒంటిపూట బడులతో, డెన్మార్క్‌లో పూర్తిస్థాయి తరగతులతో విద్యాసంవత్సరం ప్రారంభించాయి.

మన దేశంలో కేరళ రాష్ట్రం ఆన్‌లైన్ తరగతుల బోధన ప్రారంభించింది. ఎం.హెచ్.ఆర్.డి. డిజిటల్ తరగతులకు గైడ్‌లైన్స్ విడుదల చేసింది. కార్పొరేట్ పాఠశాలలు కూడా ఆన్‌లైన్ బోధన ప్రారంభించాయి.

మన రాష్ట్రంలో విద్యా శాఖ డి.డి. సప్తగిరి ఛానల్ ద్వారా బ్రిడ్జి కోర్సులు, పాఠ్యాంశాల బోధన ప్రారంభించింది. తరగతి బోధనకు ఆన్‌లైన్ బోధన ప్రత్యామ్నాయం కాలేదని యుటిఎఫ్ అభిప్రాయం.ఇదే పరిస్థితి కొనసాగితే కరోనా అనంతరం ప్రభుత్వ పాఠశాలల పెద్ద ఎత్తున దెబ్బతింటాయని, విద్యార్థుల మధ్య తీవ్ర అంతరాలు పెరుగుతాయని యునెస్కో ప్రకటించింది. పాఠశాలలకు దూరమైన పిల్లలు ఇతర పిల్లలతో కలిసి పరస్పర భావాలను పంచుకోవడానికి దూరమై తీవ్ర ఒత్తిడికి లోనవుతారు. బాల్య వివాహాలు, గృహ హింస మరియు బాలకార్మిక వ్యవస్థ పెరుగుతుంది. ఈ ప్రతికూల అంశాల ప్రభావం అట్టడుగు వర్గాల పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది సమాజానికి ప్రమాదకరం.

ఈ నేపథ్యంలో సామాజిక బాధ్యతగా ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాబోయే విద్యా సంవత్సరం ఎలా ఉండాలి? విద్యార్థులకు నష్టం కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ఎలాంటి బోధనా విధానాలు చేపట్టాలి? అనే అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేపట్టింది.

**సర్వే:**

ఈ సర్వే జులై 8 నుండి 15వ తేదీవరకు జరిగింది. 13 జిల్లాల్లో 603 మండలాలు, పట్టణాల్లో 4253 గ్రామాలకు, వార్డులకు చెందిన 26869 కుటుంబాల్లో తల్లిదండ్రులను, 44644 మంది విద్యార్థులను కలిసి ముఖాముఖి చర్చించి వారి అభిప్రాయాలు సేకరించాము. 7065 మంది యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఈ సర్వేలో పాల్గొన్నారు.

సర్వేలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతోపాటు ప్రైవేటు, కార్పొరేట్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా కలిసి వారి అభిప్రాయాలను సేకరించాము. సర్వే మొత్తం ఉపాధ్యాయులతో మాత్రమే చేయబడింది. తాము పనిచేసే గ్రామీణ ప్రాంతంలోని పేద వర్గాల ప్రజలతో పాటు అన్ని రకాల వృత్తిదారులు, ఉద్యోగులు, ధనిక, పేద వర్గాలు తేడా లేకుండా అందరి అభిప్రాయాలు సేకరించాము. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలతోపాటు పట్టణాలు, నగరాల్లో కూడా ఈ సర్వే నిర్వహించబడింది.

◊ **వెల్లడైన వాస్తవాలు ....**

**పాఠశాలలు మూతబడిన నేపథ్యంలో ఆన్‌లైన్ విద్య తప్పదు అంటున్నారు. కానీ వాస్తవాలు పరిశీలిస్తే ...**

- ట్యాబ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్స్ సౌకర్యాలు ఉన్నవారు 3.5 శాతం మాత్రమే.
- 96.5% మందికి ఎలాంటి సౌకర్యాలు లేవు.
- స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు 41.5 శాతం ఉన్నారు.
- ఏజెన్సీ ప్రాంతంలో అయితే 62 శాతం ఉన్నారు.
- స్మార్ట్‌ఫోన్ ఉన్నా పిల్లలకు ఇచ్చే వెసులుబాటు ఉన్నది 28.7 శాతం మందికి మాత్రమే.
- 71.3%మంది పిల్లలకు ఇవ్వలేమని తెలిపారు.
- ఫోన్ ఉన్న వారిలో మొబైల్ డేటా సరిపడ ఉన్నది 18.4 శాతం మందికి మాత్రమే.
- అసలు డేటా లేనివారు 50.8 శాతం ఉన్నారు.
- ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నవారు 7.4 శాతం మాత్రమే.
- 92.6 శాతం మందికి ఇంటర్నెట్ అందుబాటులో లేదు.
- ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్ పాఠాలు విద్యార్థులకు ఎలా అందుతాయి.

◊ **టీవీ ఛానల్‌లో పాఠాలు...**

- ఇంట్లో టీవీ సౌకర్యం ఉన్న వారు 87.8%.
- ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే 70 శాతం మాత్రమే వుంది.
- సప్తగిరి ఛానల్‌లో పాఠాలు చూస్తున్నవారు 62.4 శాతం.
- ఏజెన్సీ ప్రాంతంలో 49 శాతం మేత్రమే.
- చూడనివారు 26.4 శాతం, ఏజెన్సీలో 28 శాతం మాత్రమే.
- టీవీ పాఠాలు అర్థమయ్యే వారి శాతం 44.9గా ఉంది.
- 21.9 శాతం మంది అర్థం కావడం లేదని తెలిపారు.
- ఆన్‌లైన్, టీవీలో పాఠాలు చూసేవారికి సందేహాలు తీర్చేవారు ఎవరైనా అందుబాటులో ఉన్నారా అంటే కేవలం 37.3 శాతం మందికి అవకాశం ఉంది.
- 62.7 శాతం మందికి ఎవరూ అందుబాటులో లేని పరిస్థితి.
- 57.8 శాతం పాఠశాలల్లో టీవీలు లేవు. ఏజెన్సీలో అయితే 70% పాఠశాలల్లో లేవు.

- ఆన్‌లైన్ పాఠాలు వినేందుకు కావాల్సిన ఇంటర్నెట్ సౌకర్యం 72.2% పాఠశాలలో లేదు.
- నేటి పరిస్థితుల్లో తప్పనిసరై ఆన్‌లైన్ పాఠాలు చెప్పినా వినే అవకాశం, సౌకర్యాలు అందుబాటులో లేవని స్పష్టం అవుతోంది.

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులను 6167 మందిని కలిశాము. వారిలో ఆన్‌లైన్ తరగతులు 42 శాతం మందికి ప్రారంభించారు. 48 శాతం మందికి ప్రారంభించలేదని తెలిపారు.

ఆన్‌లైన్ తరగతులు ఉపయోగకరం అని 6.5 శాతం తల్లిదండ్రులు తెలుపగా,

23 శాతం మంది ఉపయోగం లేదని, 58.5 శాతం పాక్షికంగా ఉపయోగమని తెలిపారు.

ఆన్‌లైన్ పాఠాలు అర్థం కావడం లేదని 23 శాతం మంది పిల్లలు తెలుపగా 55 శాతం కొంతమేరకు అర్థమవుతున్నాయని, 7 శాతం మంది మాత్రమే అర్థం అవుతున్నట్లు తెలియజేశారు.

**◊ తల్లిదండ్రుల అభిప్రాయాలు .....**

- పిల్లలు పాఠశాలలకు దూరం అవుతున్నారనే ఆందోళనలో తల్లిదండ్రులు ఉన్నారు.
- విద్యాబోధన ఆఫ్‌లైన్‌లో ఉండాలని 90.4 శాతం మంది ముక్త కంఠంతో చెప్పగా, కేవలం 9.6 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్ అయినా పర్వాలేదన్నారు.
- టీవీ పాఠాలు సరిపోతాయా అంటే 7.7 శాతం మంది మాత్రమే అంగీకరించారు.
- 92.3 శాతం మంది తల్లిదండ్రులు టీవీ పాఠాలు సరిపోవు అని తేల్చిచెప్పారు.

**◊ పాఠశాలలు ప్రారంభం గురించి....**

- కరోనా ప్రభావం తక్కువగా వుండి అవకాశం ఉన్న చోట అయినా పాఠశాలలను ప్రారంభించాలని 73.1 శాతం మంది కోరారు.
- 26.9 శాతం మంది ఈ పరిస్థితుల్లో ప్రమాదం అని తెలిపారు.
- ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుని పాఠశాలలు ప్రారంభిస్తే పిల్లల్ని పంపుతామని 50.1 శాతం మంది తెలిపారు.
- 29.6 శాతం మంది నేటి పరిస్థితి భయంగా ఉంది. పిల్లల్ని పంపలేమని అన్నారు.
- ఆన్‌లైన్, టీవీ పాఠాలు ప్రయోజనకరం కాదని, ఉపాధ్యాయుల బోధన మేలని 96.8మంది స్పష్టం చేశారు. బోధనలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు.
- భౌతిక దూరం పాటించేలా తరగతి గదులు ఉన్న పాఠశాలలు 47.9 శాతం మాత్రమే ఉన్నాయి.
- గ్రామాల్లో వైద్య సౌకర్యం ఉన్నది 59.5% ప్రాంతాల్లో మాత్రమే అని తల్లిదండ్రులు తెలిపారు.

**◊ ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రుల డిమాండ్స్**

- పిల్లల చదువుల పట్ల ఆందోళనతో ఉన్న తల్లిదండ్రులు అవకాశం ఉన్న ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలతో పాఠశాలలను ప్రారంభించాలని కోరుతున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వమే చేపట్టాలి.
- ఆన్‌లైన్ పాఠాలు వల్ల ప్రయోజనం లేదని, తప్పని పరిస్థితుల్లో తాత్కాలికంగా మాత్రమే ఆన్‌లైన్ పాఠాలు బోధిస్తూ ఆఫ్‌లైన్ బోధనకు తగిన చర్యలు చేపట్టాలి.
- ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇదే అభిప్రాయాన్ని తెలిపారు.
- ఆన్‌లైన్ బోధనకు కావలసిన సౌకర్యాలు విద్యార్థులకు లేవు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలి.

**◊ ప్రభుత్వ చేపట్టాల్సిన చర్యలు ...**

- విద్యా సంవత్సరం '0' సంవత్సరంగా మార్చరాదు.
- ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా వైరస్ తీవ్రతను బట్టి ప్రాంతాలను విభజించాలి.
  కంటోన్మెంట్ జోన్‌లో పాఠశాలలు
  వైరస్ తీవ్రత తక్కువగా వున్న ప్రాంతాల్లో పాఠశాలలు
  వైరస్ ప్రభావం లేని ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలు
- వైరస్ ప్రభావం లేని ప్రాంతాలు సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలి.
- పని దినాలు, సిలబస్ తగ్గించాలి.
- వైరస్ తీవ్రత ఎక్కువగా పాఠశాలలు తాత్కాలికంగా టీవీ ఛానల్ ద్వారా బోధన కొనసాగించాలి.
- ప్రాథమిక పాఠశాలలు షిఫ్ట్ పద్ధతిలో నడపాలి.
- ఉన్నత పాఠశాలలు విద్యార్థుల సంఖ్య, గదుల వసతి దృష్టిలో వుంచుకొని షిఫ్ట్ లేదా రోజుకు కొన్ని తరగతులు నిర్వహించేలా అనుమతించాలి.
- స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల నిర్వహణలో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఎస్ఎంసి మరియు ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలి.
- పాఠశాలలు ప్రారంభించిన ప్రాంతాల్లో ప్రభుత్వమే బాధ్యతగా స్థానిక యంత్రాంగం సహకారంతో పాఠశాల ఆవరణం ప్రతిరోజు శానిటైజ్ చేయించాలి.
- విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మాస్కులు, శానిటైజర్స్ అందుబాటులో ఉంచాలి.
- మినరల్ వాటర్ వసతి కల్పించాలి.
- టాయిలెట్స్ సంఖ్య పెంచి సౌకర్యవంతంగా ఉండేలా నిర్వహించాలి.
- దూరప్రాంత విద్యార్థులకు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

- హాస్టల్ విద్యార్థులకు భౌతిక దూరం పాటించేలా గదుల సంఖ్య పెంచాలి. అందుకోసం అవసరమైతే ఇతర భవనాలు అద్దెకు తీసుకోవాలి. లేదా ప్రభుత్వ భవనాలు ఉపయోగించుకోవాలి.
- కోవిడ్ ప్రభావం తగ్గేవరకు బియ్యం, గుడ్లు, చిక్కీలు విద్యార్థుల ఇళ్లకు సరఫరా చేయాలి.
- ప్రతి పాఠశాల వద్ద ఆరోగ్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలి.

◈ **ఆన్‌లైన్ పాఠాల కోసం .....**

- తప్పనిసరి పరిస్థితుల్లో ఆన్‌లైన్ బోధనకంటే టీ.వీ. ఛానల్ ద్వారా బోధన కొంతమేలు.
- సప్తగిరి ఛానల్ చాలదు. ప్రభుత్వమే ఒక ఛానల్‌ను పూర్తిగా విద్యార్థుల కోసమే నిర్వహించాలి.
- తరగతి స్థాయిని బట్టి బోధనా సమయాన్ని కేటాయించవచ్చు. ఉదాహరణ : ఉదయం 10వ తరగతికి తర్వాత చిన్న పిల్లలకు వారికి అనుకూలమైన సమయంలో
- ఆన్‌లైన్ పాఠాలు వినే సౌకర్యాలు ఎక్కువమందికి లేవు.
- కావున ఉన్నత పాఠశాలల విద్యార్థులకి ట్యాబ్‌లు అందించాలి.
- ట్యాబ్‌లో పాఠాలు డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలి. కాన్సెప్ట్‌కు సంబంధించిన వీడియోలు, వర్క్‌కార్డులు అప్‌లోడ్ చేసి ఇవ్వాలి.
- టీ.వీ.లో పాఠాలు డౌన్‌లోడ్ చేసి యూట్యూబ్‌లో ఉంచాలి. విద్యార్థులు మరలా మరలా వినే అవకాశం ఉంటుంది.
- పట్టణ ప్రాంతాల్లో యాప్‌ల ద్వారా బోధన చేపట్టేందుకు చర్యలు తీసుకోవచ్చు.
- అన్ని పాఠశాలలకు, గ్రామ పంచాయితీలకు టీ.వీ., కంప్యూటర్స్ వంటివి సరఫరా చేసి నెట్ సౌకర్యం కల్పించాలి.
- ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా అందరికీ నెట్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలి.
- మారుమూల గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో స్థానికంగా స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. టీ.వీ., ఇంటర్నెట్ సదుపాయం కల్పించి వాటి ద్వారా పాఠాలు విద్యార్థులు చూసే అవకాశం కల్పించాలి.
- టీ.వీ. పాఠాల బోధనలో మార్పులు రావాలి. అందుకోసం ప్రత్యేక శిక్షణ ఇచ్చి, విద్యార్థుల స్థాయికి తగినట్లుగా తయారు చేయాలి.

◈ **బోధనా మెటీరియల్ పంపిణీ**

- విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ షీట్స్ వెంటనే అందించాలి.
- కథలు, పాటలతో కూడిన పిల్లల సాహిత్య పుస్తకాలు అందించాలి.
- పాఠశాలల్లో ఉన్న లైబ్రరీ బుక్స్ మరియు ఇంకా కొత్తవి కొని విద్యార్థులకు పంపిణీ చేయాలి.

◈ **టీచర్లు ...**

- ఉపాధ్యాయుల అవసరం, సహకారం ఉండాలని 97% మంది తల్లిదండ్రుల అభిప్రాయం

టీచర్ల తోడ్పాటు లేకుండా ఏ ఫలితం సాధించలేము. చిన్న వయస్సు పిల్లలకు సెల్ఫ్ లెర్నింగ్ ఉండదు. తల్లిదండ్రులు చదువుకున్న వారైనా వారికి కూడా అకడమిక్ డైరెక్షన్ టీచర్ల ద్వారా ఉంటేనే ఫలితాలు సాధించవచ్చు.

- పిల్లలతో, తల్లిదండ్రులతో రెగ్యులర్‌గా సంబంధాలు కలిగి ఉండాలి.
- ఉపాధ్యాయులు ఒక్కొక్కరు కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకోవాలి.
- పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితులలో ఫోన్ ద్వారా, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా ఏదోక రూపంలో టచ్‌లో ఉండాలి.
- రూరల్ ప్రాంత పిల్లల గురించి మరిన్ని జాగ్రత్తలు తీసు కోవాలి. టీ.వీ. ఛానల్‌లో అయిన ఆన్‌లైన్ పాఠాలు అయిన విద్యార్థులు ఫాలో అయ్యేలా ఎప్పటికప్పుడు అవకాశాన్ని బట్టి ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా వారిని ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి.
- విద్యార్థుల అడ్మిషన్స్ తప్పనిసరిగా చేపట్టాలి. పై తరగతులకు ప్రమోట్ చేశాము అనే విషయం ఏ విధంగా అయినా విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలపాలి. పై తరగతులకు వెళ్లడమంటే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది.
- ముఖ్యంగా 1, 6 తరగతుల పిల్లలకు అడ్మిషన్స్ అవసరం.


◈ **అకడమిక్ పరంగా**

- రాబోయే విద్యా సంవత్సరం ప్రణాళిక ప్రభుత్వం వద్ద స్పష్టంగా ఉండాలి. విద్యావేత్తలు, మేధావులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చించి ప్రణాళిక తయారు చేయాలి.
- దానికి తగిన మెటీరియల్ ముందుగా తయారు చేసుకోవాలి.
- ప్రభుత్వం స్వంతంగా నిర్వహించేలా విద్యా బోధన కోసం మాత్రమే ప్రత్యేకంగా టీ.వీ. ఛానల్ ఉండాలి.
- తరగతి బోధనకు టీ.వీ.లో బోధనకు తేడా వుంటుంది. కావున విద్యార్థుల స్థాయికి తగినట్లుగా పాఠ్యాంశాల బోధన ఉండాలి. అందుకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి బోధనాంశాలు తయారు చేయాలి.
- జిల్లా స్థాయిలో సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌ను గుర్తించి వారి ద్వారా ఆయా జిల్లాలకు అవసరం అయిన మెటీరియల్ తయారు చేయించాలి.
- స్థానికంగా ఉన్న వనరులు, యంత్రాంగాన్ని, స్వచ్ఛంద సంస్థలను ఉపయోగించుకుని పాఠశాలల్లో కార్యక్రమాలు కొనసాగేలా చూడాలి.


# విద్యారంగంపై సర్వే నివేదిక

## సర్వే కాలం : 2020 జులై 8 నుండి జులై 15 వరకు

| | | |
|---|---|---|
| సర్వే చేసిన జిల్లాలు | : | 13 |
| మండలాలు / పట్టణాలు | : | 603 |
| గ్రామాలు / వార్డులు | : | 4253 |
| సర్వే కుటుంబాల సంఖ్య | : | 26869 |
| విద్యార్థులు | : | 44644 |
| సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు | : | 7065 |




మీ ఇంట్లో చదువుకుంటున్న పిల్లలు ఎందరున్నారు?





ఒక్కరు : 23.8%, ఇద్దరు : 64%, ముగ్గురు: 10.7%, నలుగురు : 1.2%, ఐదుగురు : 0.3%

చదువుతున్న పాఠశాల





ప్రభుత్వ : 38453 (86.2%)
ప్రైవేట్ : 6168 (13.8%)

మీకు ఎన్ని స్మార్ట్ ఫోన్స్ ఉన్నాయి?





లేవు : 18525(41.5%), ఒక్కటి : 22328 (50%), రెండు : 3481 (7.8%), మూడు : 240 (0.5%), నాలుగు : 45 (0.2%)

ఉంటే పిల్లలకు ఇచ్చే వెసులుబాటు ఉందా?





ఉంది : 12803 (28.7%), లేదు : 31817 (71.3%)

మీకు ఎన్ని స్మార్ట్ ఫోన్స్ ఉన్నాయి?





లేవు : 18525(41.5%)
ఒక్కటి : 22328 (50%)
రెండు : 3481 (7.8%)
మూడు : 240 (0.5%)
నాలుగు : 45 (0.2%)

మీకు కంప్యూటర్ / లాప్‌ట్యాప్ / ట్యాబ్ ఏదైనా అందుబాటులో ఉందా?





ఉంది : 1558 (3.5%)
లేదు : 43061 (96.5%)

మీ ఇంట్లో టీవీ ఉందా?




ఉంది : 39194 (87.8%)
లేదు : 5425 (12.2%)


సప్తగిరి ఛానల్ ద్వారా ప్రసారం అవుతున్న పాఠాలు చూస్తున్నారా?




చూస్తున్నాము : 27857 (62.4%)
చూడటం లేదు : 11777 (26.4%)
టీ.వీ. లేదు : 3227 (7.2%)
కనెక్షన్ లేదు : 1762 (3.9%)


---

ఆ పాఠాలు అర్థం అవుతున్నాయా?




అర్థమవుతున్నాయి : 20040 (44.9%)
అర్థం కావడం లేదు : 9755 (21.9%)
మా ఇంట్లో టీవీ లేదు : 2872 (6.4%)
చూడడం లేదు : 11956(26.8%)


పిల్లలకు సందేహాలు తీర్చగలవారు అందుబాటులో ఉన్నారా?




ఉన్నారు : 16644 (37.3%)
లేరు : 27975 (62.7%)


---

ఇతర పుస్తకాలు, పత్రికలు అందుబాటులో ఉన్నాయా?





ఉన్నాయి : 8012 (18%)
లేవు : 36607 (82%)

మీ పాఠశాలలో టి.వి.ఉందా? ఉంటే వినియోగంలో ఉందా?





వినియోగంలో ఉంది : 9738 (21.8%)
వినియోగంలో లేదు : 6818 (15.3%)
లేదు : 25786 (57.8%)
తెలియదు : 2280 (5.1%)

మీ పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఉందా?





| | | |
|---|---|---|
| ఉంది | : 9276 | (20.8%) |
| లేదు | : 32201 | (72.2%) |
| తెలియదు | : 3143 | (7%) |

మీ గ్రామ పంచాయతీలో ఇంటర్నెట్ సౌకర్యం ఉందా?





| | | |
|---|---|---|
| ఉంది | : 19365 | (43.4%) |
| లేదు | : 17630 | (39.5%) |
| తెలియదు | : 7626 | (17.1%) |

పాఠశాలకు ఎలా వెళ్తారు? (రవాణా సౌకర్యం)





| | | |
|---|---|---|
| నడక | : 33643 | (75.4%) |
| సైకిల్ | : 4394 | (9.8%) |
| ఆటో, వ్యాన్, బస్సు, ఇతరములు | : 6602 | (14.8%) |

పాఠశాలలో టాయిలెట్స్ & శానిటేషన్ సౌకర్యాలు ఉన్నాయా?





| | | |
|---|---|---|
| ఉన్నాయి | : 33974 | (76.1%) |
| ఉన్నాయి. కానీ నీటి సౌకర్యం లేదు | : 8482 | (19%) |
| లేవు | : 2164 | (4.8%) |

పాఠశాలలో తరగతి గదులు భౌతిక దూరం పాటించే విధంగా ఉన్నాయా?





| | | |
|---|---|---|
| ఉన్నాయి | : 21380 | (47.9%) |
| లేవు | : 23239 | (52.1%) |

గ్రామంలో వైద్య సౌకర్యం ఉందా?





| | | |
|---|---|---|
| ఉంది | : 26534 | (59.5%) |
| లేదు | : 18087 | (40.5%) |

టీచర్ల సహాయం అవసరమా?




అవరము : 43194 (96.8%)
లేదు : 1425 (3.2%)


మీ పిల్లలు ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలో చదువుతుంటే వారికి ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారా?
**(6167)**




అవును : 2615 (42%)
లేదు : 2939 (48%)


---

ప్రైవేట్ పాఠశాలలో ఆన్‌లైన్ తరగతులపై తల్లిదండ్రుల అభిప్రాయం?
**(6167)**




ఉపయోగకరం : 399 (6.5%)
పాక్షికంగా ఉపయోగకరం : 3606 (58.5%)
ఉపయోగకరం కాదు : 1440 (23%)


ప్రైవేట్ పాఠశాలలో ఆన్‌లైన్ పాఠాలపై పిల్లల అభిప్రాయం?




అర్థం అవుతున్నాయి : 419 (7%)
కొంతమేరకు అర్థం అవుతున్నాయి : 3410 (55%)
అర్థం కావడం లేదు : 1400 (23%)

---

అవాస ప్రాంతంలోని ప్రజా ప్రతినిధి అభిప్రాయం. మీ ప్రాంతంలో పాఠశాల ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయా?




ఉన్నాయి : 12331 (27.6%)
లేవు : 16428 (36.8%)
అందుబాటులో లేరు : 15860 (35.5%)

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్: **ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.?

**- సంపాదకవర్గం**

ఉద్యమవార్తలు

# సదస్సులు - సమావేశాలు

## తూర్పుగోదావరి

### జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం

జులై 7వ తేదీన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు అధ్యక్షతన ఆన్‌లైన్ ద్వారా జరిగింది. రాష్ట్ర బాధ్యులు కె.యస్.యస్.ప్రసాద్, జి.ప్రభాకర వర్మ, డి.వి.రాఘవులు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కామేశ్వరరావు కర్తవ్యాలు, నివేదికలను ప్రవేశపెట్టారు. అనంతరం పలు తీర్మానాలు ఆవిష్కరించారు.

## గుంటూరు

### ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

ఎయిడెడ్ టీచర్స్ కు వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం డిమాండ్ చేసింది. యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ఆన్‌లైన్‌లో జరిగింది.

ముందుగా ఇటీవల గుండె పోటు తో మరణించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్ రాజు గారికి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు డి ఎం కొండయ్య గారి సతీమణి ప్రమీల గారి మృతికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్ గారి పెద్దన్నయ్య మృతికి, రాజుపాలెం మండలం ఉప్పలపాడు ప్రధానోపాధ్యాయులు ఎం. శేఖర్ బాబు మృతికి సమావేశం సంతాపం తెలియజేసింది.

ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబు రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా పేద విద్యార్థులు నష్టపోకుండా ఉండేవిధంగా ఏమి చేయాలి అనే విషయమై యూటిఎఫ్ రాష్ట్రవ్యాప్త సర్వే నిర్వహించిందని, దాదాపు 45 వేలమంది ఈ సర్వేలో పాల్గొన్నారని, 90% మంది సాధ్యమైనంత త్వరలో పాఠశాలలు పునః ప్రారంభించాలని చెప్పారని, పాఠశాలలు తెరిచే వరకు టీవీ ద్వారా ఆన్‌లైన్ విద్యార్థులందరికీ చేరే విధంగా బోధించాలని అభిప్రాయపడ్డారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వేలో గుంటూరు జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు అభినందించారు.

అలాగే 400 పైబడి విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలలో జూనియర్ కాలేజీలు ప్రారంభించాలని, ఎస్.సి., ఎస్.టి. మొదటి తరం ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా జి.ఓ. 342 కొనసాగించాలని, నాడు- నేడు పనులతో ఉపాధ్యాయులను వేధించడం మానుకోవాలని, కంటోన్మెంట్ జోన్లలో నివాసం ఉండే నాడు- నేడు పాఠశాలలతో సహా ఉపాధ్యాయులందరికీ మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని విద్యా శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ గారిని కోరినట్లు తెలియజేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్స్ కు హెల్త్ కార్డులు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలని, అలాగే అనేకమంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోవిడ్ 19 బారిన పడుతున్నారని అందువల్ల హెల్త్ కార్డుల కింద కోవిడ్ 19 వైద్యం జరిగేటట్లు, అలాగే మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించాలని, 2002 డీఎస్సీ కి చెందిన గుంటూరు జిల్లా 63 మంది ఉపాధ్యాయులకు నోషనల్ సీనియారిటీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

జెవివి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ. సత్యనారాయణ ప్రసాద్ కోవిడ్ 19 ను గుర్తించడం, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కలిగించారు.

ఈ ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జి. విజయ సారథి, సహాధ్యక్షులు ఎన్. సుందర్రావు, కోశాధికారి యం.కళాధర్, రాష్ట్ర కార్యదర్శి ఏ.ఎన్.కుసుమ కుమారి రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎన్.కుమార్ రాజా, రాష్ట్ర ప్రచురణల కమిటీ మెంబర్ ఎం. హనుమంతరావు జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లాలో ప్రాంతీయ సమావేశాల నిర్వహణ

కరోనా వ్యాధి తీవ్రంగా జిల్లాలో ప్రబలుతున్న నేపథ్యంలో అనేకమంది ఉపాధ్యాయులు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. వారందరికీ ఈ వ్యాధి విషయంలో కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తెలియజేయడం, ఈ వ్యాధి సోకిన వారు ఎటువంటి మందులు, ఆహారం ఇంట్లోనే ఉండి తీసుకోవచ్చు అనేది జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మరియు ఎన్ఆర్ఐ డాక్టర్ అయిన ఏ. సత్యనారాయణ ప్రసాద్ గారి ద్వారా ఆన్లైన్లో అవగాహన కలిగించే ప్రయత్నం జరిగింది. జిల్లాలో మాచర్ల, గురజాల, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట తదితర ప్రాంతీయ కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించటం జరిగింది. వాటితో పాటు బదిలీలు, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ,మెడికల్ బిల్లులు, యాంటిసిడెంట్రి పోర్ట్స్ తదితర సమస్యలు, సంఘం నిర్మాణాన్ని లాక్ డౌన్ పరిస్థితుల్లో కూడా ఏ విధంగా చేసుకోవాలి అనే విషయాన్ని తెలపడం జరిగింది. అలాగే పిల్లలకు నష్టం జరగకుండా టెలివిజన్, వాట్సాప్ గ్రూప్, ఆన్ లైన్ ద్వారా సాధ్యమైనంత మందికి పాఠాలు చెప్పే విధంగా గ్రామాలకు వెళ్లి వారికి అవగాహన కలిగించే విధంగా కూడా ప్రాంతీయ శాఖల ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది. అలాగే

రాష్ట్ర సంఘం ఇచ్చిన సర్వే పిలుపును విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు చెప్పడం జరిగింది. ఈ ప్రాంతీయ సమావేశాల్లో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ అధ్యక్షులు జి.విజయ సారథి, జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు ఎన్. సుందర్రావు, బి. ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కే. నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎం. కళాధర్, మండల శాఖల జిల్లా బాధ్యులు, మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పి.జి. సెంటర్ కేటాయించాలి




మాచర్ల మండలశాఖ సమావేశం జులై 20న జరిగింది. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పి.జి. సెంటర్ మాచర్లలో నెలకొల్పేందుకు స్థానిక శాసన సభ్యులను కోరాలని, ఇంకా పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. నాగరాజు, మాచర్ల మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నాసర్‌రెడ్డి, ఎస్.కె.నసీర్, సీనియర్ నాయకులు ఎస్.కె.గాలీబ్ సాహెబ్, జె.వి.వి. జిల్లా కార్యదర్శి జె.వి.కె.యస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం

### జిల్లా ఆడిట్ కమిటీ ఆన్‌లైన్‌వీడియో సమావేశం

జిల్లా ఆడిట్ కమిటీ సమావేశం జులై 22న నిర్వహించబడినది. జిల్లా అధ్యక్షులు యస్.రవిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావుగారు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు తీర్మానించడమైనది. జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి మాట్లాడుతూ మండల శాఖల బాధ్యులు, జిల్లా కార్యదర్శులు, జిల్లా ఆడిట్ కమిటీసభ్యుల సూచనలతో ఈ నెలాఖరు లోపు ఆడిట్ పూర్తి చేయవలసినదిగా తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్‌కమిటీ మెంబర్ వి.యస్.కె.రాజేశ్వరరావు, జిల్లా కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లాఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము ఆడిట్ కమిటీసభ్యులు యు.చెంచయ్య, యస్.కె.డి. కాశీం, వై.వెంకటరావు, పి.రామాంజ నేయులు, జి.కోటేశ్వరరావు, బి.బుజ్జి బాబు, వి.వెంకటరెడ్డి, యస్.శ్రీనివాసులు, టి.సరోజిని, జి.మధు గార్లు పాల్గొన్నారు.

### దాచూరి రామిరెడ్డి మెడికల్ క్యాంప్

జులై 5న జరపవలసిన 20వ రామిరెడ్డి రెగ్యులర్ మెడికల్ క్యాంప్ కరోనా వ్యాప్తి కారణంగా రద్దయింది. పేద రోగులు మందులతో ఇబ్బంది పడరాదని యు.టి.యఫ్ జిల్లాశాఖ ఈ బాధ్యతను తీసుకొని రోగుల పేర్లను గ్రామాలవారీగా యు.టి.యఫ్ మండల బాధ్యులకు పంపి గ్రామాలలో రోగులను గుర్తించి నాలుగు నెలలకు సరిపడా మందులను 1250మంది రోగులకు ఇంటికే అందించింది. ఈ ప్రక్రియ దాదాపు 20రోజులుగా కొనసాగింది.

### ఆఫీస్ బేరర్ల సమావేశం

యు.టి.యఫ్ ప్రకాశం జిల్లాశాఖ ఆఫీస్ బేరర్ల సమావేశాలు ఆన్‌లైన్‌లో జులై 8వ తేదీన యు.టి.యఫ్ జిల్లా అధ్యక్షులు యస్.రవి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్‌బేరర్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిలుగా రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావుగారు పాల్గొన్నారు.

## కర్నూలు

### ఆన్లైన్ సర్వే విజయవంతం చేయండి

**ప్యాపిలి:** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో పని చేస్తున్న జిల్లా కార్యదర్శులు,మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు,ముఖ్య కార్యకర్తలతో జూలై 8వ తేదిన ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించడం జరిగింది. సమావేశానికి యుటియఫ్ కర్నూల్ జిల్లా సహాధ్యక్షులు శ్రీమతి శాంతి ప్రియ, జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి ఈ సర్వే కార్యక్రమంలో కనీసం 20 మంది ముఖ్య కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరూ 20 మందికి పైగా సర్వే నిర్వహించాలని కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,అధ్యక్షులు లక్ష్మి దేవి,సహాధ్యక్షులు లక్ష్మి నాయక్,వాసవి,జిల్లా కౌన్సిలర్లు ఆంజనేయ ప్రసాద్,సురేంద్ర నాథ్, మండల కార్యదర్శులు సుధాకర్, అరవింద్, సృజన, మూర్తి, అంబేద్కర్, ఆర్థిక కార్యదర్శి మోహన్, మండల కార్యవర్గ సభ్యులు నరసింహా రావు,హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

### జిల్లా కార్యదర్శివర్గ సమావేశం

అనంతపురం జిల్లా కార్యదర్శివర్గ ఆన్లైన్ సమావేశం జులై 8న గూగుల్ మీట్ యాప్ ద్వారా జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. ఈ ఆన్లైన్ సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి రమణయ్య, ఆర్థిక నివేదిక కోశాధికారి కోటేశ్వరప్ప ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాబురెడ్డి మాట్లాడుతూ సర్వే యొక్క ప్రాధాన్యతను తెలిపి ప్రతి ఒక్క జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సర్వే నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే ప్రస్తుత ఉపాధ్యాయ సమస్యలైన బదిలీలు తదితర అంశాలను గూర్చి విపులంగా తెలపడమైనది.

ఉద్యమవార్తలు

# సిఫార్సు బదిలీలు రద్దు చేయాలని, జిఓ 342ను కొనసాగించాలి-ఫ్యాప్టో

## శ్రీకాకుళం

### దొడ్డిదారి బదిలీలు ఆపాలి, జిఓ 342ను కొనసాగించాలి
### జులై 15న డిఇఓ కార్యాలయం వద్ద నిరసన




ప్రభుత్వ దొడ్డిదారి బదిలీలు ఆపాలని, ఎస్.సి., ఎస్.టి. టీచర్ల 342 ఉత్తర్వులను కొనసాగించాలని కోరుతూ జులై 15న శ్రీకాకుళం డిఇఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ పి.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు కె.భానుమూర్తి, ఏపియుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్.వి.రమణ, ఫ్యాప్టో జిల్లా నాయకులు టి.చలపతిరావు, మధన్‌మోహన్, పి.రామా రావు, పి.దాలినాయుడు, కె.అప్పలరాజు, ఏ.రామారావు, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా కార్యదర్శులు యండ ఉమాశంకర్, గొంటి సురేష్, నాయకులు క్రాంతి కుమార్, కోదండ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

### సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి

**విజయనగరం టౌన్ :** సిఫార్సుల ద్వారా చేపడుతున్న బదిలీలను తక్షణమే రద్దు చేయాలని, జిఓ 342ను కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. జులై 15న డిఇఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు ధర్నా చేశారు.

ఈ ధర్నాలో ఫ్యాప్టో చైర్మన్ జోగారావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమేష్ పట్నాయక్, జె.వి.ఏ.ఆర్.కె.ఈశ్వరరావు, ఫ్యాప్టో నాయకులు సదాశివరావు, డి.శ్యాం, అప్పారావు, అమర్నాథ్, శ్రీకాంత్, డి.ఈశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం

### అక్రమ బదిలీలు వెంటనే రద్దుచేయాలి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్రమంగా చేస్తున్న బదిలీలు వెంటనే రద్దు చేయాలని, జిఓ 342ను పునరుద్ధరించి ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల స్టడీ లీవ్‌పై చదువుకొనే అవకాశం తిరిగి కల్పించాలని కోరుతూ విశాఖ జిల్లా డిఇఓ ఆఫీస్ ఎదుట జులై 15న నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది.

తూర్పుగోదావరి

### ప్రభుత్వ వైఖరిపై ఫ్యాప్టో ధర్నా




**కాకినాడ :** రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఫ్యాప్టో పిలుపు మేరకు కాకినాడలో జులై 15న ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు బదిలీ షెడ్యూల్ విడుదల చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి టీచర్ల హక్కులను కాపాడాలని, జిఓ 342ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం డిఇఓ కార్యాలయంలో ఏ.డి.కి వినతిపత్రం అంద జేశారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టి.వెంకట్రావు, శివప్రసాద్, తానీషా, వెంకట రాజు, డి.వెంకట్రావు, యుటియఫ్ నాయకులు పెంకే వెంకటేశ్వర రావు, నగేష్, సురేష్‌కుమార్, గణేష్, సూరిబాబు, రమణ పాల్గొన్నారు.

## గుంటూరు

### అక్రమ బదిలీలు రద్దు చేయాలి

ఉపాధ్యాయులు ఎంతోకాలంగా బదిలీల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ప్రభుత్వం కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ సిఫార్సు బదిలీలకు తెర తీసిందని ఫ్యాప్టో నాయకులు విమర్శించారు. అక్రమ బదిలీలు, మెమో నం.820339కు వ్యతిరేకం గా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జులై 15న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.బసవలింగారావు, కె. నరసింహారావు, చైర్మన్ పి.ప్రేమ్‌కుమార్, కోశాధికారి కె.వీరాంజ నేయులు, కార్యవర్గ సభ్యులు కె.నాగమల్లేశ్వరరావు, రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రకాశం

### కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయుల నిరసన

సిఫార్సుల బదిలీలను రద్దుచేయాలి, జిఓ నం.342 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో జులై 15న కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ పి.రఘుబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిపిన

సిఫార్సుల బదిలీలను రద్దుచేసి వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని, వెంటనే 342 జిఓను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఓకు వినతిపత్రం అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ కెవిజి కీర్తి, కో-చైర్మన్ ఎస్.రవి, చల్లా శ్రీనివాసులు, యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, ఫ్యాప్టో నాయకులు పి.వెంకట్రావు, మంజుల, పి.వి. సుబ్బారావు, రమణయ్య, సువర్ణబాబు, శరత్, చిరంజీవి, యుటియఫ్ నాయకులు డి.వీరాంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**కడప**

## ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి



ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం చేసిన సిఫార్సు బదిలీలు రద్దు చేయాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. జులై 15న డిఇఓ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ నారాయణరెడ్డి, కో-చైర్మన్ ఎం.రఘురామిరెడ్డి, బి.లక్ష్మీరాజ, ఖాదర్‌బాష మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలలీలు జరిపేముందు ప్రభుత్వమే సిఫార్సు బదిలీలు చేయడం వల్ల సామాన్య ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన సిఫార్సు బదిలీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జిఓ నం.342 అమలు పరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిడ్-19 నిబంధనలు అనుసరించి పరిమిత సంఖ్యలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనకు అనుమతి లేదని పోలీసులు నాయకులను అరెస్టుచేసి అనంతరం విడుదల చేశారు.

**కర్నూలు**

## అక్రమ బదిలీలు రద్దు చేయాలి

అక్రమ బదిలీలు రద్దుచేసి, బదిలీల షెడ్యూలు ప్రకటించి పారదర్శకంగా నిర్వహించాలని ఫ్యాప్టో జులై 15న కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కార్యదర్శులు జి.హృదయరాజు, కె.ఎస్.ప్రకాశరావు, కె.సురేష్‌కుమార్, కె. రత్నం, ఏసేపు, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ జె.సుధాకర్, సెక్రటరీ జనరల్ ఎం.రంగన్న నిరసనసుద్దేశించి మాట్లాడుతూ జిఓ 342ను కొన సాగిస్తూ ఎస్.సి., ఎస్.టి. ఉపాధ్యాయులకు తదుపరి ప్రమోషన్‌కు అవసరమైన అర్హతలు సంపాదించుటకు వేతనంతో కూడిన సెలవు సదుపాయాన్ని కల్పించాలని, నాడు-నేడు పనుల ఒత్తిడిల నుండి టీచర్లను మినహాయించాలని డిమాండ్ చేశారు.




ఈ నిరసన కార్యక్రమం అనంతరం డిఇఓకి ఫ్యాప్టో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జె.యల్లప్ప, రామకృష్ణ, గోకారి, రామశేషయ్య, యోగీశ్వరుడు, నారాయణ, రాజసాగర్, జయరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

## జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన విజయవంతం



అనంతపురం జిల్లాలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకై జులై 15న జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ముందు మాస్కులు ధరించి ,భౌతిక దూరం పాటిస్తూ ఫ్యాప్టో చైర్మన్ జయ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, సీనియర్ నాయకులు నాగేంద్రబాబు లు మాట్లాడుతూ జీవో 342 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే అక్రమ బదిలీలను రద్దు చేయాలని భవిష్యత్తులో సిఫారసు బదిలీలు చేయరాదని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నాగేంద్ర, కార్యదర్శి లింగమయ్య, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, నాయకులు సురేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# నిరసనలు - ధర్నాలు

## విశాఖపట్నం

### జిఓ 3పై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి

**పాడేరు :** జులై 13న పాడేరు ఐటిడిఏ ఎదుట జిఓ 3ను పునరుద్ధరణ చేయాలని మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి జిఓ 3పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ మరియు జిల్లా కార్యదర్శి నీలకంఠ & రఘునాథం మరియు 30మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

### జిఓ 3పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటీషన్ వేయాలి




**చింతూరు :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 13న స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుండి నిరసన ర్యాలీగా ఐటిడిఏ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించడం జరిగింది.

అనంతరం జరిగిన సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు అధ్యక్షత వహించారు. ధర్నానుద్దేశించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీల్లో గిరిజనులకు ఉద్యోగావకాశాలు 100% కల్పిస్తూ తీసుకొచ్చిన జిఓ. 3ను రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. జిఓ 3పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూపిటీషన్ వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిఓ 342ను యధాతథంగా కొనసాగించి, ఎస్‌సి, ఎస్‌టిలకు ఆన్ డ్యూటీని సదుపాయాన్ని కల్పించాలని ఆయన కోరారు.

ధర్నా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాట్లాడుతూ గిరిజనుల జిఓలు చట్టాలు తీసివెయ్యడం అంటే గిరిజనులను తిరిగి అడవులకు తిరిగి పంపడమే అని విమర్శించారు. ఆదివాసీలకు ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు, నాయకులు టి.జి.వాషింగ్టన్, పి.వెంకటేశ్వర్లు, విల్సన్ బాబు, కె.వి.ప్రసాద్‌బాబు, ఎస్.నాగేశ్వరరావు, పి.కిష్టయ్య, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కురజా సీతారామయ్య, నాలుగు మండలాల యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### జిఓ 342ను యథావిధంగా కొనసాగించాలి

**రంపచోడవరం :** జిఓ 3ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలోని లక్షలాది గిరిజనులకు, గిరిజనాభివృద్ధిని కాంక్షించేవారికి తీరని వేదన మిగిల్చిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఐటిడిఏ రంప చోడవరం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిఓ 3ని పునరుద్ధరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ దాఖలు చేయాలని, ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులు పై చదువులకు ప్రయోజనంగా వున్న జిఓ 342ను యధావిధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.



ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ జిఓ 3ను, జిఓ 342ను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు ఇచ్చారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు ధర్నాకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బై ఏళ్ళ తర్వాత కూడా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే వుందని, ఈ పరిస్థితుల్లో జిఓ 3 గిరిజనుల విద్య, ఉద్యోగ, అవకాశాలకు రక్షణ కల్పిస్తుందని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నేటికీ విద్యాభివృద్ధి సంపూర్ణంగా జరగలేదని, ఈ పరిస్థితుల్లో ఈ జిఓను పొడిగించాల్సిన అవసరం వుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ జిఓ 3 పునరుద్ధరణకు, జిఓ 342ను కొనసాగించడానికి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు యుటియఫ్ చేసే పోరాటాలకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు టి.జె.వాషింగ్టన్, జిల్లా కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, సంక్షేమ పథకం సహాధ్యక్షులు కె. వరప్రసాదబాబు, జిల్లా కార్యదర్శులు కె.ఆదిరెడ్డి, ఇ.శ్రీమణి, కె.కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.విల్సన్‌బాబు, జి.విశ్వరాజ్, నాగన్నదొర, రాజబాబు, కె.సూరిబాబు, ఎన్.వెంగళరావు, కె.తాతారావు, ఏజెన్సీ ఏడు మండలాల ప్రధాన బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు

### అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలంటూ యుటిఎఫ్ ఆందోళన

ఒకవైపు బదిలీలు జరపడానికి ప్రభుత్వం అంగీకరించి మరోవైపు అక్రమ బదిలీలకు తెర లేపడం దుర్మార్గమని, తక్షణం అక్రమ బదిలీలను నిలుపుదల చేయాలని, ఇప్పటిదాకా చేసిన అక్రమ బదిలీలను రద్దు చేయాలని యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. ప్రేమ్ కుమార్, కె. నాగమల్లేశ్వరరావు

డిఈఓ ఆర్ఎస్. గంగా భవాని కి ప్రాతినిధ్యం చేశారు. గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు ఒక ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మరియు 5 ఎస్.జి.టి.లను అక్రమంగా బదిలీ చేశారని, పోరాటాలు చేసి సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి నష్టం కలిగించవద్దని, అధికారం, డబ్బు కలిగిన వారికే మంచి స్థానాలు పొందే విధంగా చేయడం సరైంది కాదని వారు తెలిపారు.

## ప్రకాశం

### జీతాలకోసం ప్రైవేట్ టీచర్ల నిరాహారదీక్షకు – యు.టి.యఫ్ మద్దతు




కరోనా సమయంలో నాలుగు నెలలుగా జీతాలులేని ప్రైవేట్ టీచర్లు ఆందోళన బాటపట్టారు. వీరి ఆందోళనకు మద్దతు తెలియజేయాలని రాష్ట్రశాఖ పిలుపు మేరకు జులై 20న ఒంగోలులో ప్రజా సంఘాల కార్యాలయంలో లాక్‌డౌన్ నిబంధనలకు లోబడి 1రోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈకార్యక్రమంలో యు.టి.యఫ్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు యస్.రవి పాల్గొని మద్దతు తెలియజేశారు. కరోనా సందర్భంగా వీరికుటుంబ జీవనానికి రాష్ట్రప్రభుత్వం యాజమాన్యాలపై వత్తిడితెచ్చి జీతాలు చెల్లింపు చేయాలని ప్రభుత్వం నుంచి నెలకు 10,000/– జీవన భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్, సి.ఐ.టి.యు, కె.యు.పి. యస్, యస్.యఫ్.ఐ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కడప

### సిఫార్సు బదిలీలు చేయాలి

**పెనగలూరు:** సిఫార్సు బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన అక్రమ బదిలీల ఉత్తర్వుల కాపీలను కడప జిల్లా పెనగలూరు మండలం నల్లపురెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దగ్ధం చేయడం జరిగింది. ఉపాధ్యాయ బదిలీల లో పైరవీలు తగదని ,రాజకీయ జోక్యం మంచిది కాదని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో అమలులో ఉన్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడవడం సబబు కాదన్నారు. వెంటనే బదిలీల షెడ్యూలు విడుదల చేసి సామాన్య ఉపాద్యాయులకు న్యాయం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సివి రమణయ్య శెట్టి, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. హరిప్రసాద్, ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ యన్. సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఏం సతీష్, గంగాధర్ బాబు, జనార్ధన్, పి సి చౌదరి, శ్రీనివాస రాజు, ధర్మ రాజు నాయక్, ప్రదీప్ కుమార్ రెడ్డి, శేఖర్, ప్రవీణ్ రంగస్వామి, దర్బార్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

### యుటిఎఫ్ గుంటూరు జిల్లా కమిటీకి ఉద్యోగ విరమణ కానుక ఇచ్చిన మండల,జిల్లా బాధ్యులు



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా శాఖలో కర్లపాలెం మండలంలో మండల స్థాయి నుంచి జిల్లా కార్యదర్శి వరకు అనేక బాధ్యతలు నిర్వహించిన ఆర్. రమేష్ గారు పదవీ విరమణ చేశారు. ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన ఆర్.రమేష్ గారు ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బాపట్ల ప్రాంతంలో విశేష కృషి చేశారు. పదవీ విరమణ సందర్భంగా వారు జిల్లా కమిటీకి రూ.10,000/–లు

కర్లపాలెం మండల శాఖకు20వేల రూపాయలు విరాళంగా అందించారు.

పిట్టలవానిపాలెం మండల శాఖ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన పి.అంజి రెడ్డి గారు ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా శాఖ కు 5000/– రూపాయలు విరాళంగా అందించారు. ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసిన అంజి రెడ్డి గారు పిట్టలవానిపాలెం మండలంలో యుటిఎఫ్ శాఖను బలోపేతం చేయడానికి కృషి చేశారు. వీరిరువురికి యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఉద్యమవార్తలు

# జిల్లాల వారి పాఠశాల సర్వే కార్యక్రమం

**తూర్పుగోదావరి**

## బోధనకు ఆన్‌లైన్ ప్రత్యామ్నాయం కాదు! విద్యా సంవత్సరాన్ని వృథా కానివ్వద్దు !!




ప్రపంచమంతటా కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న నేపథ్యంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న పరిస్థితులలో విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలని, విద్యా సంవత్సరాన్ని వృధా చేయరాదని ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అభిప్రాయపడ్డారు. విద్యాబోధన ఏ రకంగా నిర్వహించాలి, ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ మేధావులతోను, ఉపాధ్యాయ సంఘాల తోను చర్చించాలని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు అన్నారు. జులై 24న అమలాపురం ఎంప్లాయిస్ హోంనందు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీలు మాట్లాడారు.

పాఠశాలల ప్రారంభం, అకడమిక్ క్యాలెండర్, ఆన్‌లైన్ బోధన తదితర విషయాలపై జులై 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలో యుటియఫ్ ఆధ్వర్యంలో చేపట్టి సర్వే వివరాలను ప్రెస్‌మీట్ నందు వెల్లడించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, జిల్లా కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, వై.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యత్యాసాల సమాజంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్‌నెట్, ట్యాబ్స్, కంప్యూటర్స్, టీవీల లభ్యత ఎండమావే అన్నారు. రాష్ట్రంలో కరోనా ప్రభావం లేనటువంటి ప్రాంతాలలో పాఠశాలలు షిఫ్ట్ పద్ధతిలో తగిన జాగ్రత్తలతో ప్రారంభించవచ్చని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో విడతల వారీగా పాఠశాలలను ప్రారంభించాలని అభిప్రాయపడ్డారు. కేరళ తరహాలో విద్యకు సంబంధించి ఒక ఛానల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్స్ సరఫరా చేయాలని, ఉచిత నెట్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో నిర్వహించిన సర్వే వివరాలతో కూడిన రిపోర్టును ఎమ్మెల్సీలు విడుదల చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో యుటియఫ్ ఉపాధ్యాయులు 1367 మంది 64 మండ లాలలో 733 గ్రామాలకు సంబంధించిన 9695 కుటుంబాలకు చెందిన 17962 మంది విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను ఈ సర్వేలో రాబట్టారు. ఈ సర్వేలో 2366 కుటుంబాలలో ఒక విద్యార్థి, 6477 కుటుంబాలలో ఇద్దరు విద్యార్థులు, 774 కుటుంబాలలో ముగ్గురు విద్యార్థులు, 78 కుటుంబాలలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువమంది విద్యార్థుల చొప్పున విద్యను అభ్య సిస్తున్నారు.

ఈ సర్వేలో 8802 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు, 893మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా విద్యాబోధన జరపడానికి అవకాశాలు లేవని సర్వేలో వెల్లడైనది. 44% మందికి స్మార్ట్ ఫోనులు అందుబాటులో లేవు. 56% మందికి స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్నా విద్యార్థులకు ఇవ్వడానికి 71%మందికి వెసులుబాటు లేదు. స్మార్ట్‌ఫోన్ ఉన్నప్పటికీ 18%మందికి మాత్రమే నెట్ సరిపడునంత ఉన్నదని తల్లిదండ్రులు తెలియజేశారు. ఇళ్ళకు కేవలం 8%మంది విద్యార్థుల కుటుంబాలు మాత్రమే నెట్ సౌకర్యం కలిగి ఉన్నాయి. గ్రామ పంచాయితీలలో 46%, పాఠశాలల్లో 16% మాత్రమే నెట్ సౌకర్యం ఉన్నది. కంప్యూటర్, లాప్‌ట్యాప్, ట్యాబ్స్ 97%మందికి అందుబాటులో లేవు.

రాష్ట్ర ప్రభుత్వం సప్తగిరి ఛానల్ ద్వారా విద్యార్థులకు విద్యామృతం పేరిట పాఠాలు టెలికాస్ట్ చేస్తున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో టీవీ లేకపోవడం, కేబుల్ / డిష్ కనెక్షన్ లేకపోవడం వంటి కారణాల వల్ల 18%మందికి మాత్రమే పాఠాలు చేరుతున్నాయి.

81% మంది విద్యార్థులు పాఠశాలలకు నడిచి వెళతామని తెలియజేశారు. పాఠశాలలో టాయిలెట్, శానిటేషన్ సౌకర్యాలు 76% ఉన్నాయని సర్వేలో తేలింది.

భౌతిక దూరం పాటిస్తూ బోధన నిర్వహించడానికి అనుకూలంగా 57% పాఠశాలలు ఉన్నాయి. సర్వే నిర్వహించిన 733 గ్రామాలలో 64% వైద్య సౌకర్యాలు ఉన్నట్లు తెలియవచ్చింది.

తల్లిదండ్రులు తరగతి బోధనకు ఆన్‌లైన్ ప్రత్యామ్నాయం కాదని అభిప్రాయపడ్డారు. 90% ఆఫ్‌లైన్ ద్వారా విద్యాబోధన జరగాలని కోరుతున్నారు. కేవలం 10%మంది మాత్రమే ప్రస్తుత పరిస్థితులలో ఆన్‌లైన్ బోధన పట్ల మొగ్గు చూపారు. ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ తరగతులు కేవలం మూడు శాతం మందికి మాత్రమే అర్థమౌతున్నా యని సర్వేలో తేలింది.

సప్తగిరి ఛానల్ ద్వారా ప్రసారమౌతున్న పాఠాలు 68% మంది వీక్షిస్తున్నారు. 53%మంది విద్యార్థులకు అర్థమౌతున్నాయని అభి ప్రాయపడ్డారు. అయితే సందేహాలు తీర్చగల వారు అందుబాటులో లేరని 59%మంది తెలియజేశారు. 83%మందికి లైబ్రరీ కూడా

అందుబాటులో లేదు. 93%మంది విద్యార్థులు టీవీ, ఆన్‌లైన్ పాఠాలు కాకుండా ఉపాధ్యాయుల ద్వారా నేరుగా బోధన కోరుతున్నారు.

పాఠశాలలు త్వరలో పున:ప్రారంభించాలని 73% కోరుకుంటు న్నారు. పాఠశాలలు తెరిస్తే ప్రస్తుత పరిస్థితులలో పంపలేమని 34% మంది తల్లిండ్రులు చెప్పగా, పంపుతామని, తగిన జాగ్రత్తలు తీసు కుంటే పంపుతామని మిగిలినవారు తెలియజేశారు.

ఈ సర్వేలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా తెలుసుకొనగా 45% మంది మాత్రం పాఠశాలలు ప్రారంభానికి అనుకూల పరిస్థితులు లేవని, మిగిలిన వారు అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలియజేశారు.

**పశ్చిమగోదావరి**

## కరోనా నేపథ్యంలో విద్యారంగంపై సర్వే



కరోనా ప్రభావం వలన అన్ని రంగాలు కుదేలైనటువంటి పరిస్థితి అందరికీ తెలిసిందే. ఈ ప్రభావం విద్యారంగం మీదకూడా పడింది. దీనివలన దేశవ్యాప్తంగా పాఠశాలలు మూతపడినటువంటి పరిస్థితి. దీని కారణంగా విద్యార్థులు పాఠశాలకు దూరం అయిన సంగతి అందరికీ తెలిసిందే.

ఇటువంటి పరిస్థితులలో విద్యారంగం గురించి విద్యార్థుల తల్లి దండ్రులు అభిప్రాయాలను సర్వేచేసి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వాలని యుటియఫ్ నిర్ణయించినట్లు యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గోపీమూర్తి భీమవరం మండలం కొవ్వాడ గ్రామంలో జులై 10న సర్వేను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా ప్రభావంతో పాఠశాలలు మూతపడడం వలన ఎక్కువ నష్టం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కలుగుతుందని అన్నారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలలు ఆన్‌లైన్ క్లాసుల పేరుతో విద్యార్థులతో సంబంధాలు కలిగి ఉన్నదన్నారు. యుటియఫ్‌గా విద్యార్థుల తల్లి దండ్రుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పి స్తామన్నారు. ఆన్‌లైన్ క్లాసులకు, ఆఫ్‌లైన్ క్లాసులు, సప్తగిరిలో వస్తున్న పాఠాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. ఈ సర్వే ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.విజయరామరాజు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.అబ్రహం, కె.రామకృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

**కృష్ణా**

## గంగినేని పాలెంలో పాఠశాల సర్వే



జీ.కొండూరు మండల పరిధిలోని గంగినేని, వెల్లటూరు, వెలగ లేరు, చెరువు మాధవరం, ముత్యాలం పాడు, తదితర గ్రామాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. వెలగలేరు లో రాష్ట్ర కార్యదర్శి ఏ. కృష్ణసుందరరావు, ఇర్ఫాన్, గంగి నేనిలో సుందరయ్య, మాధవరంలో భరత్, వెల్లటూరులో లలితశ్రీ, సర్వే చేశారు. ఇంకా కార్యక్రమంలో కవులూరులో, పి.నాగేశ్వరరావు, రాంబాబు శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు సునీతా బాయ్, పుష్ప గ్రేసమ్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుపై యుటియఫ్ ఆధ్వర్యంలో సర్వే

**నందిగామ :** కరోనా విపత్తు సమయంలో రాబోయే విద్యా సంవత్సరంలో విద్యారంగం ప్రత్యామ్నాయ విధానాలను ప్రభుత్వానికి తెలియజేసే కార్యక్రమంలో భాగంగా యుటియఫ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నందిగామ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సంఘ నాయకులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. నందిగామ పట్టణంలోని పలు ప్రాంతాలు, మండలంలోని కేతవీరుని పాడు, చందాపురం, రామిరెడ్డిపల్లి, చెరువుకొమ్ముపాలెం, పెద్దవరం, కొండూరు గ్రామాల్లో అన్ని సామాజిక వర్గాల అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందని సంఘ నాయకుడు మహేశ్వరరావు తెలిపారు. కరోనా విపత్తును ఎదుర్కొంటు ప్రత్యామ్నాయ విధానాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితుల పై సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఈ సర్వే రిపోర్టును ప్రభుత్వానికి అందజేయటం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కుంచం లక్ష్మీ నారాయణ, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

## ఆన్‌లైన్ పాఠశాల సర్వే

రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రకాశం జిల్లాలోని అన్ని మండలం / పట్టణశాఖల్లో ఆన్‌లైన్ సర్వేనిర్వహించడం – ప్రత్యామ్నాయ విద్యా విధానంపై ఆన్‌లైన్ సర్వే నిర్వహించబడినది. కరోనా తీవ్రరూపం దాల్చిన ఈ సమయంలో పాఠశాలలు ప్రారంభించే పరిస్థితులు లేనందున ప్రత్యామ్నాయ విధానం కొరకు విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయం ఆన్‌లైన్‌లో సేకరించడం జరిగింది.

జిల్లాలోని 56మండలాలో 528మంది ఉపాధ్యాయులు 403 గ్రామలలో 4231మంది విద్యార్థులు / తల్లిదండ్రులను కలిసి అభిప్రాయంను సేకరించారు. ఈ సర్వేలో రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యస్.రవి, ఓ.వి.వీరారెడ్డి, జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్స్, మండలశాఖల బాధ్యులు కార్యకర్తలు పాల్గన్నారు. తల్లిదండ్రులు ఆశక్తికరంగా వాస్తవ పరిస్థితిని వివరిస్తూ సర్వేకి సహకరించారు. పాఠశాలలు తెరిస్తే తగినజాగ్రత్తలతో తాముపిల్లలను పాఠశాలలకి పంపిస్తామన్నారు. ఆన్‌లైన్ తరగతులకు ప్రభుత్వమే తమకు సహకారం అందించి తగిన ఏర్పాట్లను చేయాలని తల్లిదండ్రులు కోరారు.

ప్రభుత్వం తగిన జాగ్రత్తలతో వీలైనంత త్వరగా పాఠశాలలు తెరిస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## కర్నూలు

### విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయాల సేకరణ



**ప్యాపిలి :** కోవిడ్-19 విజృంభణ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం '0' విద్యా సంవత్సరంగా ప్రకటించ వచ్చనే నేపథ్యంలో యుటియఫ్ అసలు విద్యా సంవత్సరం ప్రారంభం పైన విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క అభిప్రాయలు ఎలా ఉన్నాయి అనే అంశాన్ని తెలుసుకునేందుకు "విద్యాసంవత్సర ప్రారంభం - పేరెంట్స్ మనోగతం" పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యుటియఫ్ కార్యకర్తలతో నిర్వహించిన ఆన్‌లైన్ సర్వే ప్రక్రియ ముగిసింది.

ఈ ఆన్‌లైన్ సర్వే యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కేవలం ప్యాపిలి మండలం పేరుతో 602 మంది తల్లితండ్రులను మరియు డోన్, కర్నూల్, కల్లూరు, పత్తికొండ, నెహ్రూనగర్ తదితర ప్రాంతాలలో ఉన్న 139 మంది తల్లితండ్రులను అనగా మొత్తం మీద యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్యాపిలి మండల కార్యకర్తలు 741 మంది తల్లితండ్రుల యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది.

ఈ సర్వేలో భాగంగా కర్నూల్ జిల్లా నుండి 2486 మంది తల్లి దండ్రుల యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ప్యాపిలి మండల విషయానికి వస్తే మొత్తం పాల్గొన్న ఉపాధ్యాయులు:41, మహిళా ఉపాధ్యాయులు:18, పురుష ఉపాధ్యాయులు:23, సర్వే చేసిన గ్రామాల సంఖ్య:31, సర్వే చేయబడిన తల్లితండ్రుల సంఖ్య:741 అభిప్రాయాల సేకరణ చేయడం జరిగింది.

### విద్యా విధానంపై ఇంటింటి సర్వే



**నందికోట్కూరు :** విద్యా విధానంపై యుటియఫ్ ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.ముర్తుజావలి పేర్కొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుటియఫ్ నాయకులు నందికొట్కూరు పట్టణములో తల్లిదండ్రులతో చర్చించి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. కరోనా ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్ర స్థాయిలో నెలకొన్న పరిస్థితులపై అభిప్రాయాలను సేకరించారు. విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే అవకాశం ఉందా? లేదా? ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలా? వద్దా? అనే అంశాలపై వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తిమ్మప్ప, వెంకటేశులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

### ప్రత్యామ్నాయ విద్యపై సర్వే వివరాలు



అనంతపురం జిల్లాలో రాష్ట్ర కేంద్రం పిలుపు మేరకు 8 జులై 2020 నుండి 15 జులై 2020 వరకు 1709మంది విద్యార్థుల తల్లిదండ్రులతో రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యామ్నాయ విద్యా బోధన ఎలా వుండాలి? పాఠశాలలు ఎప్పుడు తెరవాలి? ఆన్‌లైన్ బోధనా? ఆఫ్‌లైన్ బోధనా? అని తల్లిదండ్రుల అభిప్రాయాలను 41 మండలాల్లో 159 గ్రామాల్లో 197మంది యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్వేని పూర్తి చేయడం జరిగింది.

ఉద్యమవార్తలు

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం

### మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఏపి మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపి మోడల్ స్కూల్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి కుసుమ చంద్రకళకి విజ్ఞాపన అందించింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌంటి సురేష్, ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుంట లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి బి. సురేష్ పాల్గొన్నారు.

### నాడు-నేడుపై డిఇఓకి వినతి

కరోనా తీవ్రతరమౌతున్న తరుణంలో "నాడు-నేడు" కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులకు తీవ్రమైన వత్తిడి గురవుతున్నారని, వత్తిడి తగ్గించాలని, ఆదిలీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారవకోట, మళియపుట్టి, పాతపట్నం మండలాల్లో "నాడు-నేడు" పనులు జరగాల్సివుండగా, నేటికి ప్రారంభం కాలేదని వెంటనే ప్రారంభించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావులు డిఇఓ కె.చంద్రకళకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

విశాఖపట్నం

### ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం

విశాఖ జిల్లా డిఇఓ లింగశ్వర రెడ్డిని జులై 18న కలిసి డిఎస్‌సి 2002 హిందీ పండిట్‌ల నోషనల్ సీనియార్టీ సమాచారం త్వరగా సిఎస్ఇకి పంపాలని మరియు పలు ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు మరియు ప్రధానకార్యదర్శి జి.చినబ్బాయి, సీనియర్ నేత ఎన్.సుబ్బారావు పాల్గొన్నారు.

## కృష్ణా

### పలు సమస్యలపై ఎస్‌టిఓ కి ప్రాతినిధ్యం



**మైలవరం :** యుటియఫ్ మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం యూనిట్ సభ్యులు మైలవరం ఎస్‌టిఓని కలిసి పలు సమస్యలు పరిష్కారం గురించి ప్రాతినిధ్యం చేయడమైనది. యుటియఫ్ మాజీ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా సెక్రటరీలు సుందరయ్య, గంగరాజు, జిల్లా ఆడిట్ కన్వీనర్ పి.నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం మండల నాయకులు ఎం.శ్యాంప్రసాద్, రెడ్‌స్టార్, ప్రసాద్ నాయక్, జి.కొండూరు నాయకులు ఏ.భరత్, మైలవరం నాయకులు టి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు.

## గుంటూరు

### వంట గదుల నిర్మాణానికి సంబంధించిన మొత్తం చెల్లించాలి

గుంటూరు జిల్లాలో 2018 దిసెంబర్లో నిర్మాణం చేసిన వంటగదులకు సంబంధించిన నిర్మాణ మొత్తం వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పి. ప్రేమ్ కుమార్, కె. నాగమల్లేశ్వరరావు సమగ్ర శిక్ష అభియాన్ అధికారులతో ప్రాతినిధ్యం చేశారు. గుంటూరు జిల్లాలో 2018 చివరిలో 164 పాఠశాలల్లో వంట గదుల నిర్మాణం జరిగింది. ఆరోజున 75 వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. ఇంకా 75 వేల రూపాయలు చెల్లించవలసి ఉంది. ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం తదితర కారణాలతో ఇప్పటివరకు ఆ మొత్తాన్ని చెల్లించి ఉండలేదు. ఆ మొత్తం అయితే పాఠశాల ఖాతాలో క్రెడిట్ చేసినా, ఆ మొత్తాన్ని తీసుకోవడానికి వీలు లేకుండా ఉంది. ఈ విషయంలో సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆ అమౌంట్ తీసుకునే విధంగా ఉత్తర్వులు ఇప్పించవలసిందిగా యూటీఎఫ్ నాయకులు కోరారు.

### లాక్ డౌన్ ముగిసే వరకు ఉపాధ్యాయులను హాజరు నుంచి మినహాయించాలి

గుంటూరు జిల్లాలో అనేక ప్రాంతాలలో సంపూర్ణ లాక్డౌన్ అమలవుతున్న నేపథ్యంలో, అలాగే అనేక ప్రాంతాలు కంటోన్మెంట్ జోన్లుగా, రెడ్ జోన్లుగా ప్రకటించబడిన పరిస్థితుల్లో లాక్ డౌన్ ముగిసేవరకు ఉపాధ్యాయులకు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. ప్రేమ్ కుమార్, కె. నాగమల్లేశ్వరరావు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఆర్.ఎస్.గంగా భవానికి రాతపూర్వకంగా ప్రాతినిధ్యం చేశారు. జిల్లాలో కోవిడ్-19 కేసుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుండడంతో వారం రోజుల పాటు లాక్ డౌన్ విధిస్తున్నట్లు కలెక్టర్ గారు ప్రకటించారు. దానికి తోడు ఇప్పటికే నరసరావుపేట, వినుకొండ, దాచేపల్లి, మాచర్ల, తెనాలి, మంగళగిరి తదితర అనేక ప్రాంతాలలో ఎక్కడికక్కడ స్థానికంగా లాక్ డౌన్ అమలు చేస్తున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించడం లేదు. మహిళా ఉపాధ్యాయులు ట్రాన్స్పోర్ట్ లేని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందర్నీ ఇళ్లకే పరిమితం అవ్వాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులను హాజరు నుంచి మినహాయించడం తప్ప మరో మార్గం లేదని యుటిఎఫ్ నాయకులు తెలిపారు.

### వేసవి సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు నమోదుకు ఉత్తర్వులు ఇవ్వాలి

జిల్లా వ్యాప్తంగా 2018, 2019 సంవత్సరాలలో వేసవి సెలవుల్లో డి ఈ డి పరీక్షల నిర్వహణలో మరియు ఇతర విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు నమోదుకు ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ఎస్. గంగా భవాని కి ప్రాతినిధ్యం చేసినట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె. నాగమల్లేశ్వరరావు తెలిపారు. వాస్తవానికి వేసవి సెలవుల్లో విధులు నిర్వహించిన వారికి ఇ.ఎల్.లు నమోదుకు ప్రామాణిక జీవోలు ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు డీఈఓ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ ఇస్తే తప్ప సేవా పుస్తకాలలో నమోదు చేయము అనే పద్ధతిలో కొంతమంది

ఎం.ఈ.ఓలు, హెచ్.ఎం.లు చెబుతుండటంతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వేసవిలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇ.ఎల్.లు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

### డీఎస్సీ 2008 భాషా పండితులకు, పిఈటిలకు నోషనల్ సీనియారిటీ ఉత్తర్వులు ఇవ్వాలి

డీఎస్సీ 2008 ఎస్.జి.టి.ఉపాధ్యాయులకు ఇచ్చిన విధంగా భాషా పండితులు, పిఈటి లకు కూడా నోషనల్ సీనియారిటీకి అనుమతిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ఎస్ గంగాభవాని కి మెమోరాండం ఇచ్చినట్లు యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె. నాగమల్లేశ్వరరావు తెలిపారు. డిఎస్సి 2008 ద్వారా నియామకం పొందిన ఎస్.జి.టి. ఉపాధ్యాయులు, తెలుగు, హిందీ భాషా పండితులు, పీఈటీలు న్యాయస్థానం ద్వారా తమ సర్వీస్ను నోషనల్ సీనియారిటీ గా పరిగణించే టట్లు గత నవంబర్ లోనే అనుమతి పొందారు. ఆ మేరకు ఎస్జిటి లకు డి ఈ ఓ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో కొంతమంది ఎస్.టి.ఒలు బిల్లులు ఆపుతున్నారు అని, అందువలన వారికి కూడా ఉత్తర్వులు ఇవ్వాలని డీఈఓ ను కోరారు.

**ప్రకాశం**

### నాడు–నేడు పాఠశాలల హెచ్ఎం లకు ఇచ్చిన మెమోలను ఉపసంహరించుకోవాలి

ప్రకాశం జిల్లాలో కరోనా లాక్డౌన్ కొనసాగుతున్నప్పటికి ప్రధానోపాధ్యాయులు 'నాడు–నేడు' పనులను విజయవంతంగా కొనసాగిస్తున్నా, పనులు సరిగా జరగలేదని 342మంది ప్రధానోపాధ్యాయులకు, 19మంది యం.ఇ.ఓ.లకు డిఇఓ మెమోలు ఇచ్చారని, నాడు–నేడు పనులలో ఉపాధ్యాయులు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని వీటిని పరిష్కరించకుండా మెమోలు ఇవ్వడం సరికాదని, వీటిని వెంటనే రద్దు చేయాలని యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ డిఇఓకి ప్రాతినిధ్యం చేశారు.

### పారా పోలీస్ విధుల నుండి ఉపాధ్యాయులను తొలగించాలి

రాష్ట్రంలో లాక్డౌన్ కొనసాగుతున్న సమయంలో పోలీసలకు సహాయకులుగా ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయులను 3వసారి విధులు కేటాయించారని, ప్రభుత్వం పాఠశాల హాజరకు షెడ్యూల్ ప్రకటించిన సందర్భంలో వారిని విధుల నుండి రిలీవ్ చేయాలని యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ జులై 26న జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**కర్నూలు**

### మోడల్ స్కూల్స్, కెజిబివి, గురుకులాల పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తూ డిఇఓకి ప్రాతినిధ్యం

రాష్ట్రంలో మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలను, కస్తూరిబా పాఠశాలలను విలీనం చేసే దిశగా అధికారులు కసరత్తు చర్యలు ప్రారంభించారని ఇది ఏ రకంగా చూసుకున్నా అసంబద్ధమని దీనిని వ్యతిరేకిస్తూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జిల్లా సంఘం నాయకులు సోమయ్య, జిల్లా అధ్యక్షుడు మల్లిఖార్జునప్ప, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్లు డిఇఓకి సంతకాల సేకరణతో కూడిన మెమోరాండంను సమర్పించారు.

### స్వయంప్రతిపత్తిని కాపాడాలి




**ఎమ్మిగనూరు :** ఏపి మోడల్ స్కూల్స్, కెజిబివి, ఏపిఆర్ఈయస్ వ్యవస్థలను కలపాలనే ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. మండలంలోని ముగతి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులచే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు వ్యవస్థల ఏర్పాటు లక్ష్యాలు వేరు వేరు అని, వేర్వేరు క్యాడర్లు ఉండటం వలన పని విభజన, ఇన్సర్వీస్ ట్రైనింగ్ ప్రోగ్రాంలలో సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఉపాధ్యాయుల జాబ్ చార్టు, సర్వీస్ నిబంధనలు వేరుగా వుంటాయని అన్నారు.

కెజిబివి ఏపిఆర్ఈఎస్లు రెసిడెన్షియల్ స్కూల్స్ కాని మోడల్ నాన్ రెసిడెన్షియల్ కావటం వల్ల కామన్ కరికులం కష్టసాధ్యమన్నారు. ఈ వ్యవస్థలలో అడ్మిషన్ల ప్రక్రియ, పనిదినాలు వేరు కాబట్టి ఒకే అకడమిక్ క్యాలెండర్ సాధ్యపడదు అన్నారు. ఈ విషయాలను

పరిగణలోకి తీసుకొని గతంలో లాగా మోడల్ స్కూల్‌ను విద్యాశాఖ క్రింద స్వయం ప్రతిపత్తి కలిగిన పాఠశాలలుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు యం.సుధాకర్, వీరభద్రయ్య, యస్.సుధాకర్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వీరేష్, రాఘవేంద్ర, ప్రసాద్, శ్రీదేవి, క్రాంతిప్రియ, మంజుల, ప్రసన్న, లావణ్యలత తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల విధులకు మినహాయింపు నివ్వాలి**



ఎమ్మిగనూర్ పట్టణమంతా కంటోన్మెంట్ జోన్‌గా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మిగనూర్‌లో నివాసం వుంటూ ఆదోని డివిజన్ పరిధిలోని వివిధ మండలంలో పనిచేస్తున్న ఉన్నతపాఠశాలల ఉపాధ్యాయులకు పాఠశాల విధులనుండి మినహాయింపునివ్వాలని యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆదోని ఉప విద్యాధికారి యు.ప్రకాష్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, జిల్లా సహాధ్యక్షుడు యస్.జయరాజు, ఆర్థికకార్యదర్శి హేమంత్, రవికుమార్తదితరులు పాల్గోన్నారు.

డివైఇఓ స్పందిస్తూ మినహాయింపు కోరుకున్న ఉపాధ్యాయులు కేవలం మీ యొక్క నివాస ధృవీకరణ పత్రాన్ని మీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వార ఆదోని డివైఇఓ కార్యాలయం యందు సమర్పించి మినహాయింపు పొందవచ్చుని తెలిపారు.

సి.ఎస్.ఇ. వారు, డిఇఓ కర్నూలు వారు, మునిసిపల్ కమీషనరు వారు ఇచ్చిన ఉత్తర్వులు అన్నీ డివైఇఓకి సబ్ మిట్ చేయడం జరిగింది. కావున ఈ పత్రాలు ఉపాధ్యాయులు సబ్ మిట్ చేయవలసిన అవసరం లేదు.

**కంటైన్‌మెంట్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వండి**



**ప్యాపిలి :** కంటైన్‌మెంట్ జోన్, బఫర్ జోన్, క్వారంటైన్ జోన్, రెడ్ జోన్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులకు మరియు దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్న రోగులకు పాఠశాల విధుల నుండి మినహాయింపు ఇస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ఉపాధ్యాయులకు పాఠశాల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మెమోరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి లతీఫ్,ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,ఆర్థిక కార్యదర్శి మోహన్, మండల కార్యవర్గ సభ్యులు రోహిణి, హుస్సేన్ బాషా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

**ప్రధానోపాధ్యాయులు భూతన్న సస్పెన్షన్ను వెంటనే రద్దు చేయాలి**



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎం.పి.యు.పి, స్కూల్, మెల్లవాయి హెచ్.ఎం. కె. భూతన్న మడకశిర సస్పెన్షన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామూల్ కి, జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సుధాకర్,అధ్యక్షులు జయచంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణయ్య, సీనియర్ నాయకులు నాగేంద్రబాబులు మాట్లాడుతూ భూతన్న నాడు - నేడు పనులకు కేటాయించిన 100 సిమెంటు బస్తాలను తరలించలేదని మడకశిర ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు పాఠశాల గదిలోని బస్తాలు తడిచి పాడవుతాయని ఇతర గదిలోకి గుత్తేదారులు మార్చమని చెప్పడం జరిగిందని, అయితే విచారణా అధికారులు తగిన విచారణ చేయకుండా నివేదిక ఇవ్వడం వల్ల 20 గంటలు గడవకముందే భూతన్నని సస్పెండ్ చేసారన్నారు. వెంటనే వారి సస్పెన్షన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులునాగేంద్ర, కోశాధికారి కోటీశ్వరప్ప, కార్యదర్శులు మా లింగప్ప, లింగమయ్య, భూతన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## విద్యాశాఖకు బడ్జెట్ విడుదల

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Budget Estimates 2020-21 - Comprehensive Budget Release Order for Rupees Two thousand three hundred fifty one crore seventy lakh sixty four thousand only (Rs.23,51,70,64,000/-) - Quarterly Distribution of Budget for the School Education Department - Orders - Issued.

**FINANCE ( FMU-School Education ) DEPARTMENT**

**G.O.Rt.No.:1984 Dated: 27-07-2020**

Read the following:-

1 . G.O.Ms.No.59 , Finance(BG.I)Department , dt. 30-03-2001
2 . G.O.Ms.No.101 , Finance(BG.I)Department , dt. 12-08-2015
3 . G.O.Ms.No.69, Fin.(Budget.I)Department , dt. 14-08-2019
4. G.O.Ms.No.99, Fin.(CASH AND DEBT Management) Department , dt. 14-08-2019
5. G.O.Ms.No.145, Finance(CASH AND DEBT Management) Department , dt. 08-11-2019
6 . G.O.Ms.No.146 , Finance(BG.I)Department , dt. 08-11-2019
7. G.O.Ms.No.20, Finance(CASH AND DEBT Management) Department , dt. 19-03-2020
8 . G.O.Ms.No.46 , Finance(BG.I)Department , dt. 25-05-2020
9 . G.O.Ms.No.25, Fin. (Budget.I)Department , dt. 28-03-2020
10 . G.O.Ms.No.28 , Fin.(Budget.I)Department , dt. 06-04-2020
11 . G.O.Ms.No.56 , Fin.(Budget.I)Department , dt. 02-07-2020
12 . G.O.Ms.No.63, Fin.(Budget.I)Department , dt. 03-07-2020

*****

**ORDER:**

1) In pursuance of the orders issued in the references read above, the Comprehensive Budget Release Order (CBRO) is hereby issued for the School Education Department for an amount of Rs. 23,51,70,64,000 /- Rupees Two thousand three hundred fifty one crore seventy lakh sixty four thousand for the period from April 01, 2020 to March 31, 2021 i.e.., for the first, second, third and fourth quarters of the current financial year, as indicated in the Annexure to this order.
2) Upon receipt of this order, the School Education Department is instructed to ensure that the distribution of budget among the Subordinate Controlling Officers (SCOs) / Drawing and Disbursing Officers (DDOs) under the control of the department and the HOD office is duly allocated as per the amount authorized in the annexure herein for the first, second, third and fourth quarters
3) The Director of Treasuries Accounts / Director of Works Accounts are directed to ensure the operation of the Budget immediately in respect of Heads of Accounts as indicated in the Annexure. In respect of Capital Heads of Accounts, the authorization of expenditure is to be continued as per the existing pattern.
4) The claims shall be preferred as per the procedures and Bill forms as indicated in G.O. MS. No. 69 Finance (Budget-I) Department dated 14.08.2019 and G.O.Ms.No.46, Finance (Budget.I) Department, dated 25.05.2020
5) The Heads of Departments shall review the expenditure every month and ensure effective utilisation of funds in accordance with the strategic priorities of the Government and the work plan of the department.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**NARASIMHA REDDY SADHU**

SPECIAL SECRETARY TO GOVERNMENT

***

## ఖజానా శాఖలో సిటిజన్ చార్టర్

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services – Treasuries and Accounts Department – CITIZEN CHARTER – Revised – Orders – Issued.

**FINANCE (ADMN.I) DEPARTMENT**

**G.O.RT.No. 1982 Dated: 27-07-2020**

**Read the following:-**

1. G.O. Rt. No.2275, Finance (Admn.I) Department, Dt.23.04.2008.
2. DTA e-File No: FIN02-18069/30/2020-H SEC-DTA Computer No: 1173648).

***

**ORDER:**

The Government of Andhra Pradesh have taken up I.T initiatives and implemented Comprehensive Financial Management System w.e.f., 01-04-2018 which facilitated the DDOs to furnish bills online without following the time table for presentation of bills round the clock and relieved the treasury department from activities of Budget authorization, Banking transactions and other facilities.

2. While implementation of the programme, a circular Memo was issued exempting the due dates for presentation of bills by the DDOs with a time frame fixed vide GO. Ms.No. 62, Finance (Cash and Debt Management) Department Dt. 16-04-2016 till the new system of CFMS Phase-I is streamlined.

3. The Government have taken a decision to reinforce the time schedule for presentation of bills by the DDOs and to revise the existing citizen charter issued vide ref 1st read above in the wake of successful implementation of CFMS Phase – I and also pilot introduction of CFMS Phase – II.
4. Government, after careful examination of the matter, hereby decide to revise the Citizen Charter in Treasuries and Accounts Department as follows:

| Sl. No. | Nature of Work | Existing | Revised |
|---|---|---|---|
| 1 | Regular Salary bills | Schedule time | Schedule time |
| 2 | Supplementary bills | 5 days | 5 days |
| 3 | Loans and Advances | 5 days | 5 days |
| 4 | TA/TTA/FTA/LTC etc | 5 days | 4 days |
| 5 | Contingent bills | 5 days | 5 days |
| 6 | GPF Advances | 3 days | 3 days |
| 7 | Other bills | 5 days | 5 days |
| 8 | Forwarding of GPF authorization | 3 days | 2 days |
| 9 | Forwarding of transfer of PPOs | 3 days | 3 days |
| 10 | Refund bills | 7 days | 5 days |
| 11 | Adjustment bills of DA to GPF | 7 days | 5 days |
| 12 | Verification of missing credits GPF/ Class IV/CPS | 7 days | 5 days |
| 13 | Uploading of CPS | - | 5 days |

5. The Director of Treasuries and Accounts, AP., Ibrahimpatnam shall take further necessary action in the matter.
6. This order is available online and can be accessed at https://goir.ap.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAWAT**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## డిఇఓ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల డెప్యుటేషన్ రద్దు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No. 13/14/202O-EST 3-CSE Dated: 23/07/2020**

**Sub:-** SE Dept. - Estt.III - Relieve the teachers who are working as ASOs APOs in the O/o district Educational Officers and teachers working in IT Cell & Biometric cell in O/o district Educational Office and in O/o District Common Examination Board (DCEB) - Instructions issued - Reg.

**R ead :** 1. This office Proc.Rc.No.13/14/2020-EST3-CSE Dated 28.04.2020.
2. DEO, Visakhapalnam Lr.No.Spl/DEO/A1/2020, Dated. 15.07.2020
3. DEO East Godavari Lr.No.06-A3/2010, Dated. .....07.2020
4. DEO West Godavari Lr.No.53/C5/2020, Dated.17.07.2020
5. DEO, Guntur Lr.No.4227/A3/2020 Dated 15.7.2020.

***

The attention of the District Educational Officers, Visakhapatnam. East Godvari, West Godavari and Guntur are invited to the references read above and they are hereby requested to relieve the remaining teachers who are working on deputation in Office of District Educational Office immediately and utilize the services of DLMTs or CRPs in those places and if required train them.

Further they are informed that teachers can not be used for non academic work as per RTE.

This has got the approval of Commissioner of School Education. AP, Amaravathi.

**PARVATHIPAVYAVULA**

**DIRECTOR (ADMN)**

for Commissioner of School Education

***

## విద్యార్థుల సందేహాల నివృత్తికి కాల్ సెంటర్ ఏర్పాటు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION - SAMAGRA SHIKSHA**

**Memo.No. SS-15024/89/2020-SAMO-SSA Dt.16/07/2020**

**Su b:** AP Samagra Shiksha, Amaravati - Quality Education - Students call center was launched by the Hon'ble Minister, Education Department, Govt. of Andhra Pradesh to clarify the students doubt - Certain instructions· Issued.

**Ref:** As per Instructions of the Director, StEMAT, AP Samagra Shlksha, Andhra Pradesh, Vljayawada.

****

All the DEOs & Ex-offlclo Project Coordinators and Additional Project Coordinators In the State are Informed that Students call center was launched by the Hon'bte Minister, Education Department, Government of Andhra Pradesh for clarifying the students doubt from Monday to Friday between 10:00 AM to 12:30 PM and 2:00 PM to 4 :00 PM due to closure of schools because of COVID·19 pandemic. The Call center number is 1800 123 123 124. A poster was designed for giving wide publicity to this toll free number.

2. Therefore, all the Dlstrtct Educational Officers and Additional Project Coordinators In the State are directed to keep the poster In the prominent places for wider use of this toll free number by students for clarifying their subject doubts.
3. This Is for kind Information.

Encl: - Poster.

**CHINAVEERABHADRUDU VADREVU**

STATE PROJECT DI RECTOR

***

## రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యవర్తనములు
## ప్రస్తుతం : శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఏ.ఎస్.

**ఆర్.సి.నం.ఎస్.ఎస్.-16021/8/2020-ఎంఐఎస్ ఎస్ఇసి-ఎస్ఎస్ఏ; తేదీ. 17.07.2020**

**విషయం :** సమగ్ర శిక్షా 'జగనన్న విద్యా కానుక' విద్యార్థులకు కిట్లను క్షేత్రస్థాయిలో పంపిణీ కొరకు – సమగ్ర శిక్షా సిఎంఓలకు, మండల విద్యాశాఖాధికారులకు మార్గ దర్శకాలు.

**నిర్ధేములు :** ఆర్.సి.నం.ఎస్.ఎస్.–16021/8/2020–ఎంఐఎస్ ఎస్ఇసి–ఎస్ఎస్ఏ; తేదీ. 16.07.2020

***

**ఆదేశములు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2020–21 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతోన్న అందరు విద్యార్థులకు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో 'జగనన్న విద్యా కానుక' పేరుతో మండల రిసోర్సు కేంద్రాలను స్టూడెంట్ కిట్లను సరఫరా – విషయం – గురించి.

**నోటు పుస్తకాలకు సంబంధించి :**

1. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. అయితే ఒక్కో విద్యార్థికి ఒక్కో సెట్‌గా తరగతులవారీగా నోటు పుస్తకాలు ఇవ్వాలి. సెట్లవారీగా చేయాల్సిన బాధ్యత సప్లయిర్‌దే. సెట్లుగా చేసిన తర్వాతే వాటిని లాగిన్లో నమోదు చేయాలి.
2. 'జగనన్న విద్యా కానుక' కిట్లకు సంబంధించిన సరుకు లోడులు ఇప్పటికే రాష్ట్రంలోని మండల రిసోర్సు కేంద్రాలకు చేర్చడం జరుగుతుంది. ఇప్పటికే చాలా మండలాల రిసోర్సు కేంద్రాలకు చేరిన నోటు పుస్తకాల సెట్లను ఏర్పాటు చేయడానికి సప్లయిర్స్‌కు చెందిన సిబ్బంది హాజరవుతారు. వారికి సహకరించాలి.
3. ఇందులో భాగంగా సప్లయర్స్ నుంచి మండల రిసోర్సు కార్యాలయాలకు నేరుగా సరుకు అందుతుంది.
4. సరుకు లోడు మండలానికి వచ్చేముందు సప్లయిర్స్ సంబంధిత సిఎంఓ, మండల విద్యాశాఖాధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారు.
5. శనివారం నుంచి వచ్చే సరుకులోడు నోటు పుస్తకాలు సెట్ల రూపంలో ఉంటేనే తీసుకోవాలి. లేదా అక్కడికి వచ్చిన తర్వాత సదరు సప్లయరే వాటిని సెట్లుగా తయారు చేయించినా ఫర్వా లేదు. ఆ బాధ్యత పూర్తిగా సప్లయిరదే.
6. ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏంటంటే ఆ సెట్లను ప్రతి తరగతికనుగుణంగా విద్యార్థులకు అవసరమైనటువంటి ప్రత్యేక ప్యాక్ రూపంలో తయారు చేయాలి.
7. ఆ ప్యాక్ తయారుచేసిన తర్వాత మాత్రమే సప్లయర్స్ ఇచ్చే చలానాలో మండల విద్యాశాఖాధికారులు సంతకం చేసి కార్యాలయ ముద్ర వేయాలి. తర్వాత ఆ చలానా రాష్ట్ర కార్యాలయానికి సమర్పించాల్సి వుంటుంది.
8. అందుకున్న వివిధ సరుకులకు సంబంధించిన వివరాలను మండల విద్యాశాఖాకారులు వారి లాగిన్ ద్వారా నమోదు చేయవలసి ఉంటుంది.

**లాగిన్‌లో నమోదు :**

9. 'జగనన్న విద్యాకానుక' స్టూడెంట్ కిట్ల పంపిణీ వివరాల నమోదు మొత్తం schooledu.ap.gov.inలో గల 'స్టూడెంట్ సర్వీసెస్' విభాగంలో ఇచ్చిన లాగిన్ల సహాయంతో పొందుపరచగలరు. వివరాలను https://cse.ap.gov.in/DSENEW/ లేదా https://ssa.ap.gov.in/SSA/ వెబ్‌సైట్లనందు పొందుపరచవచ్చు. దీనికి సంబంధించినటువంటి సూచనలు, సలహాలను అదే లాగిన్లలో పొందుపరచడమైనది.
10. సరుకులో డ్యామేజ్ వంటివి ఉన్నట్లయితే వెంటనే గుర్తిస్తే వచ్చిన సరుకు లోడులోనే తిరిగి పంపవచ్చు. తర్వాత గమనించి నట్లయితే లాగిన్లో గల ప్రత్యేక కాలమ్‌లో పొందుపరచాలి.
11. సిఎంఓలకు, మండల విద్యాశాఖాధికారులకు ఎలాంటి సందేహాలైన వస్తే నివృత్తికోసం రాష్ట్ర కార్యాలయ సిబ్బంది డా॥ ఎస్.వి.లక్ష్మణరావు (7032091512), శ్రీ డి.సాయి తరుణ్ (99559950183), శ్రీ జి.ప్రసాద్‌రెడ్డి (96769 96528)లను సంప్రదించాలి.

రాష్ట్రంలోని అందరూ జిల్లా విద్యాశాఖాధికారులు, సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్లు పూర్తి శ్రద్ధతో పై ఆదేశాలను అత్యంత జాగరూకతతో అమలు చేయవలసిందిగా ఇందుమూలంగా ఆదేశించడమైనది.

**అదనపు రాష్ట్ర పథక సంచాలకులు**
**సమగ్ర శిక్షా**

***

## కమీషనర్, పాఠశాల విద్యాశాఖ వారి కార్యావర్తనములు
## ప్రస్తుతం : శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఏ.ఎస్.

**ఆర్.సి.నం.151/ఆ & 1/2020 తేదీ.....07.2020**

**విషయం :** పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్ – 2020–21 విద్యా సంవత్సరం – కరోనా వ్యాప్తి దృష్ట్యా ప్రత్యామ్నాయ విద్యా క్యాలెండరు అమలు గురించిన ఆదేశములు – మరింత స్పష్టత కొరకై ఆదేశములు ఇచ్చుట – గురించి.

**నిర్ధేములు:**
1. ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి. నం.151/ఆ&1/2020; తేదీ.09.07.2020.
2. ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్‌సి నం.151/ఆ&1/2020; తేదీ.10.07.2020.
3. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం వారి ఉత్తర్వులు డి.ఓ.నం.1–2/2020–ఐఎస్.5; తేదీ. 06.07.2020.
4. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ వారి ఉత్తర్వులు ఎఫ్ నం.ఎన్‌సిపిసిఆర్/2020–21/ ఆర్ఇసి/ఇడియు, తేదీ. 07.07.2020.

5. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం వారి ఉత్తర్వులు డి.ఓ. నం.10-2/2020-ఐఎస్.4; తేదీ. 09.07.2020.

***

**నేపథ్యం :**

ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభణ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 19.03.2020 నుండి 31.03.2020 వరకు రాష్ట్రంలో గల అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, ఉపాధ్యాయ విద్యా శిక్షణా సంస్థలు తక్షణం మూసివేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

2. సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ పదవ తరగతి పరీక్షలకు సమాయత్తమయ్యే విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఆయా వసతి గృహాలను పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు తగు జాగ్రత్తలు నిర్వహణకు అనుమతినిస్తూ మిగిలిన అన్ని సంక్షేమ వసతి గృహాలను తక్షణమే మూసివేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

3. విస్తృతంగా ప్రబలుతున్న కరోనా నేపథ్యంలో జాతీయ వ్యాప్తంగా 3 మే 2020 వరకు పొడిగించబడిన లాక్‌డౌన్ దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా 20 ఏప్రిల్ 2020న విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు మూసివేత కొనసాగింపు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది.

4. పదో తరగతి విద్యార్థులకోసం 21 ఏప్రిల్ 2020 నుండి 15 మే 2020 వరకు 'విద్యామృతం' అనే కార్యక్రమం పేరిట దూరదర్శన్ ద్వారా వీడియో పాఠాలను మరియు 'విద్యా కలశం' అనే కార్యక్రమం ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఆకాశవాణి ద్వారా రేడియో పాఠాలను అందించడం జరిగింది.

5. విద్యార్థులు తమ తమ ఇంటివద్దనే ఉండి పాఠాలను వీక్షించడం, వినడం ద్వారా పదో తరగతి పరీక్షలకు సమాయత్తం కావలసినదిగా సూచించడమైనది.

6. తదుపరి 11 జూన్ 2020 వరకు వేసవి సెలవులను ప్రకటిస్తూ కోవిడ్-19 పరిస్థితులు దృష్ట్యా 2020-21 విద్యా సంవత్సరం ప్రారంభ తేదీని తదనుగుణంగా ప్రకటిస్తామని ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది.

7. 2020-21 విద్యా సంవత్సర ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా పాటించవలసిన ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని (ఎస్ఓపి) క్షేత్రస్థాయి అధికారులకు పంపడమైనది.

8. దీనితోపాటుగా కేంద్ర ప్రభుత్వం వారు నిర్దేశించిన 'ఆరోగ్యసేతు' యాప్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు తమ తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకొనుటకు తగిన సూచనలు ఇవ్వడమైనది.

9. రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్-19 పరిస్థితులు దృష్ట్యా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను రద్దు చేయుటకు నిర్ణయం తీసుకుంది.

10. ఒకటో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు దూరదర్శన్ వేదికగా ప్రత్యామ్నాయ విద్యాభ్యసన ప్రక్రియలో భాగంగా జులై 2020 నుండి 31 జులై 2020 వరకు 'విద్యావారధి' పేరిట బ్రిడ్జ్ కోర్సును నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో తరగతి పాఠ్యాంశాల పునశ్చరణతో వీడియో పాఠాలు రూపొందించి, ప్రసారం చేయబడుతున్నది.

11. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొనుటకు, వారు చేసిన వర్క్‌షీట్లను పరిశీలించేందుకు ఉపాధ్యాయులను వారానికి ఒకసారి పాఠశాలకు వచ్చి విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తమకు చేరిన వర్క్‌షీట్లను పరిశీలించి తగు సూచనలను ఇవ్వవలసినదిగా కోరడమైనది.

12. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను పాఠశాలలోనికి అనుమతించరాదని ప్రత్యేకించి కోరడమైనది.

13. ప్రైవేట్ పాఠశాలలు 2020-21 విద్యా సంవత్సరాన్ని ప్రారంభించి ఆన్‌లైన్ ద్వారా పాఠాలు బోధిస్తున్నందుకు ప్రత్యేక రుసుములతో పాటుగా, స్కూలు ఫీజులను కూడా చెల్లించమని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొన్నట్లుగా పత్రికల ద్వారా, విద్యార్థి సంఘాలు మరియు ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

14. ఈ ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభించలేదని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజులు విషయంలో ఒత్తిడి చేయవద్దని మరియు ఈ విద్యా సంవత్సరానికి ఫీజులు పెంచద్దని, ఆన్‌లైన్ ద్వారా క్లాసుల ద్వారా రెగ్యులర్ పాఠాలు బోధించవద్దని, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు నిర్దేశాల ద్వారా సూచించనైనది.

15. 31 జులై 2020 వరకు లాక్‌డౌన్ పొడిగింపు, అన్‌లాక్ 2.0 నిర్దేశాలను దృష్టిలో ఉంచుకుని 31 జులై 2020 వరకు విద్యా సంస్థలను మూసి ఉంచాలన్న నిబంధనను ఆధారంగా ఆన్‌లైన్ / దూరవిద్య విధానాలను కొనసాగింపు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చినందున మరియు కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ (ఎన్‌సిఇఆర్‌టి) వారి ద్వారా రూపొందించిన ప్రత్యామ్నాయ విద్యా క్యాలెండరును క్షేత్రస్థాయి అధికారులకు పంపిస్తూ తగు చర్యలను చేపట్టవలసిందిగా క్షేత్ర స్థాయి అధికారులను కోరడమైనది.

16. అయినప్పటికి వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘాలు మరింత స్పష్టతను ఇవ్వాలని కోరినందున ఈ దిగువ ఆదేశాలు ఇవ్వడమైనది.

**ఆదేశాలు :**

17. ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలలు భారత ప్రభుత్వం నుంచి జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్‌సిఇఆర్‌టి) వారు విడుదల చేసిన ప్రత్యామ్నాయ అకడమిక్ క్యాలెండర్‌నే అనుసరించవలసినదిగా ఆదేశించడమైనది.

18. 2020-21 విద్యా సంవత్సరానికిగాను పాఠశాలల పున: ప్రారంభం గురించి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా వెలువడవలసి ఉన్నది.
19. అయితే ప్రస్తుతానికి రాష్ట్రంలో పాఠశాలలని 5 సెప్టెంబర్ 2020 నుండి ప్రారంభించాలని ఆలోచిస్తున్నందువల్ల తేదీ. 27.07.2020 నుండి 04.09.2020 వరకు అన్ని పాఠశాలల్లోనూ ఈ కింది విధంగా చర్యలు తీసుకోనవలసిందిగా సూచించడమైనది.

**విద్యార్థి వారి ప్రణాళిక :**

20. మొదటగా ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతిలోని విద్యార్థులకు విద్యార్థి వారి ప్రణాళికను రూపొందించుకోవాలి.
21. విద్యార్థులను మూడు విధాలుగా విభజించుకోవాలి.
    అ) ఆన్‌లైన్ సౌకర్యాలు అందుబాటులో ఉన్న విద్యార్థులు (హై టెక్)
    ఆ) రేడియో లేదా దూరదర్శన్ అందుబాటులో ఉన్న విద్యార్థులు (లో టెక్)
    ఇ) కంప్యూటర్ గాని మొబైల్‌గాని రేడియో గాని దూరదర్శన్ గాని అందుబాటులో లేని విద్యార్థులు (నో టెక్)
22. గ్రామస్థాయిలోనూ, పట్టణాల్లో వెనకబడ్డ ప్రాంతాల్లో నివసిస్తున్న విద్యార్థులు ఎక్కువమందికి ఎటువంటి సమాచార, ప్రసార, కంప్యూటర్ సాధనాలు అందుబాటులో లేనందువల్ల ముఖ్యంగా వారిపైన దృష్టి పెట్టే విధంగా ఉపాధ్యాయుడు తన ప్రణాళిక తయారు చేసుకోవాలి.
23. ఆ ప్రణాళికలో ఆయా తరగతుల వారికి, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు సూచించిన విధంగా ఈ దిగువ పాఠ్యప్రణాళిక రూపొందించుకోవాలి.
    అ) 1 నుండి 5వ తరగతి వరకు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా 12 (నాలుగు వారాలు మొదటి భాగం, 8 వారాలు రెండో భాగం) వారాల ప్రత్యామ్నాయ క్యాలెండరులో చూపిన కృత్యాలు చేయించడం. ఇందుకుగాను ఏ ఉపాధ్యాయుడికి ఆ ఉపాధ్యాయుడు కృత్య పత్రాలు తయారు చేసుకోవాలి. వాటిని స్థానికంగా ముద్రించుకోవడం గాని లేదా ఫోటో కాపీ తీయించుకోవడం గాని లేదా కంప్యూటరు ద్వారా ప్రింట్ తీసుకోవడం గాని చేయాలి. ఆ కృత్యపత్రాలు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి వారి ద్వారా విద్యార్థులు ఆ కృత్యాలు చేసే విధంగా పర్యవేక్షించాలి. దూరదర్శన్‌లో వచ్చే కార్యక్రమాలు పర్యవేక్షణ, ప్రత్యామ్నాయ క్యాలెండర్ పర్యవేక్షించాలి.
    ఆ) 6 నుండి 8వ తరగతి వరకు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా 4 వారాల ప్రత్యామ్నాయ క్యాలెండర్‌లో చూపిన ప్రాజెక్టు పనులు పిల్లల ద్వారా చేయించాలి. పిల్లలు అటువంటి కృత్యాలు ఏ విధంగా చేపట్టాలో వారి తల్లిదండ్రులకు వివరించాలి. దూరదర్శన్ ద్వారా ప్రతి వారం ఒక పాఠం ద్వారా వివరించాలి.
    దూరదర్శన్ సౌకర్యం ఉన్న విద్యార్థులను లేని విద్యార్థులతో ఇద్దరిద్దరు చొప్పున జతపరిచి సౌకర్యాలు ఉన్న విద్యార్థుల ద్వారా సౌకర్యాలు లేని విద్యార్థులకు సమాచారాన్ని చేరవేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. వారు ఆ విధంగా ప్రాజెక్టు పనులు చేస్తున్నారో లేదో తల్లిదండ్రుల ద్వారా పర్యవేక్షించాలి.
    ఇ) 9,10 తరగతులకు : వీరికి విషయాల వారీగా బోధన చేపట్టవచ్చు. ఇందుకుగాను నాలుగు వారాల ప్రత్యామ్నాయ క్యాలెండర్‌ను ఉపయోగించుకోవాలి. వారికి ఆన్‌లైన్, రేడియోల ద్వారా శిక్షణ చేపట్టవచ్చు. అంతేకాక స్థానికంగా అందుబాటులో ఉన్న విద్యావంతులైన యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లయితే వారి సేవలు కూడా వినియోగించుకోవచ్చు.

**పాఠశాల ప్రణాళిక :**

24. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థి వారీగా తన ప్రణాళిక రూపొందించుకున్న తరువాత ప్రధానోపాధ్యాయుడు వాటిని పరిశీలించి పాఠశాల ప్రణాళిక రూపొందించుకోవాలి. జులై 27 నుంచి సెప్టెంబర్ 4వరకు 40 రోజుల వ్యవధి ఉన్నందున, నలభై రోజుల ప్రణాళిక ద్వారా తాము ఎటువంటి అభ్యసన ఫలితాలు సాధించబోతున్నదీ నిరంతరం పర్యవేక్షిస్తూ స్పష్టంగా భౌతిక లక్ష్యాలు నిర్దేశించుకోవాలి.

**తల్లిదండ్రుల కమిటీ సమావేశం :**

25. పాఠశాలవారీ ప్రణాళిక రూపొందించుకున్నాక తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. వారి ద్వారా తక్కిన తల్లిదండ్రులకి సమాచారం అందించాలి.
26. ఆ సమావేశంలో తమ ప్రణాళికను వివరించాలి. అలాగే స్థానికంగా ఉన్న విద్యావంతులైన యువతీ యువకులు స్వచ్ఛంద సేవలు వినియోగించుకునేలా తల్లిదండ్రుల కమిటీకి సూచించాలి. అటువంటి స్వచ్ఛంద కార్యకర్తలకు ఎటువంటి పారితోషికం ఇవ్వబడదు. ఎటువంటి ఉత్తర్వులు కూడా ఇవ్వబడవు. వారు తమ సేవలను పూర్తి ఇచ్ఛికంగా, స్వచ్ఛందంగా అందజేయవలసి ఉంటుంది. స్వచ్ఛంద సేవకులు కూడా కోవిడ్ పరీక్షలు చేయించుకుని ఉండాలి.

**పరీక్షలు :**

27. 1 నుండి 8వ తరగతి వరకు ఎటువంటి పరీక్షలు నిర్వహించరాదు. కాని మూల్యాంకనం (అసెస్మెంట్) చేపట్టవలసి వుంటుంది. విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు సాధించారా లేదా అన్నది మాత్రం పరిశీలించవలసి ఉంటుంది.
28. తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్మెంట్ నిర్వహించుకోవచ్చు గాని, అవి కేవలం ప్రత్యామ్నాయ అకడ

మిక్ క్యాలెండరుకు సంబంధించినవే అయి ఉండాలి. విద్యా సంవత్సరం ఇంకా మొదలుకాలేదు. కాబట్టి, సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహించరాదు. విద్యార్థులు, వారికి రూపొందించిన వారంతపు కృత్యాల ద్వారా పొందవలసిన 'లెర్నింగ్ అవుట్ కమ్స్'ను సాధించారా లేదా అనే విషయంలో స్పష్టత ఉండాలి.

**ప్రీప్రైమరీ :**

29. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలు ఆన్‌లైన్ ద్వారా ప్రీప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నట్టు, విద్యార్థులు యూనిఫాం ధరించి ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావలసిందిగా తల్లిదండ్రుల మీద ఒత్తిడి చేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ దృష్టికి వచ్చింది. అటువంటి ప్రయత్నాలు చట్టపరంగానే కాక నైతికంగా కూడా చెల్లనేరవు. అటువంటి ప్రయత్నాలని సామాజిక దురాచారాలుగా తల్లి దండ్రులు గుర్తించవలసి ఉంటుంది. అటువంటి ఆదేశాలు ఇచ్చే విద్యా సంస్థల్ని అలాంటి ప్రయత్నాలు చేయకూడదని ఇందువెంట ఆదేశించడనైనది.

**ఆన్‌లైన్ తరగతులు :**

30. ఆన్‌లైన్ తరగతుల విషయమై కూడా కొంత స్పష్టత ఇవ్వవలసిందిగా విద్యార్థి సంఘాలు పాఠశాల విద్యాశాఖను కోరుతున్నారు. అందువల్ల ఈ క్రింది ఆదేశాలను గమనించనైనది.

అ) పాఠ్య బోధనకు ఆన్‌లైన్ బోధన చేపట్టవచ్చు. కానీ ఆ బోధన ప్రత్యామ్నాయ అకడమిక్ క్యాలెండర్‌లో సూచించిన పాఠ్య ప్రణాళికకు మాత్రమే పరిమితమై ఉండాలి.

ఆ) ఆన్‌లైన్ అంటే కంప్యూటర్ ద్వారా గాని దూరదర్శన్ ద్వారా గాని చేపట్టే బోధన విషయంలో ఒక రోజుకి ఎంత సమయం కేటాయించాలి అన్నదాని మీద భారత ప్రభుత్వం ఈ విధంగా స్పష్టం చేసింది.

| | |
|---|---|
| పూర్వ ప్రాథమిక | కేవలం తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వటానికి మాత్రమే ఏ రోజైనా కూడా ముప్పై నిమిషాలకు మించరాదు. |
| 1 నుండి 8 తరగతుల దాకా | ఏ రోజైనా సరే రోజుకి ప్రతి సెషన్ 30 నుండి 45 నిమిషాల మాత్రమే ఉండాలి. ఆ సెషన్లు రెండుకన్నా ఎక్కువ ఉండరాదు. |
| 9 నుండి 10వ తరగతి దాకా | ఏ రోజైనా సరే రోజుకి ప్రతి సెషన్ 30 నుండి 45 నిమిషాల మాత్రమే ఉండాలి. ఆ సెషన్లు నాలుగుకన్నా ఎక్కువమించి ఉండరాదు. |

ఇ) పైన పేర్కొన్న సమయానికి మించి ఏ పాఠశాలగాని, ఏ యాజమాన్యంగాని ఆన్‌లైన్ బోధన చేపట్టరాదు. తల్లి దండ్రులు, విద్యార్థులు ఈ అంశంలో అప్రమత్తంగా వుండ వలసినదిగా సూచించనైనది.

**పాఠశాలల్లో ప్రవేశాలు :**

31. అన్ని పాఠశాలల్లోనూ 2020–21 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు చేపట్టవచ్చును.

32. ఆ విధంగా ప్రవేశాలు చేపట్టడానికి ఈ దిగువ చూపిన విధంగా ఏర్పాట్లు చేసుకోవలసి ఉంటుంది.

అ) కోవిడ్–19 నివారణకి చేపట్టిన సూచనలను ఉల్లంఘించకుండా ప్రవేశాలు చేపట్టాలి.

ఆ) ప్రవేశాల నిమిత్తం ఏ ఒక్క విద్యార్థిని పాఠశాలకు రప్పించరాదు.

ఇ) 2019–20లో ప్రాథమిక పాఠశాలల్లో 1 నుండి 5వ తరగతి వరకు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1 నుండి 7వరకు, ఉన్నత పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదివి, ఉత్తీర్ణులైనట్లుగా ప్రకటించబడ్డ విద్యార్థులందరిని తదుపరి తరగతిలోకి ప్రమోట్ చేసి వారి పేర్లు పాఠశాల అడ్మిషను రిజిష్టరులో పై తరగతిలో నమోదు చేయాలి.

ఈ) ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి, ప్రాథమికోన్నత 7వ తరగతి చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులు తదనంతరం ఏ పాఠశాలల్లో చేరాలనుకుంటున్నారో వారి తల్లిదండ్రుల్ని అడిగి తెలుసుకుని ఆ ప్రకారం ప్రవేశాలు చేపట్టాలి. 6వ తరగతి ప్రవేశాలు సంబంధిత మండల విద్యాశాఖాధికారి, 8వ తరగతిలో ప్రవేశాలు సంబంధిత ఉప విద్యాశాఖాధికారి పర్యవేక్షించాలి.

ఉ) తల్లిదండ్రులు తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్చు నిమిత్తం వారి రికార్డు షీటు / ట్రాన్సఫర్ సర్టిఫికెటు అడిగినట్లయితే ప్రధానోపాధ్యాయుడు ఆయా సర్టిఫికేట్లను తల్లిదండ్రులకు విధిగా అందించాలి. అదే విధంగా విద్యార్థులను పాఠశాలలో చేర్చుకునేందుకు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల రికార్డు షీటు / ట్రాన్సఫర్ సర్టిఫికెట్ల విషయంలో నిర్బంధించకుండా విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవాలి. ఒకవేళ విద్యార్థి రికార్డు షీటు / ట్రాన్సఫర్ సర్టిఫికెటు ఇవ్వలేకపోతే కాలక్రమంలో వాటిని పొందుపరచమనాలి.

ఊ) ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందే మోడల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు మొదలైన పాఠశాలల విషయంలో కూడా ఈ సూత్రాన్నే అనుసరించాలి.

ఎ) బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి వారి వయసుకు తగ్గ తరగతిలో చేర్పించాలి. వలసపోయిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా పాఠశాలలో చేర్చుకునే బాధ్యత ఉపాధ్యాయులదే.

ఏ) వలసపోయిన కుటుంబాల పిల్లలు, వలసలను నుండి తిరిగి వచ్చిన కుటుంబాల పిల్లల విషయంలో ఐడెంటిటీ నిరూపణ తప్ప మరే విధమైన ధృవపత్రాలూ అవసరం లేదు.

ఒ) ప్రత్యేక అవసరాల గల పిల్లలను కూడా పాఠశాలలో చేర్పించుకోవాలి. వారికి తగిన విధంగా కృత్యాలను మార్పులుచేసి కనీస అభ్యసన స్థాయిలుపొందే విధంగా చేయాలి.

ఓ) ప్రవేశాలు పూర్తికాగానే ఎప్పటికప్పుడు చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేస్తుండాలి.

**ఉపాధ్యాయులు హాజరు :**

33. విద్యార్థివారీ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయడం మొదలు పెట్టాక, ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల్లోను, ఉన్నత పాఠశాలల్లోనూ కూడా వారానికి ఒకసారి హాజరు కావలసి ఉంటుంది. కాని అందరూ విధిగా ఒక్కరోజే హాజరు కావలసిన అవసరం లేదు. వారు వారు ఏ రోజు పాఠశాలకు హాజరు కావాలి, ఎన్నిసార్లు హాజరు కావాలన్న విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తగు ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంటుంది. ఈ ఆదేశాలు నాడు-నేడు పాఠశాలలకు కూడా వర్తిస్తాయి.
34. ఆ విధంగా హాజరు అయినప్పుడు ఉపాధ్యాయులు బయో మెట్రిక్ హాజరు నమోదు చెయ్యనవసరం లేదు.
35. దీర్ఘకాలిక వ్యాధులతో సతమతవుతున్నవారు, కంటెయిన్ మెంట్ జోన్లలో నివసిస్తున్నవారు, శారీరక వైకల్యం కలిగినవారు, కంటెయిన్ మెంట్ జోన్లలో పాఠశాలలు ఉన్నవారు భౌతికంగా పాఠశాలలకు హాజరు కానవసరం లేదు. కాని వారు కూడా తమ తరగతి వారీగా, విద్యార్థివారీగా ప్రణాళికలు తప్పనిసరిగా రూపొందించుకోవాలి, విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్ ద్వారా ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ తప్పనిసరిగా ప్రణాళిక అమలు పర్చాలి.

**ఉపాధ్యాయుల పని సమీక్ష :**

36. ప్రత్యామ్నాయ అకడమిక్ క్యాలెండర్‌లో సూచించిన విధంగా ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి రోజు తల్లిదండ్రులకు ఫోన్ చెయ్య వలసి ఉంటుంది. ఇందుకుగాను ఆయన రోజుకి కనీసం 15మంది తల్లిదండ్రులకు ఫోన్‌చేసి వారి పిల్లలు చేపట్టవలసిన విద్యా కార్యక్రమాల గురించి వివరించవలసి ఉంటుంది. మరుసటిరోజు నుండి రోజుకు అయిదుగురు చొప్పున తల్లి దండ్రులకు మరలా ఫోన్‌చేసి వారి పిల్లల పురోగతి ఏ విధంగా ఉన్నదో తెలుసుకోవాలి. ఆ విధంగా వారానికి కనీసం 40 మంది విద్యార్థుల పురోగతి కనుక్కోవాలి.
37. ఆ విధంగా ఉపాధ్యాయుడు తాను చేసిన రోజువారీ పనిని ఒక డైరీలో నమోదు చేసుకుని ఆ పేజీలను ప్రతి శనివారం ఫోటో లేదా డాక్యుమెంట్ ఫార్మెట్‌లో గూగుల్ ఫారంలో అప్‌లోడ్ చేయాలి.
38. ఆ విధంగా నమోదుచేసిన వివరాలను సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి.
39. అందరు యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆ మార్గదర్శకాలు గమనించవలసినదిగా కోరనైనది. ఈ మార్గ దర్శకాలు ఆంగ్లంలో ఉన్నవి ఉన్నట్లుగా పొందుపరుస్తున్నాం. తెలుగు అనువాదం రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ (ఎస్‌సిఇ ఆర్‌టి) వారు త్వరలో 'అభ్యాస' యాప్ ద్వారా విడుదల చేయ నున్నారు.
40. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో ఒక వాట్సాప్ గ్రూపును రూపొందించి రోజువారీ కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన ప్రక్రియ, విద్యార్థుల మూల్యాకనం, ప్రగతికి సంబంధించిన విషయాలు పాలుపంచుకోవాలి.
41. డిజిటల్ మాధ్యమాలు ఏవీ అందుబాటులో విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సంచార వాహనాలను రూపొందించడ మైనది. ఈ వాహనాలు ఆయా విద్యార్థులు ఉండే ప్రదేశాలను గుర్తించి వారిని ఈ ప్రత్యామ్నాయ బోధనభ్యసన ప్రక్రియలో పాల్గొనేటట్లు కృషి చేయడం జరుగుతుంది.
42. దీనితోపాటు అనుబంధంగా 'ప్రత్యామ్నాయ అకడమిక్ క్యాలెండర్' జత చేయడమైనది.

**వాడ్రేవు చిన వీరభద్రుడు,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, పాఠశాల విద్యాశాఖ (పూ.అ.బా.)

***

## విద్యా వారధి కార్యక్రమంపై సూచనలు

## PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION

Present: Sri. V.Chinaveerabhadrudu, IAS

**Dt.01/08/2020**

**Sub:** School Education - COVID-19 Pandemic - Vidya Vaaradhi program (reaching the un reach school children) - Mobile van with video lessons facility for the students those who have no digital access across the state (No Tech) - certain instructions - Issued.

Ref:- Alternative Academic Calendar - 2021 issued by MHRD, New Delhi - GOL Proposal of Ms. Vetriselvi.K, lAS, Special officer, English medium project.

***

All the Regional Joint Directors of School Education, District Educational Officers and Additional Project Coordinators in the State are informed that the Department of School Education has been exploring different ways to mitigate the impact of COVID- 19 on education by engaging teachers, students, and community through High tech and low tech solutions.

2. Keeping in the view of students deprived of any electronic device facility, the Government of Andhra Pradesh has come up with a unique solution to reach out to those students with a vehicle-mounted with big LED screen consisting of educational e-Content and the TV lessons.
3. **This initiative is intended to:**
   - help the no tech students with the digital learning facility.
   - bridge learning gap during the COVID-19.
   - make ready the students for the upcoming academic year.
   - engage the students with educational activities.
   - provide level playing field to the students.

4. In this context, Department of School Education provided one vehicle for every district, with a big LED screen facility to be used in those areas where there is no technology is available for students to learn.
5. In view of the above all the District Educational Officers are requested to follow the following guidelines for effective utilization of the facility so as to ensure all the students are facilitated with opportunities for learning.
   - Identify the villages, habitations where there is less/no digital facility is available for the students.
   - The respective teachers of the area shall accompany the vehicle and attend to clearing the doubts of the students if any.
   - Pre determine the areas based on the number of students available.
   - Tribal areas, Scheduled areas, coastal areas with predominant fisher-folk communities and urban slums are to be given priority.
   - To chalk out the schedule for the vehicle well in advance to display the TV lessons.
   - Detailed time slots shall be prepared and communicated to the venues well in advance and also to the teachers of the area.
   - Class wise subject content shall be downloaded from the e-Content drive shared by SCERT Andhra Pradesh.
   - To ensure that the PCs, Headmasters and teachers attend on the dates of vehicle visits in their respective areas.
   - To give wide publicity among the students, parents in the respective villages about the schedule of the vehicle i.e arrival.
   - The library books in the school shall be distributed to the students and parents and to ensure that the books are returned to the school after reading.
   - The MEOs concemed shall nominate a nodal officer for the visits of vehicles in their respective mandaI.
   - The log sheet of the vehicle should be strictly maintained along with details of km travelled duly counter signed by the teacher accompanying.
   - While planning the schedule of the vehicle one may take the precautions and protocolofCOVID-19.
   - It may be ensured that the vehicle may be parked at catchment area where there are more students and it may be ensured that precautions to contain and control COVID -19 be followed.
   - The DEOIMEO is at liberty to pick up lessons, videos, stories, rhymes, awareness content! Vidya varadhi videos depending on the age group of the catchment area duly adhering to the age appropriate learning outcome.
   - Daily Photographs shall be captured and uploaded in shagun drive duly forming a folder named Vidya varadhi vehicle.
   - The principals of DIETs are requested to study this entire process, help with the age appropriate digital content and to submit case study and project paper on this activity.
   - DEOs are requested to fully avail this to the advantage of the lesser privileged children and bestow personal attention to the movement of the vehicle.
6. It is further informed that the vehicles will reach the concerned Districts by 01.08.2020 and report to the DEOs concerned.
7. The contact details are annexed.
8. The vehicle hire charges will be centrally borne by the State Project Director, SS, AP and the Additional Project Coordinators, Samagra Shiksha shall meet the fuel charges for vehicle i.e Rs.6.50 (Six Rupees fifty paise only ) Per Kilometre and whereas for Generator is one liter for ( 2.5 Hours )from LEP funds and submit the compliance to the undersigned.
9. The vehicle coordinator is Sri Ramunaidu (9666983354) and the State coordinator is Ch.v.S.Ramesh Kumar (7993345678) lecturer SCERT
10. Therefore, all the DEOs and APCs of Samagra Shiksha are requested to bestow their personal attention and to adhere to the above guidelines for effective utilization of the facility provided by the Government to reach the lesser privileged students during COVID time.

**VADREVU CHINAVEERABHADRUDU**
COMMISSIONER, SCHOOL EDUCATION (FAC)

***

## పాఠశాల వార్షిక తనిఖీలపై మార్గదర్శకాలు

## PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION :: AP

**Present:: Sri V. Chinaveerabhadrudu, IAS.,**

**Rc. No. 156/A&I/2020** **Dated:03/08/2020**

**Sub:-** School Education – Annual Inspection Calendar for conducting of Inspections – Implementation of Panel Inspection System for the High Schools and High School sections attached to Jr. Colleges – Instructions - Reg.

**Read: -** 1. G.O. Ms. No. 32 Edn, (Rules) dated: 2-2-1988.
2. A.P. Educational Inspection Code- 1996.

***

**ORDER:**

Govt. In the G.O. ref. 1st read above, have defined the Inspection and Visit rules wherein it has been mentioned about Panel Inspection System and it has been in practice for a long time, but has become almost non functional for quite some time. But in order to ensure quality education, Panel Inspection System needs to be made functional.

2. The Panel Inspection system is designed for the purpose of inspection of academic activities including teaching and evaluation of all the subjects being imparted in the high schools as well as different medium of high schools like Telugu, English, Urdu, Kannada, Tamil, Hindi, Oriental Languages (Sanskrit,Arabic) and Oriya in the A.P. State by all the Inspecting Officers irrespective of their affiliation of subjects.

3. Therefore, the following guidelines and instructions are issued to all the field functionaries of the School Education Department for implementation with immediate effect.

- For this purpose All Regional Joint Directors of School Education and District Educational Officers should have the list of no. of medium of schools and number of subjects being taught in all the schools respectively.
- They should enlist the expert subject teachers, medium and language teachers in their jurisdiction at the first instance.
- All the names of above experts should be empanelled and mandal wise / division wise / district wise lists be prepared for use by the respective field functionaries.
- The above list should be communicated to all the field functionaries under their jurisdiction with specific instructions to prepare monthly panels for the purpose of mandals, zones, etc.
- As far as possible the inspection teams shall be drafted taking the School Complex as a unit.
- The inspecting authorities of educational institutions should be instructed sufficiently for conducting monthly panel inspections and submit the report to the reviewing authorities promptly.
- Qualified Headmasters / subject teachers as well as medium subject/lLanguage teachers with having 10 years of service put in, in the subjects and medium of instruction should be enlisted in the empanelment duly following the criteria.

a. Reputation as good teacher among students,

b. Participation in service programmes of teachers and Science Fairs, Seminars etc.,

c. Contribution to publications and research etc., and

- Two and more panels shall be constituted in a division with the subject experts / teachers from the identified empanelment list in the division / district.
- The subject teachers should not be selected as the members of the Panel Inspection Team to inspect their home schools.
- The Inspecting Officer is the head of the Panel Inspection Team ie., RJDSEs / DEOs / DyEOs in their respective jurisdiction.
- The Inspecting officer shall explain the inspection procedures to the panel members before conducting inspections to the schools.
- The Inspecting Officer shall have discussions with the panel members for evaluating the performance of teachers and for finalizing the reports in each institution.
- The Inspecting Officer should focus mainly on school administration, school plan, maintenance of registers, utilisation of funds etc., along with all the academic matters.,
- The subject teachers should focus on class room teaching of the teachers on their concerned subjects, ie., observe the work of teachers in the class room and the other work related to his / her subject. For this purpose two types of formats may be prepared for evaluating the class room teaching of the teachers have been prescribed, one for the language subjects and another for nonlanguage subjects.
- Panel Inspection Team may be evaluated on instruction & evaluation procedure on teaching of school subjects of the teachers. And observe / inspect the instructional facilities provided in the schools ie., library, laboratories, audio & visual aids, computer lab, digital class rooms / virtual class etc., and their functioning.
- The inspection team should also observe the performance of the students in the class room to assess teaching abilities of the teachers.
- The Panel Inspection Team shall asses keeping in view the constituents shown viz., i) teaching of school subjects – instruction, evaluation procedure and ii) instructional facilities (library, A.V.Aids, computer labs, digital, virtual class rooms etc) – physical facilities managements and services.
- The above aspects may be evaluated by the panel at each school on a 4 point scale regarding the provision or condition available in the school and the functioning of the school in each point.

| Grade | Provision or Condition | Functioning |
|---|---|---|
| (Excellent) | Adequate | Very well |
| (Good) | Limited | Well |
| (Moderate) | Meagre | Moderate |
| (Poor) | Missing | Poor |

- In some schools, the provisions or conditions may exist at higher grading while functioning may be at lower grading. These may be converse too. In such the grading may be indicated independently in these two criteria, namely (i) existence of provisions or conditions and (ii) functioning.
- The Panel Inspection Teams should prepare Tabular Inspection Report and submit the same with detailed observations, findings, lapses on overall administration and academic activities/ quality of teaching in the school, to the next higher authorities within a fortnight after completion of date of panel inspection.
- The inspection reports made by the MEO should be reviewed by the DyEO, reports made by the DyEO should be reviewed DEO, and reports made by the DEOs should be reviewed RJDSEs.
- However, any adverse remarks on finding of inspection reports against MEOs and Dy.EOs should be dealt by the RJDSEs concerned and against DEOs and RJDSEs should be dealt by the CSE, A.P., for taking further necessary action.
- The DEOs and RJDSEs should prepare annual panel inspection program of their respective jurisdiction and take prior approval from the respective competent authorities. A copy such plan shall be communicated to the office of CSE **by 31-8-2020 positively**.
- Any deviation in conducting of panel inspections as per Annual Panel Inspection Programme (APIP) and monthly Panel Inspection Programme (PIP) by any inspecting authorities, necessary disciplinary action shall be initiated as per the A.P.C.C.A & Conduct Rules-1991.

Therefore, all the Regional Joint Directors of School Educational Officers and District Educational officers are requested to adhere the above instructions stringently without any deviation.

**CHINAVEERABHADRUDU VADREVU**

COMMISSIONER, SCHOOL EDUCATION (FAC)

***



## మాజీమంత్రి పైడికొండల మాణిక్యాల రావు మృతి

మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు 2020 ఆగష్టు 1వ తేదీన మరణించారు. గత ప్రభుత్వం లో ఆయన దేవాదాయశాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం తెలియజేసింది.

## శేఖర్‌బాబు గారి కుటుంబానికి సహాయం



నాడు – నేడు కార్యక్రమం నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురై ఇటీవల మృతి చెందిన గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం, ఉప్పల పాడు PS HM (CPS ఉపాధ్యాయులు) M. శేఖర్‌బాబు గారి కుటుంబానికి సహాయార్థం 1,75,000 రూపాయలు అందిస్తున్న UTF జిల్లా కార్యదర్శి, CPS కన్వీనర్ CH. ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి SK. సులేమాన్, జిల్లా కమిటీ సభ్యులు R. రాజీవ్ నాయక్ మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశాలైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచనలు అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్య ఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ


**రచనలు పంపవలసిన చిరునామా**

ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ, 27-31-11, గవర్నర్‌పేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com**


# యుటియఫ్ చేపట్టిన పాఠశాల సర్వే

(8-15 జులై 2020)





● అవును : 32621 (73.1%)
● కాదు : 11998 (26.9%)

త్వరలో పాఠశాలలు ప్రారంభించాలనుకుంటున్నారా?





● పంపుతాము : 9336 (20.3%)
● పంపలేము : 13205 (29.6%)
● తగిన జాగ్రత్తలతో : 18443
● షిఫ్ట్ పద్ధతిలో : 3936
(50.1%)

ప్రస్తుత పరిస్థితులలో బడి తెరిస్తే పిల్లల్ని పంపుతారా?





● ఆఫ్ లైన్ : 40345 (90.4%)
● ఆన్ లైన్ : 4280 (9.6%)

పాఠశాలల్లో బోధన గురించి తల్లిదండ్రుల అభిప్రాయం?





● సరిపోవు : 41175 (92.3%)
● సరిపోతాయి : 3444 (7.7%)

టి.వీ. ఆన్‌లైన్ పాఠాలు సరిపోతాయా?




● ఉంది : 3299 (7.4%)
● లేదు : 41320 (92.6%)

మీ ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం ఉందా?




● ఉంది. సరిపోతుంది. : 8221 (18.4%)
● ఉంది. సరిపోదు. : 13721 (30.8%)
● లేదు. : 22677 (50.8%)

మీ మొబైల్‌కి డేటా కనెక్షన్ ఉందా? ఆన్‌లైన్ క్లాసులకు సరిపోతుందా?

## జిల్లాల వారీగా పాఠశాలల సర్వే వివరాలు

| జిల్లా | మండలాలు | గ్రామాలు | ఉపాధ్యాయులు | కలిసిన కుటుంబాలు | విద్యార్థులు |
|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 36 | 241 | 239 | 915 | 1471 |
| విజయనగరం | 33 | 181 | 282 | 1127 | 1871 |
| విశాఖపట్నం | 29 | 132 | 32 | 474 | 811 |
| తూర్పుగోదావరి | 71 | 701 | 2477 | 5891 | 9706 |
| పశ్చిమగోదావరి | 44 | 351 | 509 | 2800 | 4589 |
| కృష్ణా | 49 | 268 | 218 | 1060 | 1748 |
| గుంటూరు | 62 | 576 | 1070 | 4582 | 7613 |
| ప్రకాశం | 56 | 403 | 528 | 2571 | 4238 |
| నెల్లూరు | 49 | 519 | 745 | 3078 | 5050 |
| చిత్తూరు | 51 | 354 | 338 | 1390 | 2291 |
| కడప | 35 | 167 | 158 | 594 | 1061 |
| కర్నూలు | 47 | 201 | 272 | 1375 | 2486 |
| అనంతపురం | 41 | 159 | 197 | 1012 | 1709 |
| మొత్తం | 603 | 4253 | 7065 | 26869 | 44644 |

(మున్సిపల్ పట్టణాలు 62తో కలిపి)

RNI : APMUL00457 VOL - 2 ISSUE - 8 KRISHNA/VIJAYAWADA PAGES - 52 Date of Pub: 6/08/2020 Date of Posting : 11,12/08/2020 Licence No.D/VJ/159/2018-20

# రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు జిల్లాల్లో ధర్నాలు



విశాఖ



విజయనగరం



శ్రీకాకుళం



ప్రకాశం



నెల్లూరు



కర్నూలు



కడప



గుంటూరు



తూర్పుగోదావరి



చిత్తూరు



కృష్ణా



అనంతపురం


శ్రీ ఎస్.శివశంకర్ రెడ్డి హెచ్‌ఎం & యుటియఫ్ సీనియర్ నాయకులు మరియపురం (మం), కడప జిల్లా ఉద్యోగ విరమణ సందర్భంగా విరాళం కడప యుటియఫ్ భవనానికి రూ.25000/-, ఐక్యఉపాధ్యాయకు రూ.2000/-

TO

______________________________

______________________________

______________________________